RNI NO. APTEL/2008/23088



# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 214 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, నవంబర్, 8, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## నేను వ్యాపార వ్యతిరేకిని కాదు

**- రాహుల్ గాంధీ**

**న్యూఢిల్లీ,నవంబర్ 07:** తాను వ్యాపార వ్యతిరేకిని కాదని, కేవలం గుత్తాధిపత్యాన్ని వ్యతిరేకిస్తానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తనను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందన్నారు. "ఓ విషయంపై స్పష్టతనివ్వాలని అనుకుంటున్నా. భాజపాలోని కొందరు వ్యక్తులు నన్ను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నారు. ఉద్యోగాల కల్పన, వ్యాపారానికి, ఆవిష్కరణలకు, పోటీతత్వానికి మద్దతు ఇస్తా. నేను వ్యాపార వ్యతిరేకిని అస్సలే కాదు. గుత్తాధిపత్యానికి, మార్కెట్ నియంత్రణ శక్తులకు వ్యతిరేకం. కేవలం వేళ్ల సంఖ్యలో వ్యక్తులు ఆధిపత్యం చెలాయించడానికి విరుద్ధం.

## బెంగళూరులో హైడ్రా బృందం..!

**కర్ణాటక డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్ సందర్శన**

**బెంగళూరు,నవంబర్ 07:**బెంగళూరులో హైడ్రా అధికారుల బృందం పర్యటన చేస్తోంది. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇవాళ కర్ణాటక స్టేట్ నేచురల్ డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్‌ను హైడ్రా బృందం సందర్శించింది. చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ, ప్రకృతి వైపరీత్యాల నిర్వహణపై హైడ్రా బృందం అధ్యయనం చేస్తుంది. కాగా, బెంగళూరులో చెరువులు పునరుజ్జీవనంపై క్షేత్రస్థాయిలో స్థితిగతులను అధ్యయనం చేయడం, మురుగునీరు స్వచ్ఛంగా మార్చడం, డిజాస్టర్ మేనేజ్మెంట్‌లో అనుసరించిన విధానాలను పరిశీలించేందుకు కమిషనర్ రంగనాథ్ సారథ్యంలోని హైడ్రా బృందం రెండు రోజుల పాటు బెంగళూరు పర్యటనలో ఉన్నారు.




# 'ఒకే ఒక్కడు ఎనుముల రేవంత్ రెడ్డి'...

## పుస్తకాన్ని ఆవిష్కరించిన టీపీసీసీ చీఫ్..

**రేవంత్ రెడ్డి విలక్షణమైన నాయకుడన్న మహేశ్ కుమార్ గౌడ్**
**రాజకీయాల్లో డైనమిక్ లీడర్‌గా ఎదిగిన వ్యక్తి అని ప్రశంస**
**రేవంత్ సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్ష**

హైదరాబాద్,నవంబర్,7, తెలంగాణ పత్రిక : హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో 'ఒకే ఒక్కడు ఎనుముల రేవంత్ రెడ్డి' పుస్తకాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ రచయిత వేణుగోపాల్ రెడ్డి రాశారు. ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి విలక్షణమైన నాయకుడు అన్నారు. చిన్న వయస్సులోనే రాజకీయాల్లో డైనమిక్ లీడర్‌గా ఎదిగిన వ్యక్తి అని కొనియాడారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, నిర్బంధ పాలన చేస్తున్న కేసీఆర్‌పై పోరాటం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు. రేపు ఆయన పుట్టిన రోజు సందర్భంగా 'ఒకే ఒక్కడు...' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్నట్లు చెప్పారు.
టీపీసీసీ తరపున మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రికి ముందస్తుగా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పారు. రేవంత్ రెడ్డి నిండ నూరేళ్లు జీవించాలని... సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు.

**పూరీ బీచ్ లో రేవంత్ రెడ్డి సైకత శిల్పం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒడిశాలోని పూరీ సముద్ర తీరంలో రేవంత్ రెడ్డి సైకత శిల్పాన్ని వేసి ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తన అభిమానాన్ని చాటుకున్నారు.

## ఎమ్మెల్యేల బాహా బాహీ..

**జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో యుద్ధ వాతావరణం**



**జమ్మూకశ్మీర్,నవంబర్ 07:** జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ఆర్టికల్ 370 పునరుద్ధరణపై నేడు ఎమ్మెల్యేలు పరస్పరం దాడులు చేసుకొన్నారు. నేడు కార్యక్రమాలు మొదలుకాగానే.. ఇంజినీర్ రషీద్ సోదరుడు, ఎమ్మెల్యే ఖుర్షీద్ అహ్మద్ షేక్ ఆర్టికల్ 370 పునరుద్ధరించాలనే బ్యానర్‌ను ప్రదర్శించగా, దీనిపై ప్రతిపక్ష భాజపా నేత సునీల్ శర్మ అభ్యంతరం తెలిపారు. దీంతో తీవ్ర గందరగోళం మొదలైంది. ఎమ్మెల్యేలు ఒకరిపై మరొకరు దూసుకుపోయి పిడిగుద్దులతో దాడులు చేసుకొన్నారు. దీంతో రంగంలోకి దిగిన అసెంబ్లీ మార్షల్స్ దాడు లకు దిగిన ఎమ్మెల్యేలను విడదీశారు. కొందరు భాజపా ఎమ్మెల్యేలను బయటకు పంపారు. ఈ ఘటనపై భాజపా నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఖుర్షీద్‌కు అనుకూలంగా స్పీకర్ పక్షపాత వైఖరిని అవలంభిస్తున్నారని ఆరోపించారు. స్పీకర్ సభను కొద్ది సేపు వాయిదా వేశారు. 2019లో కేంద్రం తొలగించిన ఆర్టికల్ 370, 32ఎ ను పునరుద్ధరించాలని కోరుతూ పీడీపీ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. ప్రత్యేక రాష్ట్ర హెూదాను కూడా ఇవ్వాలని కోరింది. బుధవారం కూడా జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని పునరుద్ధరించా లంటూ శాసనసభ తీర్మానం చేసింది. దీనిని కూడా భాజపా సభ్యులు వ్యతిరేకిస్తూ తీర్మానం కాపీలను చింపేశారు. ఈ ఘటనపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర రైనా స్పందిస్తూ నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు జాతి వ్యతిరేక శక్తులకు ఆశ్రయం ఇస్తున్నాయని ఆరోపించారు.

## మాజీ మంత్రి మల్లారెడ్డికి ఈడీ నోటీసులు..!



హైదరాబాద్,నవంబర్,7, తెలంగాణ పత్రిక : పీజీ మెడికల్ కాలేజీ సీట్లు అక్రమంగా విక్రయించారనే అభియోగాలపై మాజీ మంత్రి సిహెచ్ మల్లారెడ్డికి ఈడీ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. దీనిపై ఈ రోజు జరిగే విచారణకు హాజరు కావాలని ఆయనకు జారీ చేసిన నోటీసుల్లో ఈడీ స్పష్టం చేసింది. దీంతో ఈడీ ఎదుట విచారణకు మల్లారెడ్డి మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఈడీకి ఆయన వివరణ ఇచ్చినట్లు సమాచారం. తెలంగాణ లో పలు మెడికల్ కాలేజీల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లు విక్రయించారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో ఈడీకి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది. అందులోభాగంగా గతేడాది జూన్‌లో మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి నివాసం, మెడికల్ కాలేజీతో పాటు కార్యాలయాలపై ఈడీ సోదాలు నిర్వహించింది. అలాగే 12 మెడికల్ కాలేజీల్లో సైతం సోదాలు చేపట్టింది. ఈ సందర్భంగా కీలక డాక్యుమెంట్లు, పెన్‌డ్రైవ్‌లు, హార్డ్‌డిస్క్‌లను సైతం ఈడీ స్వాధీనం చేసుకుంది. రాష్ట్రంలోని 10 ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని 45 సీట్లను బ్లాక్ చేసి విక్రయించినట్లు.. ఈడీ తన సోదాల్లో గుర్తించింది. దాంతో దీనిపై వివరణ ఇవ్వాలంటూ మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డితోపాటు వివిధ ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు ఈడీ నోటీసులు జారీ చేసింది.

## ఉగ్రవాదాన్ని ఏరివేయడానికి గొప్ప వ్యూహంతో ముందుకెళ్తున్నాం: షా

**న్యూఢిల్లీ,నవంబర్ 07:** ఉగ్రవాదాన్ని ఏరివేయడానికి మోదీ సర్కార్ ఎంతో కృషి చేస్తోందని కేంద్రమంత్రి అమిత్‌షా అన్నారు. అందుకు గొప్ప వ్యూహంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. 'యాంటీ టెర్రర్ కాన్ఫరెన్స్-2024' ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తోంది. అంతర్గత భద్రత కోసం సరిహద్దుల వద్ద ఇప్పటివరకు 36 వేల మందికి పైగా పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వారందరికీ నివాళులర్పిస్తు న్నా. దేశం తరఫున వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఉగ్రవాద కార్యకలాపాల కట్టడి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 'జీరో టాలరెన్స్' నినాదంతో ముందుకెళ్తోంది. ప్రస్తుతం ప్రపంచం అంతా ఈ విధానాన్నే అనుసరిస్తోంది" అని అమిత్ షా పేర్కొన్నారు. "ఉగ్రవాదంపై పోరాడేందుకు బలమైన వ్యవస్థను ఏర్పాటుచేశాం. అయితే.. ఎలా దాడి చేసినా దాన్ని మనం ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకు యువ అ ధికారులకు అత్యున్నత సాంకేతిక నైపుణ్యం అవసరం. భవిష్యత్తుల్లో వారి శిక్షణలోను ఉగ్రవాదంపై పోరాడేందుకు కేంద్ర మంత్రిత్వశాఖ మరో అడుగు ముందుకువేస్తోంది. జాతీయ ఉగ్రవాద నిరోధక విధానాన్ని, మరింత బలమైన వ్యూహాన్ని తీసుకువస్తాం" అని తెలిపారు.



## ట్రంప్ క్యాబినెట్‌లోకి భారత సంతతి నేతలు..!

న్యూఢిల్లీ,నవంబర్ 07: అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకోసం దాదాపు రెండు నెలల టైం మిగిలి ఉంది. ఈ వ్యవధిలో ట్రంప్ తన మంత్రిమండలి కోసం రిపబ్లికన్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను ఎంపిక చేసుకోనున్నారు. ఇందుకోసం అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేసేందుకు ఒక ప్రత్యేక టీమ్‌ను ట్రంప్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ టీమ్‌లో కాబోయే అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, ట్రంప్ కుమారులు ఎరిక్ ట్రంప్, డొనాల్డ్ జూనియర్ ట్రంప్, రాబర్ట్ ఎఫ్ కెనడీ జూనియర్, రిపబ్లికన్ పార్టీ నాయకురాలు తులసీ గబార్డ్, ట్రంప్ సన్నిహిత వ్యాపారవేత్త హెూవార్డ్ లుట్నిక్, గతంలో ట్రంప్ ప్రభుత్వంలో పనిచేసిన లిండా మెక్‌మాహన్ ఉన్నారు. రిపబ్లికన్ పార్టీలోని కొందరు భారత సంతతి నేతల పేర్లు కూడా ట్రంప్ క్యాబినెట్ స్క్రీనింగ్ టీమ్ పరిశీలనలో ఉన్నాయి.. వారెవరో తెలుసుకుందాం.. ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం ట్రంప్‌తో భారత సంతతి నేతవివేక్ రామస్వామి పోటీపడ్డారు.

## భూటాన్ తో ద్వైపాక్షిక సంబంధాల్లో మరో ముందడుగు...!

**భూటాన్ ప్రధాని అసోం గవర్నర్ తో కలిసి దరంగా వద్ద ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్ ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**
**పొరుగుదేశాలతో సత్సంబంధాలను బలోపేతం చేసుకోవాల్నదే భారత్ అభిమతమన్న కేంద్ర మంత్రి**
**చెక్ పోస్ట్ తో పొరుగుదేశాలతో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్న బండి సంజయ్**



హైదరాబాద్,నవంబర్,7, తెలంగాణ పత్రిక : హైదరాబాద్ : భారత్ -భూటాన్ దేశాల మధ్య మధ్య నేడు చారిత్రక పరిణామం చోటు చేసుకుంది. అసోంలోని దరంగా వద్దనున్న భూటాన్ సరిహద్దులో ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్, ప్రారంభమైంది. భూటాన్ ప్రధానమంత్రి శెరింగె తోబ్గే, అసోం గవర్నర్ ఆచార్య లక్ష్మణ్ ప్రసాద్, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గరీటా చేతుల మీదుగా ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్, ప్రారంభమైంది. ఈ చెక్ పోస్ట్ ఏర్పాటు వల్ల ఇరు దేశాల ప్రజల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. చెక్ పోస్టు ఏర్పాటుతో భారత్ కు లాజిస్టిక్ ఖర్చుల భారం చాలా మేరకు తగ్గనుంది.ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు మరింతగా పెరగనున్నాయి. వ్యాపార, వాణిజ్య, సేవా కార్యకలాపాలను సులభతరం కానుంది. ఈ చారిత్రాక పరిణామం నేపథ్యంలో అసోంలోని దరంగా వద్ద ఏర్పాటు చేసిన ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టు, ప్రారంభ కార్యక్రమంలో కొద్దిసేపటి క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రసంగిస్తూ. ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్ ప్రారంభంతో భారత్, భూటాన్ దేశాల బహుళ సంబంధాన్నిమరింత సన్నిహితం చేయడంతోపాటు ద్వైపాక్షిక సంబంధాలలో ప్రామాణికత ఏర్పడిందన్నారు. భారత-భూటాన్ సంబంధాలు పరస్పర గౌరవం, సాంస్కృతిక సౌభ్రాతృత్వం,

## రూ.లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చినందుకు నాపై కేసు పెడతారా?: కేటీఆర్



హైదరాబాద్,నవంబర్,7, తెలంగాణ పత్రిక : " రాష్ట్రానికి రూ. లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చినందుకు నాపై కేసు పెడతారా?" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్ని కేసులు పెట్టినా.. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటానని చెప్పారు. ఫార్ములా-ఈ కారు రేస్ వ్యవహారంలో ఒప్పందం కుదరడానికి ముందే నిధులు చెల్లించడం.. అందులోనూ నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడంపై విచారణ వేగవంతమైన నేపథ్యంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు.

## ఎన్జీవోస్ కాలనీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తా



**- కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ బి.యన్ రెడ్డి నగర్, నవంబర్ 7( తెలంగాణ పత్రిక )గురువారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీలో 78,00,000 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించినందుకు కాలనీ సభ్యులు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలు, అభివృద్ధికి కృషి చేయాలని కాలనీవాసులు కోరడం జరిగింది. స్పందించిన కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు పంపన వెంకటేశ్వర్లు, శరత్, జైపాల్ రెడ్డి, సుధీర్, కామేష్, మధు, రమేష్, వేణు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు,సన్నవడ్లకు బోనస్ ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే-ప్రణవ్

- సమగ్ర కులగణన సర్వే దేశానికే ఆదర్శం.
- దళితులను మోసం చేసిన వ్యక్తి కౌశిక్ రెడ్డి.
- ఆందోళన వద్దు,500 బోనస్ ఇచ్చి తీరుతాం.
- ఏళ్లుగా పరిష్కారం కానీ సమస్యలకు ప్రజాప్రభుత్వంలో పరిష్కారం అయ్యేలా కృషి.
- ఎమ్మెల్యే భూ కబ్జాల బాగోతం ఒక్కొక్కటిగా బయటికి తీస్తాం.
- కౌశిక్ నువ్వొక రాజకీయ బచ్చావి,కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదు.
- ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పారదర్శకత పాటిస్తాం.

హుజురాబాద్ నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)గత కొన్నిరోజులుగా హుజురాబాద్ శాసన సభ్యుడు కౌశిక్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యల పట్ల పట్ల తీవ్రంగా వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.హుజురాబాద్ అభివృద్ధిపై మేము దృష్టిసారి ఇస్తే ఒక్క రూపాయి కూడా పనిచేయకుండా భూకబ్జాలకు వంతపాడుతూ,రాజకీయపబ్బం గడుపుతున్నారని ఎద్దేవాచేశారు.భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొట్టమొదటిసారిగా తెలంగాణలో రాహుల్ గాంధీ సూచనల మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలో సమగ్ర కులగణన చేపడుతున్నామని దీనికి ప్రతి ఒక్కరు తమ వివరాలను అధికారులకు తెలుపాలని కోరారు.రెండేళ్లు ఎమ్మెల్సీగా ఉండి,ప్రభుత్వ విప్ గా ఉండి దళితులను మోసం చేసిన వ్యక్తి కౌశిక్ రెడ్డి అని ఇప్పుడు టెంట్ వేసుకొని కూర్చోవడం చంపినోడే సంతాపం తెలిపినట్టు ఉంటుందని అన్నారు.కౌశిక్ రెడ్డి మాటలు వింటే కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదినట్టు ఉంటుందని,ఓట్ల కోసం వాడుకున్నారే తప్ప దళితుల కోసం ఏనాడు ఆలోచించలేదని,మరోసారి కౌశిక్ రెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.దళితుల అభ్యున్నతి కోసం ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని త్వరలో రెండవవిడత దళిత బంధు అందజేస్తామని,మునుపటిలాగా దళారివ్యవస్థ లేకుండా చూస్తామని ఇప్పటికే ఈ విషయానికి సంబంధించి ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,మంత్రులకు సంభందించి అన్ని వివరాలు సమర్పించామని అన్నారు.అలాగే వడ్ల కొనుగోలు విషయంలో ఎమ్మెల్యే రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని,చెప్పిన మాట ప్రకారం రైతులకు సన్నవడ్లకు క్వింటాకి 500 బోనస్ ఖచ్చితంగా ఇస్తామని,దీనిపై రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని కోరారు.కొనుగోలుపై మంత్రులు,కలెక్టర్,నేను సమీక్ష జరిపామని కొనుగోళ్లు సజావుగా జరుగుతున్నాయని అన్నారు.రుణమాఫీ విషయంలో ఇప్పటికే 2లక్షల వరకు మాఫీ అయ్యాయనీ,సాంకేతిక కారణాల వలన రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ పూర్తి చేస్తామని తెలిపారు.పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ఇప్పుడు దాన్ని సర్దిద్దుకుంటున్నామని అన్నారు.ఈసారి వర్షాలు కొంత ఆలస్యంగా పడడం వల్ల చెరువులో చేపలు కలపడం లేట్ అయిందని అయినా కూడా ఇప్పటివరకు 50 శాతం పూర్తి చేసామని తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమానికి,పార్టీ కార్యక్రమానికి తేడా తెలవని,అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ లో రొయ్యపిల్లలను ఎక్కడ కలిపారో చూపించాలని కోరారు.తన సొంత మండలమైన వీణవంకలో సాక్షాత్తు ఎమ్మెల్యే,అతని అనుచరుడు భూకబ్జాలకు పాల్పడ్డాడని సంచలన ఆరోపణ చేశారు.అమెరికాలో ఉంటున్న



శివప్రియ భూమి ఆక్రమణ చేసి తద్వారా సంబంధిత ఎమ్మార్వో ను ఒత్తిడి చేసి సంతకాలు ఫోర్జరీ చేసి ఆ భూమిని దొంగ రిజిస్ట్రేషన్ చేపించుకున్నారని ఇది నిజం కాదా చెప్పాలని కోరారు.వీణవంక మండల రెవెన్యూ అధికారి,ధరణి ఆపరేటర్ సస్పెండ్ అయ్యారని దీనికి సమాధానం చెప్పాలని,ఒక్కొక్కటిగా హుజురాబాద్ లో కౌశిక్ రెడ్డి చేసిన భూ దందాలు బయటికి తీస్తామని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఏల్లుగా పరిష్కారం కానీ సమస్యలకు ఇప్పుడు పరిష్కారం చూపిస్తున్నామని అందులో భాగంగానే హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ వారు అడగగానే ఎంత కష్టమైనా పదిలక్షల రూపాయలతో వాకర్స్ ట్రాక్,పాఠశాల మైదానానికి గేట్ అమలుకు ఉత్తర్వులు మంజూరు అయ్యాయని అన్నారు.ఇదేవిధంగా రానున్న రోజుల్లో హుజురాబాద్ అభివృద్ధికి మరింత బాధ్యతగా పనిచేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా పారదర్శకత పాటిస్తామని అన్నారు.ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేదిలేదని హుజురాబాద్ లో అడుగుకూడా పెట్టనివ్వమని హెచ్చరించారు.

## గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

- గుర్తుపడితే సిద్దిపేట టూ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వండి
- సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్



సిద్ధిపేట, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు టోటల్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు. రెండు రోజుల క్రితం రాత్రి రాజీవ్ రహదారి లింగారెడ్డిపల్లి గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తి అగియున్న బస్సుకు డీకొనగా తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడ నుండి అత్యవసర చికిత్స కోసం గాంధీ హాస్పిటల్ కి తీసుకుపోగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం 1 గంటలకు మరణించడం జరిగిందని.. మృతుని వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని.. ఎత్తు 5.5 ఉంటుందని.. నీలం మరియు గోధుమ రంగు చెక్ షర్టు, నెక్కర్ దరించి యున్నాడని తెలిపారు. మరణించిన వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినచో 8712667314 మొబైల్ నెంబర్ కు సమాచారం అందించాలని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పేదవాళ్ళకి ఉచిత వైద్యం అందించాలన్న లక్ష్యంతోనే మెగా ఉచిత వైద్య శిబిరం

- 5వందల మందికి వైద్య పరీక్షలు,ఉచితంగా మందుల పంపిణీ...
- ప్రజలకు సేవ చేయడమే ప్రణిధి ఫౌండేషన్ లక్ష్యం..
- యువకులను అభినందించిన గ్రామస్తులు...

చిగురుమామిడి,నవంబర్ 07(తెలంగాణ పత్రిక):ప్రణీధి ఫౌండేషన్ పేదలకు ఎప్పుడు వెన్నుదన్నుగా ఉంటూ,ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ప్రణీతి ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశంగా ముందుకు వెళుతుందని ఫౌండేషన్ ఆర్గనైజర్లు పిల్లి తిరుపతి,బోయిని వంశీకృష్ణ తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో గురువారం ప్రణిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొహెడ సాయి కృష్ణ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి ప్రారంభించగా,డాక్టర్ దేవిజ్యోతి ప్రజ్వలన చేశారు.స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ జి దేవి స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.డాక్టర్ సిహెచ్ దయాకర్ షుగర్,బిపి,రక్త పరీక్షలతోపాటు పలు వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం సాయికృష్ణ హాస్పిటల్ మేనేజర్ కనగండ్ల శ్రీనివాస్ వారి సహకారంతో ఉచిత మందుల పంపిణీ



చేశారు.గ్రామంలో గత కొంతకాలంగా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రణిధి ఫౌండేషన్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.ఈ వైద్య శిబిరంలో హుస్నాబాద్ పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాల నర్సింగ్ విభాగం విద్యార్థులు వైద్య సేవలు అందించగా ప్రజల నుండి అనూహ స్పందన లభించిందని, దాదాపు 5వందల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందుల పంపిణీ చేశామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.గ్రామ ప్రజల సహకారతో భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలపారు.ఈ వైద్య శిబిరంలో సాయి కృష్ణ హాస్పిటల్ మేనేజర్ కనగండ్ల



శ్రీనివాస్,వైద్యులు డాక్టర్ దేవి,డాక్టర్ సిహెచ్ దయాకర్,హాస్పిటల్ సిబ్బంది,హుస్నాబాద్ పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాల నర్సింగ్ విద్యార్థులు,సుద్దాల ప్రవీణ్ కుమార్,దేవసాని కిరణ్ కుమార్ రెడ్డి,టాగూర్ నరేందర్ సింగ్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,పిల్లి కొమురయ్య,గుల్ల కనుకయ్య,కంది నాగరాజు,కంది వేణు,గుళ్ల బాలయ్య,బోయిని సంపతి,ప్రణిధి ఫౌండేషన్ సభ్యులు పిల్లి తిరుపతి, బోయిని వంశీకృష్ణ,బోయిని ప్రశాంత్,టాగూర్ రాణ ప్రతాప్ సింగ్,కుమ్మం నవీన్,బోయిని ఉమేష్,సుమిత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతనం నుండి విద్యార్థులు లైబ్రరీని అలవర్చుకోవాలి

**- లైబ్రరీయన్ రాజు**

దుబ్బాక ప్రతినిధి,నవంబర్07(తెలంగాణ పత్రిక):దుబ్బాక లైబ్రరీని మిరుదొడ్డి మోడల్ స్కూల్ విద్యార్థులు గురువారం సందర్శించారు. విద్యార్థులకు లైబ్రరియాన్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే లైబ్రరీని అలవార్చుకోవాలని రేపటి తరుణంలో లైబ్రరీ విద్యార్థులను భవిష్యత్ లో ఎంతో ముందుకు తీసుకెళ్తదని అన్నారు.మోడల్ స్కూల్ విద్యార్థులు లైబ్రరీని ఉద్దేశించి మాట్లాడుతూ లైబ్రరీ లో అన్ని రకాల బుక్స్ ఉండడం చాలా బాగున్నవని లైబ్రరీ ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులు వారి అభిప్రాయాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కీసరి స్వామి,తదితరులు పాల్గొన్నారు.



## కేఎన్ఎం 12368 సన్న రకాన్ని పరిశీలించిన శాస్త్రవేత్తలు



ఎలిగేడు, నవంబర్07, (తెలంగాణ పత్రిక)- ఎలిగేడు మండల్, సుల్తాన్ పూర్ గ్రామానికి చెందినటువంటి ఉత్తమ రైతు రావిటి పుల్లారావు. కూనారం వ్యవసాయ పరిశోధన నుంచి రెండవ సంవత్సరం చిరు సంచుల పరీక్షలో ఉన్నటువంటి 125-130 రోజుల పంట కాలం కలిగిన అతి సన్నగించ రకం కెఎన్ఎమ్ 12368 నీ స్వీకరించి, తమకు ఉన్నటువంటి 30 ఎకరాలలో 10 ఎకరాలు ఈ వానకాలం సాగు చేయడం జరిగిందని మరియు ఈ రకం కొంతవరకు అగ్గితెగుళ్లను తట్టుకొని బి పి టి 5204 కంటే 15-20 రోజుల ముందుగానే కోతకు వస్తుందని ఈ రకాన్ని చిరు సంచుల పరీక్షకు ఇవ్వక ముందు వ్యవసాయ పరిశోధన స్థానంలో మిల్లింగ్ క్వాలిటీ అన్నం గమనించినప్పుడు చాలా బాగుందని కూనారం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ సిద్ధి చెప్పారని పుల్లారావు మాటలో వివరించడం జరిగినది. అదేవిధంగా బీపీటీ 5204 సాగు చేసే దానికంటే తక్కువ పెట్టుబడి ఖర్చులతో 5-10 శాతం ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉందని మరియు ఎకరానికి 28-30 క్వింటాలను దిగుబడి చేయవచ్చని పుల్లారావు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా డాక్టర్ సిహెచ్ దామోదర్ మాట్లాడుతూ ఈ రకం , రబి కి అనువైనది కావున చుట్టుపక్కల రైతులు తక్కువ మొత్తంలో తక్కువ విత్తనంలో సాగు చేయమని చెప్పడం జరిగిందని తెలిపారు. పాల్గొన్నవారు డాక్టర్ దామోదర్ రాజ్ ప్రధాన శాస్త్రవేత్త, డాక్టర్ శ్రీధర్ సిద్ధి కూనారం శాస్త్రవేత్త, రైతు పుల్లారావు, వెంకటేశ్వరరావు, సత్యం, ఏవో ఉమాపతి, ఏఈఓ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్ల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



జగిత్యాల నవంబర్07(తెలంగాణ పత్రిక)ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటు హక్కు వినియోగించుకోవడం పై 2024 సంవత్సరంలో ఓటర్లకు అవగాహన పెంపొందించి చైతన్య పరచడానికి కృషి చేసిన ఉత్తమ ప్రచారానికి సంబంధించి, భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మీడియా హౌస్ ల నుంచి 2024 సం.నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్లను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు నాలుగు విభాగాల్లో ఉన్నాయని, ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్లైన్ సోషల్ మీడియాకు ఒక్కొక్కటి చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఓటరు హక్కులపై అవగాహన పెంపొందించడం, ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయడం వంటి అంశాల్లో ప్రాముఖ్యతను చూపిన మీడియా సంస్థలను గుర్తించడం ఈ అవార్డుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ అవార్డులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, 2025 జనవరి 25న అందజేయనున్నట్లు తెలిపారు. ప్రచార నాణ్యత, ఖచ్చితత్వం, ప్రజా పరిజ్ఞానం, ఓటర్లకు సరైన సమాచారాన్ని అందించడం, ప్రత్యేక కథనాలు, చర్చలు వంటి అంశాల ఆధారంగా ఈ అవార్డులను నిర్ణయిస్తారని, ప్రతి విభాగంలో పాల్గొనే సంస్థలు తమ ప్రచారం సారాంశం, ప్రచురణ లేదా ప్రసారం వార్త ఇతర సంబంధిత ప్రచార కార్యకలాపాలతో సహా నిజ ప్రతులను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 10,2024 లోగా తమ సిఫార్సును రాజేష్ కుమార్ సింగ్, అండర్ సెక్రటరీ (కమ్యూనికేషన్), ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వచన్ సదన్, అశోక రోడ్, న్యూ ఢిల్లీ%ొ%110001 చిరునామాకు పంపాలని పేర్కొన్నారు. ఈమెయిల్లో %ఎవసఱఖు-ఎఐజఱ-ంఱశీఅవఎఇ.స్త్రశీఙ.ఱఅ% కు పంపవచ్చని, హిందీ లేదా ఇంగ్లీష్ కాకుండా ఇతర భాషలలో ఉన్నట్లైతే ఆంగ్ల అనువాదం కూడా జతపరచాలని తెలిపారు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఈ సి సి ప్రకటించిన 2024 ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు గాను క్రింద చూపిన నిబంధనలు, షరతులు వర్తిస్తాయని తెలిపారు. ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్లైన్/సోషల్ మీడియా విభాగాల్లో అవార్డులు అందిస్తారన్నారు. ప్రతి విభాగంలో ఉన్నత ప్రమాణాలు తీసుకున్న ప్రసార సమయం, సామర్థ్యం, ప్రజలపై చూపిన ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారని తెలిపారు. ప్రింట్ మీడియా ప్రచురించిన వ్యాసాల సంఖ్య, ఆర్టికల్స్ ప్రచురించిన ప్రింట్ ఏరియా స్క్వేర్ సెంటిమీటర్లు, పాఠకులలో అవగాహన కల్పించేందుకు చేసిన కార్యక్రమాల సమాచారాన్ని పీడీఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ఫుల్ సైజ్ ఫొటో కాపీ/ న్యూస్ పేపర్ ప్రింట్ కాఫీ/ఆర్టికల్స్ సమర్పించాలని తెలిపారు. టెలివిజన్, రేడియో ఎంట్రీలకు ప్రసారమైన కార్యక్రమం వ్యవధి, ఫ్రీక్వెన్సీ, మొత్తం ప్రసార సమయం వివరాలను సి డి, డివిడి లేదా పెన్ డ్రైవ్ ద్వారా సమర్పించాలని తెలిపారు. ఆన్లైన్/సోషల్ మీడియా పోస్టులు, బ్లాగ్లు, ట్వీట్లు, లేదా ఇతర సోషల్ మీడియా ప్రచారాల సమీక్షను, మరియు వాటి ప్రభావం వివరాలతో పీడీఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ ఆన్ లైన్ యాక్టివిటీ వివరాలు సమర్పించాలని సూచించారు. 2024 సంవత్సరం లోనే ప్రసారం, ప్రచురణ లేదా ఆన్లైన్లో పోస్టు చేయబడాలని ,ఇతర భాషలలో సమర్పించినట్లైతే ఆంగ్ల అనువాదం తప్పనిసరి అని తెలిపారు. ప్రతి ఎంట్రీ కి సంస్థ పేరు, చిరునామా, టెలిఫోన్, ఫ్యాక్స్ నంబర్లు, ఈమెయిల్ ,తదితర పూర్తి వివరాలతో 10 డిసెంబర్ 2024 లోగా పంపాలని పేర్కొన్నారు. ప్రతి ఎంట్రీని ప్రచారం నాణ్యత, సరికొత్త ప్రచార పద్ధతులు, ప్రజలపై సాధించిన ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఆమోదిస్తారని తెలిపారు

తెలంగాణ పత్రిక

## || సంపాదకీయం ||

## మరో పాకిస్తాన్..

ఇరవై నాలుగు గంటల్లో అంతా మారిపోయింది. భారత, కెనడా దౌత్యసంబంధాలు అధఃపాతాళానికి చేరుకున్నాయి. ఏడాది పైగా రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఘర్షణాత్మక వైఖరి నెలకొని ఉన్నా, తాజా పరిణామాలతో అది పరాకాష్ఠకు చేరింది. అతివాద సిక్కుల నేత హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు సంబంధించి అనుమానితుల జాబితాలో తమ దేశంలోని భారత దూతనూ, ఇతర దౌత్య వేత్తలనూ కెనడా చేర్చేసరికి సోమవారం సాయంత్రం కొత్త రచ్చ మొదలైంది. తీవ్రంగా పరిగణించిన భారత్ ఘాటుగా ప్రతిస్పందిస్తూ, కెనడా యాక్టింగ్ హైకమిషనర్‌తో సహా ఆరుగురు దౌత్యవేత్తలను దేశం నుంచి బహిష్కరిస్తున్నట్టు ప్రకటించింది. కెనడా సైతం ఆరుగురు భారతీయ దౌత్యవేత్తలతో ఇదే రకంగా వ్యవహరించింది. భారత్ 'ప్రాథమికమైన తప్పు' చేస్తోందనీ, ఢిల్లీ చర్యలు అంగీ కారయోగ్యం కాదనీ సాక్షాత్తూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో సోమవారం ప్రకటించారు. వెరసి, వ్యవహారం చినికిచినికి గాలివాన నుంచి దౌత్యపరమైన తుపానైంది. రానున్న రోజుల్లో కెనడా ఆంక్షలు విధించే అవకాశం కనిపిస్తోంది. ఇరువైపులా మరిన్ని పర్యవసానాలు తప్పవని తేలిపోయింది. ప్రజాస్వామ్య దేశాలైన భారత, కెనడాల మధ్య ఎప్పటి నుంచో స్నేహసంబంధాలున్నాయి. ప్రజల మధ్య బలమైన బంధం అల్లుకొని ఉంది. కెనడాలో 18 లక్షలమంది భారతీయ సంతతి వారే. మరో 10 లక్షల మంది ప్రవాస భారతీయులున్నారు. అలా కెనడా మొత్తం జనాభాలో 3 శాతం మంది భారతీయ మూలాల వారే! ఇక, దాదాపు 5 లక్షల మంది దాకా భారతీయ విద్యార్థులు ఆ దేశంలో చదువుతున్నారు. దానికి తోడు ఉభయ దేశాల మధ్య పటిష్ఠమైన వ్యాపారబంధం సరేసరి. దాదాపు 600కు పైగా కెనడా కంపెనీలు భారత్‌లో ఉన్నాయి. మరో వెయ్యికి పైగా భారత విపణి లోని వ్యాపార అవకాశాలకు సంబంధించి చురుకుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి మిత్రదేశాల నడుమ ఈ తరహా పరిస్థితినీ, దౌత్యయుద్ధ వాతావరణాన్నీ ఊహించలేం. తాజా పరిణామాల వల్ల రెండు దేశాల ప్రజలకూ, ప్రయోజనాలకూ దెబ్బ తగలడం ఖాయం. కెనడా గడ్డపై గత జూన్‌లో జరిగిన నిజ్జర్ హత్యపై విచారణలో భారత్ సహకరించడం లేదని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణ. సహకరించాలని కెనడా విదేశాంగ మంత్రి వ్యాఖ్యానం. అయితే, ఆ హత్యలో భారత ప్రమేయం గురించి సాక్ష్యాధారాలేమీ లేకుండానే అన్నీ సమర్పించి నట్టు ఒట్టావా అబద్ధాలు ఆడుతూ, అసంబద్ధమైన ఆరోపణలు చేయడం పట్ల ఢిల్లీ తీవ్రంగా స్పందించింది. పైగా, తమ దేశంలోని కెనడా జాతీయులను లక్ష్యంగా చేసుకొని భారత్ కోవర్ట్ ఆపరేషన్లు చేస్తోందంటూ ట్రూడో ఎప్పటిలానే నోటికి వచ్చిన ఆరోపణలు చేయడం ఏ రకంగా చూసినా సహించరానిది. భారత ప్రమేయం గురించి గత ఏడాది సెప్టెంబర్‌లో హౌస్ ఆఫ్ కామన్స్‌లో తొలి సారిగా ప్రకటన చేసినప్పటి నుంచి ట్రూడోది ఇదే వరస. ఒకవేళ ఆయన ఆరోపణల్లో ఏ కొంచె మైనా నిజం ఉందని అనుకున్నా... మిత్రదేశంతో గుట్టుగా సంప్రతించి, వ్యవహారం చక్కబెట్టుకోవా ల్సినది పోయి ఇలా వీధికెక్కి ప్రకటనలతో గోల చేస్తారా? ఇక్కడే ట్రూడో స్వార్థప్రయోజనాలు స్పష్టమవుతున్నాయి. భారత్ అన్వేషిస్తున్న తీవ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడమే కాక, అవాంఛిత ఆరోపణలకు దిగుతూ, ఓటు బ్యాంకు రాజకీయాలకు ఆయన పాల్పడుతున్నారని అర్థమవుతోంది. భారత్ వెలుపల సిక్కులు అత్యధికం ఉన్నది కెనడాలోనే! అందులోనూ వేర్పాటువాద ఖలిస్తానీలూ ఎక్కువే. ఈ అంశంపై ఇందిరా గాంధీ కాలం నుంచి ఇండియా మొత్తుకుంటున్నా ఫలితం లేదు. 1985లో కనిష్క విమానం పేల్చివేతప్పుడు ప్రధానిగా ఉన్న ట్రూడో తండ్రి నుంచి ఇవాళ్టి దాకా అదే పరిస్థితి. సిక్కులను ఓటుబ్యాంకుగా చూస్తూ... వాక్ స్వాతంత్ర్యపు హక్కు పేరిట ట్రూడో ప్రభుత్వం ఖలిస్తానీలను పెంచిపోషిస్తూ వచ్చింది. ఆ అండ చూసుకొని తీవ్రవాద బృందాలు రెచ్చి పోయి, కొంతకాలంగా అక్కడి భారతీయ దేవాలయాలపై దాడులు చేస్తూ వచ్చాయి. మాజీ ప్రధాని ఇందిర హత్యను సమర్థిస్తూ ఊరేగింపు జరిపాయి. చివరకు భారత వ్యతిరేక వ్యాఖ్యలు, చర్యలకు దిగడమే కాక భారతీయులనూ, భారతీయ సంతతి వారినీ ప్రాణాలు తీస్తామని బెదిరించే దశకు వచ్చాయి. కనీసం 9 ఖలిస్తానీ తీవ్రవాద బృందాలు కెనడాలో ఉన్నాయి. పాకిస్తానీ గూఢచర్యసంస్థ తరఫున పనిచేస్తున్నవారూ అక్కడే ఆశ్రయం పొందుతున్నారు. నేరాలకు దిగుతున్న ఇలాంటి వారిని మన దేశానికి అప్పగించాలని పదే పదే కోరుతున్నా, ఆ ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది. ట్రూడో సారథ్యంలోని కెనడా, పొరుగున ఉన్న మన దాయాది దేశం తరహాలో ప్రవర్తిస్తూ వస్తోంది. కశ్మీర్‌ను రాజకీయంగా వాడుకుంటూ, అక్కడ నిప్పు రాజేసి తమ వాళ్ళ మెప్పు పొందా లని పాకిస్తాన్ చూస్తే... భారత వ్యతిరేక ఖలిస్తానీలపై ప్రేమ ఒలకబోస్తూ వచ్చే 2025లో జరిగే జన రల్ ఎలక్షన్స్‌లో లబ్ధి పొందా లని ట్రూడో ఎత్తుగడ. ప్రస్తుతం ఆయన సారథ్యంలోని సంకీర్ణ సర్కార్ సైతం ఖలిస్తానీ జగ్మీత్ సింగ్ నేతృత్వంలోని న్యూ డెమోక్రాటిక్ పార్టీ చలవతోనే నడుస్తోంది. వెరసి, భారత్ పాలిట కెనడా అచ్చంగా మరో పాకిస్తాన్‌గా అవతరించింది. 2019 పుల్వామా దాడుల తర్వాత పాక్‌తో దౌత్య బంధాన్ని తగ్గించుకున్నట్టే... దౌత్యవేత్తల బహిష్కరణ పర్వంతో భారత్ ఇప్పుడు అధికారికంగా కెనడాను సైతం పాక్ సరసన చేర్చినట్లయింది. అసలిలాంటి పరిస్థితి వస్తుందని తెలిసీ, జాగ్రత్త పడకపోవడం మన దౌత్య వైఫల్యమే! అదే సమయంలో తాము పాలు పోసి పెరట్లో పెంచుతున్న పాములైన ఖలిస్తానీలు ఏదో ఒకరోజు తమనే కాటేస్తారని కెనడా గ్రహించాలి.

# పౌర సేవల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలి

### -కలెక్టర్ అభిలాష అభినవ్

### అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేస్తుండాలి

### ప్రజావాణి దరఖాస్తులు వీలైనంత త్వరలో పరిష్కారం చూపేల చర్యలు తీసుకోండి





**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-7-తెలంగాణ పత్రిక:-** గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పౌర సేవలకు గుర్తింపు పత్రాల జారీ లో ఆలస్యం చేయకూడదన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తు పత్రాలను వెంటవెంటనే పరిశీలించాలని తెలిపారు. మండలాల వారిగా పెండింగ్ లో ఉన్న పౌర సేవల గుర్తింపు పత్రాల దరఖాస్తులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల వివరాలను తహసిల్దారులను అడిగి తెలుసుకున్నారు. మండలాలకు సంబంధించిన పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు, ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వీటికి సంబంధించిన కోర్టు కేసు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉండేవిధంగా చూడాలన్నారు. ఇప్పటికే అన్ని మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. తహసిల్దార్లంతా క్షేత్రస్థాయిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. అన్ని మండలాల పరిధిలో గల ప్రభుత్వ భూములకు సంబంధించిన వివరాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులతో భూముల సర్వే నిర్వహించి హద్దులను నిర్ణయించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఈడీఎం నదీమ్, అన్ని మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ లో గిరిజనేతరులకు అభివృద్ధి పనులను చేయుటకు అనుమతించవద్దు

### తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 7. (తెలంగాణ పత్రిక ప్రతినిధి:-** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ఏరియా కు కేటాయిస్తున్న నామినేట్, టెండర్ అభివృద్ధి పనులను స్థానిక నిరుద్యోగ ఆదివాసీ యువతకు ఇవ్వాలని తుడుందెబ్బ డిమాండ్ చేస్తుందని, తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి అన్నారు. గిరిజనేతర కాంట్రాక్ట్ దోపిడీ దారులు తమ డబ్బు పలుకు బడితో ఇంజనీరింగ్ అధికారులను మచ్చిక చేసుకొని, గుట్టు చప్పుడు కాకుండా వర్ ఆడర్స్ ను పొంది, ఏజెన్సీ ఏరియాలో ప్రభుత్వం కేటాయిస్తున్న అభివృద్ధి పనులను ఆదివాసులను చేయనీయకుండా, అడ్డు తగులుతు మంజూరి అయిన పనులను చేజిక్కించుకొని, నాన్యత ప్రమానాలు పాటించకుండా, పూర్తిగా నాసిరకం పనులు చేస్తూ, అక్రమ సంపాదనే ధ్యేయంగా పని చేస్తూ, ఆదివాసుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారని, ఆదివాసీ రాజకీయ నాయకులు సైతం. వారికే వంత పాడటం విచారంగా ఉందని, ఏజెన్సీ ఏరియాలో పంచాయితీ రాజ్, ఐటీడీఏ ల ద్వారా మంజూరి అయినా పనులను, ఆయా శాఖల అధికారులు గిర్జనేతర దోపిడీ కాంట్రాక్టర్ లకు కొమ్ముకాస్తూ, పనులు చేపిస్తున్న సమయం లో ఎలాంటి పర్యవేక్షణ చేయకుండా, పర్సన్టేజిల కోసం కక్కుర్తి పడి నిధుల దుర్వినియోగంకు పాల్పడుతున్నారని, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి కోసం వచ్చే పనులను ఇకనైనా స్థానిక ఆదివాసీలకు కేటాయించి, నాన్యతా ప్రమాణలును పాటిసస్తూ అధికారుల పర్యవేక్షణలో పనులను చేయించి ఏజెన్సీ అభివృద్ధి కి పాటు పడాలని, లేకుంటే తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి హెచ్చరించారు.

## శ్రీసమ్మక్క-సారలమ్మ మహ జాతరకు నిధులు మంజూరు చేయాలి

### -ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రాకు వినతి పత్రిన్ని అందించిన పూజారుల సంఘం సభ్యులు



తెలంగాణ పత్రిక, ఏటూరునాగారం,నవంబర్ 07:-ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఐలాపురం గ్రామంలో 2025 ఫిబ్రవరి నెలలో 12నుండి15 తారీకు వరకు మఘు శుద్ధ పౌర్ణమిలో జరిగు శ్రీసమ్మక్క-సారళమ్మ మహా జాతరకు నిధులు మంజూరు చేయాలని శ్రీసమ్మక్క-సారళమ్మ ఐలాపురం పూజారుల సంఘం అధ్యక్షులు మల్లెల రవి ఆధ్వర్యంలో గురువారం రోజు ఏటూరునాగారం పీఓ చిత్రా మిశ్రాకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందచేశారు ఈ సందర్భంగా మల్లెల రవి మాట్లాడుతూ ఐలాపురం శ్రీసమ్మక్క-సారలమ్మ మహాజాతరకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,చత్తీస్గడ్,మహారాష్ట్ర సరిహద్దుల్లో నుంచి అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రోడ్డు రవాణా,మంచినీటి,విద్యుత్,పారిశుధ్య పనులకు,తదితర అంశాలకు భక్తులకు పర్మినెంట్ సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని ఏటూరునాగారం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందజేశామని అన్నారు ఈ కార్యక్రమంలో పీరీల భాస్కర్,గ్రామ కొమరం భీమ్ యూత్ అధ్యక్షులు పీరీల సురేష్,పూజారులు తదితరులు పాల్గొన్నారు,

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం







కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 07.తెలంగాణ దినపత్రిక.కొడిమ్యాల మండలం లోని ఐకేపి, ప్యాక్స్ సెంటర్లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిల్లర్లతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకొంటాం అని రైతులకు హామీ ఇచ్చారు రైతులు ఎవ్వరు అధైర్యపడద్దని కాంగ్రెస్ పార్టీ ఏళ్లవేళల రైతుల సంక్షేమం కోసం ఆలోచిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ రాజనర్సింగరావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, పిడుగు ప్రభాకర్ రెడ్డి,కడారి మల్లేశం,రాఘవ రెడ్డి,ప్రసాద్,జామల్పూరి రాజేందర్,నర్సయ్య, కోగురి లచ్చయ్య, జితేందర్ రెడ్డి,కవ్వం మధు, వినోద్ రెడ్డి, నరకుల్ల సాయి,బత్తిని మధు, నగేష్,తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణ దీపావళి క్రాకెర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక...

### - అధ్యక్షులుగా బోళ్ల కార్తీక్ ఎన్నిక...



హుజురాబాద్ నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణ దీపావళి క్రాకెర్స్ నూతన అసోసియేషన్ ఎర్పాటు చేయడం జరిగింది. ఈ అసోసియేషన్ అధ్యక్షులుగా బోళ్ల కార్తీక్, ఉపాధ్యక్షులు కొమురవెల్లి శివన్న ,సెక్రటరీగా చొక్కారపు అఖిలేష్, జనరల్ సెక్టరీగా దొడ్డే రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు బోల కార్తిక్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.దీపావళి క్రాకెర్స్ అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమములో పట్టణంలోని దీపావళి విక్రయదారులు అందరు పాల్గొని కార్యక్రము విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోదీపావళి క్రాకెర్స్ అసోసియేషన్, దీపావళి విక్రయదారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేతో సంక్షేమ ఫలాలు



**చిన్నశంకరంపేట నవంబర్ 07 తెలంగాణ పత్రిక** రెండో రోజున సమగ్ర కుటుంబ సర్వే మదూర్ అంబాజీపేట తో పాటు తదితర గ్రామాలలో ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టారు గ్రామాలలోఎన్యూ మరేటర్లు ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించగా, ఈ సర్వేను ఎంపీడీవో దామోదర్ తో పాటు అధికారులు సందర్శించారు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ఆర్థిక రాజకీయ సర్వేకు చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. సర్వే పారం లో పూర్తి వివరాలను నింపాలని పేర్కొన్నారు. వారి కుటుంబ వివరాలు అధికారులకు తెలుపాలని సూచించారు ఖాజాపూర్ గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్ జగన్ పాల్గొన్నారు

## ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయాలనుకోవడం అవివేకం. సీతయ్య



**తుంగతుర్తి : నవంబర్ 7. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:** తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ.తుంగతుర్తి మండల కేంద్రంలో గురువారం రోజున తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ.గత ప్రభుత్వం లో పనిచేసిన మాజీ మంత్రులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయాలనుకోవడం తమ అవివేకానికి నిదర్శనమని. ఎవరి ప్రభుత్వం లో నైనా పాలన పరమైన నిర్ణయాలు తీసుకునే హక్కు వారికుంటుందని. ప్రభుత్వం మారినప్పుడు లోపాలు ఎత్తి చూపి కేసులు పెట్టడం వలన పరిష్కారం ఉండదని.వాటిని సరిచేసుకొని పాలన సాగించాలని కక్ష పూరిత చేరియలు మంచిదికాదని అన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో అక్షర అభ్యాసం



**నూతనకల్ నవంబర్ 7 (తెలంగాణ దినపత్రిక)** నూతనకల్ మండలం తాళ్ల సింగారం సెక్టార్ పరిధిలో రేగడి తండా ఆవాసంలోని అంగన్వాడి సెంటర్ లో పూర్వ ప్రాథమిక విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి,ఉపాధ్యాయులు వై వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు కమల,భారతి, తల్లితండ్రులు,ఆయాలు పాల్గొన్నారు

## సీఎం సహాయనిది పేదల ఆరోగ్యానికి ఎంతో భరోసా ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



శివంపేట మండలం గంగాయి పల్లి గ్రామానికి చెందిన పీ. మల్లమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురికావడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముఖ్య మంత్రి సహాయనిదికి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన ?55,500/బియాభైఐదువేల ఐదు వందల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు... ఈ కార్యక్రమంలో బారాసా సీనియర్ నాయకులు చంద్రా గౌడ్, మన్సూర్, గూడూరు యాథా గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ లు ఏనుగు అశోక్ రెడ్డి, చంద్రకలశ్రీశైలం యాదవ్ , గోవర్ధన్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, లాయాక్ షేక్ , సిలివేరు వీరేశం,అంజిరెడ్డి , రాకేష్ రెడ్డి , సాత్విక్ గౌడ్ ,సమీర్ తదితరులు పాల్గొన్నారు

# డబల్ బెడ్రూంలలో డబల్ కిక్కెక్కిస్తున్న అక్రమ కళ్ళుదందా వ్యాపారులు

**- మైనర్లు చిన్న ఆడపిల్లలతో కళ్ళు కాంపౌండ్ నిర్వాహన.**

తెలంగాణ పత్రిక ప్రతినిధి 8 శుక్రవారం మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం.అక్రమ కళ్ళు దుకాణాన్ని చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు. మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని ఐదవ వార్డులో గత ప్రభుత్వం దాదాపు400 లకు పైగా డబల్ బెడ్ రూమ్స్ కట్టించింది. కానీ పేదలకు టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇల్లు ఇవ్వకుండానే గత ఎన్నికల్లో ఓడిపోయింది. దీంతో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూములు మంజూరు చేస్తామని జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హామీ ఇచ్చారు. కానీ కొందరు అక్రమ కల్లు దందా వ్యాపారులు ఇదే అదునుగా భావించి డబల్ బెడ్ రూం ఇళ్ల ముందే కళ్ళు దందా నిర్వహిస్తున్నారు. అక్రమ కళ్ళు దుకాణాలను అడ్డగోలుగా వెలిసిన మద్యం దుకాణలను అరికట్టాల్సిన ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని అర్థమవుతుంది. ఎప్పటి లాగానే ఎక్సైజ్ అధికారులు అక్రమంగా వెలిసిన మద్యం దుకాణాలను కళ్ళు దుకాణాలను నిర్వహించినచో కఠిన చర్యలు తీసుకుంటామని ఎప్పటిలాగానే తెలియపరుస్తున్నారు. ఇలాంటి అడ్డగోలు కల్లు దుకాణాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు మద్యానికి అలవాటయి కుటుంబాల్లో కలహాలు చెలరేగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

# ఐపీఎస్ పాఠశాలలో క్యాన్సర్ అవగాహన దినోత్సవం

సుల్తానాబాద్,నవంబర్-07 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్, ఐపీఎస్ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, గైనకాలజిస్ట్ డాక్టర్ రమాదేవి హాజరయ్యారు. క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన స్కిట్ వీక్షకులందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవి, ఐపీఎస్ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ లు మాట్లాడుతూ, సైంటిస్ట్ మేరీ క్యూరీ క్యాన్సర్ కారకాలను గుర్తించి రేడియం మూలకాన్ని కనుగొన్నందుకు, క్యూరీ జన్మదినాన్ని క్యాన్సర్ అవగాహన దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రస్తుత సమాజంలో క్యాన్సర్ అనేది పెనుభూతంగా తయారైందని, ముఖ్యంగా ఆడవారిలో బ్రెస్ట్ క్యాన్సర్, ఎండోమెట్రియల్ క్యాన్సర్,ఓవేరియన్ క్యాన్సర్ లాంటివి వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, క్యాన్సర్ వచ్చిందని భయభ్రాంతులకు లోనవకుండా ముందే పసిగట్టి డాక్టర్ ను సంప్రదించి, తగు నివారణ చర్యలు తీసుకోవడం వల్ల క్యాన్సర్ ను అరికట్టవచ్చునని అన్నారు.



క్యాన్సర్ కారకాలైనటువంటి ఆల్కహాల్, ధూమపానం, పాన్ మసాలా వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. సాధ్యమైనంతవరకు స్వచ్ఛమైన కూరగాయలు, బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, బయట లభించే జంక్ ఫుడ్స్ ని బహిష్కరించడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మసాగర్ మండలంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధర్మసాగర్ నవంబర్ 6 ( తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల పరిధిలోని ధర్మసాగర్ సాయి పేట క్యాతంపెల్లి జానకిపురం ముప్పారం దేవనూరు సోమదేవరపల్లి ఎలుకుర్తి గ్రామాలలో బుధవారం డి ఆర్ డి ఓ నాగ పద్మజ జెడ్పి సీఈవో విద్యావతి ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వరి ధాన్యాన్ని పరిశీలించి కేంద్రం ఇన్చార్జిలకు పలు సూచనలు చేశారు. రైతుల ధాన్యానికి సంబంధించిన ధరలు సన్న దొడ్డు వరి ధాన్యానికి 2320,2300 లుగా ఉంటుందని సన్న వరి ధాన్యానికి 500 బోనస్ గా ఇస్తారని రైతులకు వివరించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలలో తమ ధాన్యాన్ని అమ్ముకొని లాభాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్ ఎంపీ ఓ అఫ్జల్ పాషా ఏఈఓ దివ్య హరీష్ ఏపిఎం అనిత సీసీలు సముద్రాల కవిత కుడికాల రమాదేవి దానయ్య సంపత్ ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు బుర్ర వకుల పుష్పలత గంగారపు స్వప్న కందుకూరి ఉమ సిద్దెంకి స్వరూప పొట్లపల్లి సునీత పిట్టల రజిత హమాలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కులగణన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవంబర్ 07 (తెలంగాణ పత్రిక ) చేగుంట :మెదక్ జిల్లా అక్బర్ పేట-భూంపల్లి మండలం అక్బర్ పేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కులగణన కార్యక్రమంలో సంబంధిత అదిక్కారులతో కలిసి పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి .ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీసీ కుల గణన, సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలంతా అధికారులకు పూర్తి సమాచారము ఇచ్చి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, ఎమ్మార్వో చంద్రశేఖర్ పంపరి, ఎంఈఓ ఆంజనేయులు గౌడ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ వంశీ, గ్రామ ఏన్యూమరేటర్ మహేందర్ రెడ్డి, వివిధ శాఖ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, కూతురి



సుమలత, కూతురి చందు, మంద చంద్రసాగర్, గుండా శంకర్,పాతూరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో మరణించిన వ్యక్తికి 5 లక్షల పరిహారం

**- ప్రభుత్వ విప్ చేతుల మీదుగా అందజేత**

వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 7:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన ఆడెపు గంగాధర్ 2023 జనవరిలో ఎల్ టి వైర్ తగిలి విద్యుత్ ప్రమాదానికి గురై మరణించడం జరిగింది. మరణించిన ఆడెపు గంగాధరకు సెస్ విద్యుత్ సహకార సంస్థ నుండి 5 లక్షల రూపాయల పరిహారపు చెక్కు మంజూరు కాగా, అట్టి చెక్కును ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా గంగాధర్ భార్య ఆడెపు మాధవికి గురువారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మిరాజం, సెస్ ఏఈ సిద్ధార్థ పాల్గొన్నారు.



# నేత కళాకారుడి అద్భుత ప్రతిభ.. పట్టు వస్త్రం పై పుట్టినరోజు సందర్భంగా రేవంత్ రెడ్డి చిత్రం అద్భుత కానుక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 7: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని పట్టు వస్త్రం పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రాన్ని నేసి నేత కళాకారుడు అబ్బురపరిచాడు. తన చేనేత కళతో ఎన్నో అద్భుతాలు సృష్టించిన సిరిసిల్ల పట్టణానికి చెందిన వెల్ది హరిప్రసాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టు వస్త్రం పై తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో ఆయన చిత్రాన్ని వచ్చేలా నేశాడు. రేవంత్ రెడ్డి పై ఉన్న అభిమానంతో దాదాపు ఐదు రోజుల పాటు శ్రమించి వస్త్రాన్ని తయారు చేశానని హరిప్రసాద్ తెలిపాడు. నవంబర్ 8 న సీఎం పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసే అవకాశం కల్పిస్తే, ఆ వస్త్రాన్ని ముఖ్యమంత్రికి కానుకగా అందిస్తానని ఈ సందర్భంగా ఆది ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు.



# విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టిన కారు - తప్పిన పెను ప్రమాదం

ముస్తాబాద్, తెలంగాణ పత్రిక నవంబర్ 7: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో తెర్లు మద్ది ఎక్స్ రోడ్ వద్ద గురువారం అర్ధరాత్రి ఓ కారు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని డీకొట్టింది వివరాల్లోకి వెళితే తెర్లు మద్ది గ్రామానికి చెందిన గడ్డ మీది దేవయ్య ఇటీవల పెద్దురు వద్ద ప్రమాదానికి గురి అయ్యడు. క్షేత గాత్రుడు కి సిద్దిపేట లో చికిత్స తీసుకుంటున్న నేపథ్యంలో. అదే గ్రామనికి చెందిన రాయపు రాజు లక్ష్మణ్ రావు కు చెందిన టీ ఎస్ జీరో ఈ ఎక్స్2828 నెంబర్ గల కారు లో గడ్డమిది రాం చంద్రం, నాగుల నవీన్ ల తో కలిసి దేవయ్య ను సిద్దిపేట వెళ్లి పరమర్శించారు. తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో క్రాస్ రోడ్ వద్ద అతివేగంతో కారు అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని డికోట్టింది.వెంటనే స్పందించిన స్థానికులు విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. కారులో ఉన్నవారు కూడా క్షేమంగానే బయటపడ్డారు.ఎవరి కి ఎటువంటి ప్రమా దం జరకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటనపై సెస్ ఏఈ విష్ణు తేజ ను సంప్రదించగా



.. కారు డ్రైవర్ నుంచి అపరాధ రుసుం వసూలు చేస్తామని, స్తంభాన్ని సరిచేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు.ప్రమాదానికి గురైన కారు నుజ్జునుజ్జుగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని జరిగిన ప్రమాదాన్ని పరిశీలించారు . ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ధాన్యం సమస్యల పరిష్కారం కొరకు కాల్ సెంటర్ ఏర్పాటు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ధాన్యం సమస్యలపై రైతులు 7995050781 కు సంప్రదించాలి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-07 (తెలంగాణ పత్రిక): జిల్లాలో దాన్యం సమస్యల పరిష్కారం కొరకు కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న ఫోన్ నెంబర్ 7995050781 కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు గన్ని సంచులు, లారీల వంటి సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే ఫోన్ నెంబర్ కు 7995050780 సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇసుక కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**- అవసరాలకు అనుగుణంగా ఇసుకకు అనుమతులు ఇవ్వాలి**

ఇల్లంతకుంట - నవంబర్ 07 (తెలంగాణ పత్రిక) మండలంలో ఇసుక కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని బీజేపీ సీనియర్ నాయకులు మ్యాకల మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ఈ కార్తీక మాసంలో కొత్తగా ఇల్లు



నిర్మించుకునే వారికి ఇసుక ఒక సవాల్ గా మారిందని, ఒక్క ట్రిప్పు ఇసుక కావాలన్న నెలల కొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అలాగే అత్యవరంగా ఇసుక కావాల్సి వస్తే మాత్రం ఒక ట్రాక్టర్ ట్రిప్పు 4 వేల నుండి 5 వేల రూపాయల వరకు వసూలు చేసి ఇసుకను తరలిస్తున్నారని, ఇకనైనా స్థానిక అవసరాలకు అనుగుణంగా ఇసుకకు అనుమతులు ఇచ్చి సమస్యను పరిష్కరించాలని స్థానిక అధికారులను కోరారు.

# తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఆడ్ హాక్ కమిటీ సభ్యునిగా మోతె రాజిరెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 7: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు (2024-2026) కొరకు గాను నియమించిన కరీంనగర్ పార్లమెంట్ ఆడ్ హాక్ కమిటీలో వేములవాడ నియోజకవర్గం,కొనరావుపేట మండలం,కనగర్తి గ్రామానికి చెందిన టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు మోతె రాజిరెడ్డిని పార్లమెంట్ ఆడ్ హాక్ కమిటీ సభ్యునిగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ తనని నియమించినందుకు జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే తన నియామకానికి సహకరించిన పార్లమెంట్ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.తనకి ఇచ్చిన బాధ్యతని సరిగా నిర్వర్తించి నియోజకవర్గంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేపించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు...

# "ముదిరాజ్"గా నమోదు చేయించుకుందాం..

**- మెప రాష్ట్ర కార్యదర్శి రమేష్.**

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 7:కులగణన సర్వేలో ఫారం 7 లో ముదిరాజ్ లుగా నమోదు చేయించుకోవాలని మెప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ పిలుపునిచ్చారు.గురువారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. గతంలో ముదిరాజ్ కు బదులుగా ముతరాశి, తెనుగు,తెనుగోల్లు,బంటు, ముత్రాసి లు గా నమోదు చేసుకునే వారిని దీంతో ముదిరాజ్ జనాభాలో వ్యత్యాసం వస్తోందన్నారు.ఈ మేరకు మెప రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ఆదేశాల మేరకు మనమందరం కులం కాలంలో ముదిరాజ్ లుగా రాయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు తోట నరసయ్య, బత్తిని



వెంకన్న,నారబోయినవెంకన్న,తోట అనిల్ సురేష్ పాల్గొన్నారు.

# తడి చెత్త ,పొడి చెత్త,ఆరు గ్యారంటీ ల పై కళా ప్రదర్శన

బోయినిపల్లి, తెలంగాణ పత్రిక నవంబర్ 07. రాజన్న సిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల పై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ



ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య,పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నెర శ్రీలత అనుముల శిరీష, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పెరిగిన ఆయిల్ పామ్ ధరలు...

### - ఆయిల్ పామ్ తో అధిక ఆదాయం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 7:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కేంద్రంలోని ఆయిల్ పామ్ సాగుపై అన్నదాతలు ఆసక్తి చూపుతున్నారు. క్రమక్రమంగా అవగాహన పెంపొందించుకుంటూ ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం పొందే దిశగా అడుగులు వేస్తున్నారు.ఒక్క ఆయిల్ పామ్ మొక్కకు అయ్యే ఖర్చు రూ.193/- ఇందులో రైతు ఒక్క మొక్కకు రూ.20/- చెల్లిస్తే చాలు. మిగిలిన మొత్తం ఉద్యానవనశాఖ భరిస్తోంది. చతురాస్రాకార పద్ధతి లో 9%శ%9 మీటర్ల దూరం లో ఎకరానికి 50 మొక్కలు నాటుకోవాలి. ప్రి- యునిక్ కంపెనీ ద్వారా మొక్కలు ఇవ్వబడును, రాయితీపై డ్రిప్ పరికరాలను కూడా ఉద్యానవనశాఖ సరఫరా చేస్తుంది. ఆయిల్ పామ్ సాగు లో మొదటి సం. లో అంతర పంటలు పప్పు ధాన్యాలు, కురగాయలు, పసుగ్రాసం, పండ్ల మొక్కులు ఆరటి, బొప్పాయి మరియు మునగ మొదలయినవి వేసుకోవాలి. ఆయిల్ పామ్ సాగు మరియు అంతర పంటల నిర్వహణ ఖర్చు కొరకు ఎకరానికి సంవత్సరానికి రూ. 4200/- చొప్పున 4 సంవత్సరాలు అందజేస్తారు. సంవత్సరానికి ఎకరానికి సుమారు 10 నుంచి 12 టన్నుల దిగుబడి వస్తుంది. పంట గెలలను ప్రీ- యునిక్ కంపెనీ వారు కొనుగోలు చేస్తారు. ఇప్పుడు ఆయిల్ పామ్ గెలల ధర టన్నుకు రూ.19144/- వరకు పెరిగింది. అన్ని ఖర్చులు పోను రైతుకు ఎకరానికి రూ.1.50 లక్షల ఆదాయం వస్తుంది. పంట కొనుగోలు చేసిన వారం రోజులలో రైతు బ్యాంకు ఖాతా కు డబ్బు జమ అవుతోంది.ఖచ్చితమైన మార్కెటింగ్ వున్న పంట, దళారెలు వుండరు. కావున రైతులు ఆయిల్పామ్ పంట సాగు పై దృష్టి సారించి ఆర్ధికంగా అభివృద్ధి పొందాలి.రాజన్న సిరిసిల్లా జిల్లా లో 2022 సం.లో ఈ సాగు మొదలైంది. దీర్ఘకాలికంగా రైతుకు మంచి ఆదాయం తెచ్చిపెట్టే పంట ఇది, 4 వ సంవత్సరము నుండి 30 సంవత్సరాల పాటు దిగుబడి వస్తుంది. 2022 సం. నుండి ఇప్పటి వరకు 687 మంది రైతులు 2100 ఎకరాల లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారు. 2024-25 సంవత్సరంనకు గాను జిల్లా కు 1500 ఎకరాల లక్ష్యం నిర్దేశించబడినది.ఆయిల్ పామ్ సాగు చేయదల్చుకున్న రైతులు సాగు వివరాలను పేర్కొంటూ ఉద్యానవన శాఖకు దరఖాస్తు చేసుకోవాలి. ఒక మొక్కకు రూ 20/- చొప్పున %ణనూూ% రాజన్న సిరిసిల్ల పేరు పై డి.డి. కట్టినట్లైతే ప్రియునిక్ కంపనీ నర్సరీ నుండి 12 నెలల వయసు ఆయిల్పామ్ మొక్కలు ఇవ్వడం జరుగుతుంది. ఇతర వివరాలకు సంప్రదించవలసిన అధికారుల వివరాలు:1. వి:గోవర్ధన్,హార్టికల్చర్ ఆఫీసర్ (సిరిసిల్ల డివిజన్):8977714049 2: సిహెచ్:లోకేష్ హార్టికల్చర్ ఆఫీసర్ ( వేములవాడ డివిజన్):8977714048

# ప్రమాణ స్వీకారానికి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



పాలకుర్తి,నవంబర్07(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో తొర్రూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి ప్రమాణ స్వీకారానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార్ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో భారీగా బయలుదేరిన పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

# ప్రమాదకరంగా మారిన రోడ్డు మరమ్మతులు చేపట్టండి

### - బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్.



బోయినపల్లి(తెలంగాణపత్రిక,నవంబర్,07)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో పెట్రోల్ బంకు సమీపాన ఉన్న బోయినిపల్లి నుంచి కొదురుపాక వెళ్లే ప్రధాని రహదారి ఏదైతే ఉందో ప్రతిరోజు వందలాది వాహనాలు ఈ రహదారి వెంబడే ప్రయాణిస్తుంటాయి. ఈ రోడ్డు డ్యామేజ్ వల్ల సాయంత్రం వేళలో ఎవరైనా కొత్తవారు ఈ రోడ్డు వెంబడి వెళ్లాలంటే సాయంత్రం వేళలో దగ్గరికి వచ్చేదాకా డ్యామేజీ ఏర్పడకపోవడం వల్ల తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ మధ్యకాలంలో ఇక్కడ యాక్సిడెంట్ జరిగి ఒక మహిళా చనిపోవడం జరిగింది. ఇప్పటివరకు కూడా ఈ రోడ్ల భవనాల శాఖ అధికారులు ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల ప్రయాణికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణం చేయవలసిన పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా రోడ్ల భవనాల శాఖ అధికారులు ఈ రోడ్డు మీద దృష్టికరించి మరమ్మత్తులు చేపట్టాలని మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ప్రజల పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజల శ్రీధర్, పార్టీ నాయకులు రమంచ అశోక్, ఎలిగేటి రాజశేఖర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌కు ఘన సన్మానం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 07) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరేం గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన ఎన్ ఆర్ జి ఎస్ గ్రామసభకు ఇటీవల నూతనంగా బోయినిపల్లి మండల తహసిల్దార్ గా నియమితులైన .కే నారాయణ రెడ్డి కోరేం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా ఈరోజు కోరేం గ్రామానికి వచ్చిన సందర్భంగా వారిని కలిసి శాల్వా తో ఘనంగా సన్మానించడం జరిగింది

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కపడకుంటా....

### - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



తెలంగాణ పత్రిక (వెల్గటూర్ ఉమ్మడి మండలం) నవంబర్ 7ఎండపల్లి మండలం అంబరిపేట గ్రామానికి చెందిన భారాస పార్టీ మహిళా కార్యకర్త జ్వరం తో అనారోగ్యానికి గురైన అల్లంల పద్మ ని ఓదార్చిన మాజీ మంత్రివర్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ , ఈ సరిందర్భంగా ప్రతి కార్యకర్తకు ఏ చిన్న ఆపతి వచ్చిన కంటికి రెప్పలా కార్యకర్తలను కాపాడుకుంటాం అని భరోసానిచ్చి ఆర్థిక సహాయం చేసిన కొప్పుల ఈశ్వర్ గారు....వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, నాయకులు ఏలేటి కృష్ణ రెడ్డి, గాజుల మల్లేశం, ఏలేటి చంద్రారెడ్డి, శ్రీపతి రావు, దుర్గం కృష్ణ, జాని మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

# ధాన్యము కొనుగోలు అవగాహన సదస్సు...



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 7. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గురువారం రోజున వానాకాలం సీజన్ కి గాను వరి ధాన్యము కొనుగోలు విషయంలో, గూడూరు మండల వ్యాప్తంగా కొనుగోలు చేసే అన్ని పిపిసి సెంటర్ ల ఇన్చార్జిలకు, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లకు గూడూరు రైతు వేదికలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, వారికి కొనుగోలు చేసే క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, రైతులకు తగిన సదుపాయాలు చేయడం వంటి సూచనలు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మహబూబాబాద్ అజ్మీర శ్రీనివాస్ రావు, కొనుగోలు కేంద్రాల తీరును ఉద్దేశించి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ముందస్తుగా టార్పాలిన్ల ను అందుబాటులో ఉంచుకోవాలని, సెంటర్ లలో కనీస వసతులు ఏర్పాటు చేసుకోవాలని దిశ నిర్దేశం చేశారు. అలాగే రైతులకు 17% తేమశాతం మించకుండా, వరి కొనుగోలు కేంద్రానికి నాణ్యత ప్రమాణాలు పాటించి, ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్, ఇన్చార్జి తహసిల్దార్ గోలి కోమల, ఐకెపి ఏపిఎం రామగిరి రవీందర్, ఏఈవోలు, సొసైటీ కార్యదర్శి, గిరిజన కోఆపరేటివ్ సెంటర్ లలో కొనుగోలు నిర్వహణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం





### - ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత
### - మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి

మందమర్రి, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):-నేరాలను నియంత్రించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. రామగుండం కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి, మంచిర్యాల ఏసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ఆదేశాల మేరకు గురువారం పట్టణ మున్సిపల్ పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, సమీపంలో ఎవరైనా కొత్త వ్యక్తులు నివాసం ఉన్న, సంచరించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసలుగా మారి, తమ జీవితాలను పాడు చేసుకోకూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని మోసగాళ్ల ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సప్ లింకులు, కాల్స్ ల పట్ల అప్రమత్తంగా ఉండి, స్పందించకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనం నడపాలని సూచించారు. గ్రామంలో మరింత రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాలు, బాల కార్మిక వ్యవస్థ, ఫోక్సో కేసుల నమోదు, శిక్షలు, రోడ్డు ప్రమాదల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై అదేవిధంగా వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ, షీ టీం, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన, రవాణా చేసిన తమకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా సరైన ధృవపత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో ను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్, దేవపూర్ ఎస్ఐ ఆంజనేయులు, పట్టణ ఏఎస్ఐ నూనె శ్రీనివాస్, సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నిషేధం కళాకారుల కళా ప్రదర్శన



ముస్తాబాద్, తెలంగాణ పత్రిక నవంబర్ 7: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళా బృందం కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది దేశ భవితకు కు వెన్నెముక గా ఉండే యువత నేడు డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాల మత్తులో పడి వారి బంగారు భవిష్యత్తును చిత్తు చేసుకుంటున్నారు సరదాలకు అలవాటు అయ్యే డ్రగ్స్ మత్తు ఇప్పుడు పట్నం నుండి పల్లెల వరకూ చేరుకుంది యువత గంజాయి డ్రగ్స్ మత్తు మహమ్మారి మాయలో చిక్కుకుని మధ్యంతరంగా వారి జీవితాలను చాలిస్తున్నారు కొంతమంది సులువుగా డబ్బు సంపాదించాలనే ఆశతో మాదకద్రవ్యాలు సప్లాయి చేస్తు నేరస్తులుగా మారి జైలు జీవితాన్ని గడుపుతున్నారు తెలిసి తెలియని వయసులో గంజాయి డ్రగ్స్ మత్తు లో మునిగి యువత నేడు చెడు దారిన పడుతున్నారు చక్కని చదువులతో మేధావులుగా ఎదిగి దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే యువత మేలుకోవాలి వారి తల్లి తండ్రుల ఆశయాలను నిలుపాలి యువత మార్గ దర్శకముగా ఎదిగి ఉన్నత శిఖరాలకు ఎదగాలి డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాల మత్తు మన రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి తరిమి తరిమి కొట్టే దిశగా యువత బాధ్యత తీసుకోవాలి మంచి అవకాశాల కోసం చదువుల్లో రాణించాలని పాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహణ కల్పిస్తూ ప్రజలు సుఖ సంతోషంగ ఆరోగ్యంగా వుండాలంటే స్వచ్ఛ ధనం పచ్చ ధనం పర్యావరణ పరి రక్షణ చేయాలనీ ప్లాస్టిక్ మహమ్మారిని మన సిరిసిల్లా జిల్లా నుండి తరిమి వేయాలని తెలియ జేస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పై గ్రామ ప్రజలకుపాటల ద్వార అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్య క్రమములో సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ ఎడమల శ్రీదర్ రెడ్డి ,కళాకారులు శ్రీరాముల రామచంద్రం ,గడ్డం శ్రీనివాస్ ,గుగ్గిల్ల పర్ష రాములు ,వంతడుపుల గణేశ్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఆహ్వానించిన ఆలయ కమిటీ



ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 7: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవానికి తప్పక రావాల్సిందిగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ను ఆలయకమిటి అధ్యక్షులు గడ్డం జితేందర్ ఉపాధ్యక్షులు గంట వెంకటేష్ గౌడ్ , ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పందిర్ల లింగం గౌడ్ లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి లు కమిటీ సభ్యులతో కలిసి గురువారం ఆహ్వాన పత్రిక అందజేశారు,బ్రహ్మోత్సవాలు ఈనెల10వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగుతాయని13వ తేదీన కళ్యాణోత్సవం, 15వ తేదీన రథోత్సవం ఉంటుందనితప్పక రావాల్సిందిగా వారు కోరారు,ఈ కార్యక్రమంలో , ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వంగ గిరిధర్రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, ఏఎంసీ డైరెక్టర్ మెండె శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, గంట ఆంజనేయులు గౌడ్, ద్యాగం లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# పొగుల్లపల్లి ఊర చెరువుకు ఉచిత చేపల పంపిణీ

### - మాజీ జెడ్పీటిసి పులుసం పుష్పలత శ్రీనివాస్, బానోత్ విజయ రూప్ సింగ్ ల ఆధ్వర్యంలో



పెద్ద గూడూరు/ కొత్తగూడా/ గంగారం:- నవంబరు 7. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- కొత్తగూడ మండలంలోని పోగుళ్లపల్లి, సాదిరెడ్డిపల్లి లలో, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి, డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేపల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పులుసం పుష్పలత శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బానోత్ విజయ రూఫ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య , కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న ,చొప్పరి కుమార్, డైరెక్టర్ బోననగిరి యాకయ్య , గుంటుక రమేష్ శ్రీను, చారి అధికారులు పాల్గొన్నారు.

# కొడుకు చేసిన పనికి తల్లిని ఎత్తుకెళ్లారు..?

- పంట కోతకు కూలీలను తీసుకొస్తానని రూ.3లక్షలు తీసుకున్న శ్రీనివాస్
- పనికి రాకుండా హ్యాండిచ్చిన కూలీలు
- డబ్బులు తిరిగివ్వాలని గుత్తేదారు డిమాండ్
- ఇవ్వకపోవడంతో తల్లిని అపహరించిన మహారాష్ట్రవాసులు
- వేములవాడలో అమానవీయ ఘటన



వేములవాడ సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 7:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో అమానవీయ ఘటన చోటు చేసుకుంది. కొడుకు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వలేదని అతడి తల్లిని కిడ్నాప్ చేశారు ఓ గుత్తేదారు అనుచరులు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ దారుణ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ ఆర్ అండ్ 5 ఆర్ కాలనీకి చెందిన పల్లపు శ్రీనివాస్, అతని సోదరుడు ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో కూలీలుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్రకు చెందిన లాల్ దేవకర్ వద్ద చెరకు పంట కోసేందుకు కూలీలను తీసుకొస్తానని చెప్పి శ్రీనివాస్ రూ.3లక్షలు అడ్వాన్స్ గా తీసుకున్నాడు. అయితే కూలీల కొరత కారణంగా శ్రీనివాస్ చెరకు కోతకు కూలీలను తీసుకెళ్లలేక పోయాడు. ఈ క్రమంలో తన డబ్బులు తిరిగివ్వాలని శ్రీనివాస్ ను దేవకర్ అడిగాడు. డబ్బులు తిరిగివ్వకపోవడంతో ఇటీవల లాల్ దేవకర్కు శ్రీనివాస్ కు మధ్యపలుమార్లు వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున కొడుముంజ గ్రామంలోని శ్రీనివాస్ ఇంటికి వచ్చిన దేవకర్ అనుచరులు అతడి కుటుంబ సభ్యులపై దాడి చేశారు. అనంతరం శ్రీనివాస్ లేకపోవడంతో అతడి తల్లిపల్లపు బీమా బాయిని కారులో ఎక్కించుకునికిడ్నాప్ చేశారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.తొలుత కోడలి కిడ్నాప్ నకు ప్లాన్ ఈ ఘటనపై శ్రీనివాస్ భార్య మీడియాతో మాట్లాడుతూ.. బుధవారం ఉదయం తామింకా నిద్ర లేవకముందే తమ ఇంటికి దేవకర్ మనుషులు వచ్చారని తెలిపారు. ఆ సమయంలో ఇంట్లో తన భర్త, అత్త లేరని చెప్పారు. డబ్బుల గురించి వారు అడగ్గా ఎవరికి ఇచ్చారో వారినే అడగాలని సూచించానని తెలిపారు. దీంతో తనను కిడ్నాప్ చేయాలని ప్రయత్నించారని, కానీ తాను వారి నుంచి తప్పించుకుని పక్కింట్లో దాక్కున్నానని వివరించారు. చేసేది లేక తనకు బదులు తన అత్తను కిడ్నాప్ చేసుకుని వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు దేవకర్ డబ్బులను తన భర్తకు ఇవ్వకుండా నేరుగా కూలీల చేతికే ఇచ్చారని వెల్లడించారు. ఆ తర్వాత కూలీలు పనికి రాక పోవడంతో ఇప్పుడు తన భర్తను బాధ్యుడిని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఐటి కోతల వెతలు తీరేదెన్నడు..?

- ప్రారంభమైన ఐటి కోతలు
- బెంబేలెత్తుతున్న కార్మికులు
- భోజనాలకు, బోనస్ లకు ఉన్న ప్రచారం ఐటి కోతలకేవి

మంచిర్యాల, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):-సింగరేణి కార్మికులకు అక్టోబర్ మాసం వేతనాల నుండి అధిక మొత్తంలో ఐటి కోతలు ప్రారంభమయ్యాయి. భారీ ఐటి కోతలతో సింగరేణి కార్మిక వర్గం బెంబేలెత్తుతున్నారు. సుమారు మూడు నుండి నాలుగు నెలల వేతనాలు ఐటి పేరిట పాలక ప్రభుత్వాలు కార్మికుల వేతనాల నుండి కోతలు విధిస్తుంది. ఎన్నికల సమయంలో కార్మికులను బార్డర్ లో సిపాయిలతో పోల్చుతూ, కార్మిక శ్రేయస్సుకు కట్టుబడి ఉన్నామని చెబుతున్న రాజకీయ పార్టీల ప్రచారం ఎన్నికల వరకే పరిమితమవుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా కార్మికులకు ఐటి వేతనాల నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ పాలక ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఒక మాట, ఎన్నికల అనంతరం మరో మాట చెబుతూ కాలం వెళ్లదీస్తూ వస్తున్నాయి. కార్మికులను బార్డర్ లో సైనికులతో పోల్చినప్పుడు వారికి కల్పించినట్టు కార్మికుల సైతం ఐటి కోతల నుండి మినహాయింపు కల్పించాలని డిమాండ్ కార్మిక వర్గం నుండి బలంగా వినిపిస్తోంది. గత 11వ వేతన ఒప్పందంలో కార్మికుల వేతనాలు భారీగా పెరిగినప్పటికీ ఆ ఫలాలు పూర్తి స్థాయిలో కార్మిక వర్గానికి అందకుండా, ఐటీ కోతల రూపంలో మరల తిరిగి ప్రభుత్వాలకే చేరుతుందటం గమనార్హం.గత నెల సింగరేణి బొగ్గు గని కార్మికులకు బోనస్ ల పేరిట అధిక మొత్తంలో లబ్ది చేకూరిందని జోరుగా ప్రచారం నిర్వహించగా, కార్మికుల కష్టార్జితంతో సంస్థకు వచ్చిన లాభాలు నుండి బోనస్లు చెల్లిస్తుంటే, బోనంజాలంటూ, గనులపై భోజనాలు పెడుతుంటే వాటిపై ప్రచారం నిర్వహించిన వారు ఈ నెల నుండి అధిక మొత్తంలో కార్మికుల వేతనాల నుండి ఐటీ పేరిట కోతలు పడుతుంటే, ఐటీ కోతలపై ఎందుకు ప్రచారం నిర్వహించడం లేదని కార్మిక వర్గం ప్రశ్నిస్తుంది.గత కొన్ని సంవత్సరాలు బొగ్గు గని కార్మికులకు ఐటి మాఫీ డిమాండ్ ఎన్నికల హామీ లాగే మిగిలిపోవడం పై కార్మిక వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది.

## అమలు కాని కోలిండియా ఒప్పందం...

బొగ్గు గని కార్మికులకు ఐటి మాఫీ తీరని కలగా మిగులుగా, 2011సంవత్సరంలో పెర్క్స్ అలవెన్స్ లపై ఐటిని యాజమాన్యాలు తిరిగి చెల్లించేలా ఒప్పందం జరిగింది.దీని పై కోలిండియా యజమాన్యం ఉత్తర్వులు జారీ చేసి,అక్కడ అమలు చేస్తుంది.సింగరేణిలో మాత్రం ఈ ఒప్పందాన్ని గత 4,5 సంవత్సరాలుగా అధికారులకు అమలు చేస్తున్న యాజమాన్యం కార్మికులకు అమలు చేయడం లేదు.ఒప్పందాన్ని అమలు చేయించడంలో అప్పటినుండి సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాలు వైఫల్యం చెందాయని విపక్ష కార్మిక సంఘాలు బహిరంగంగా ఆరోపిస్తున్నాయి. అలవెన్స్ లపై ఐటి తిరిగి చెల్లించే ఒప్పందం అమలు అయినట్లైతే కార్మికులకు కొంతమేర ఉపశయనం లభించే అవకాశం లేకపోలేదు.



## క్వార్టర్ ఉన్న కార్మికులకు మరింత ఐటీ భారం...

సింగరేణిలో క్వార్టర్ కలిగి ఉన్న కార్మికులకు మరింత ఐటి భారం పడుతుంది.ప్రతిఏటా కంపెనీ క్వార్టర్ కలిగి ఉన్న ఉద్యోగికి ఐటీ రిటర్న్స్ ఫాం 12బి లో విద్యుత్, నీటి, చార్జీలు, గ్యాస్ చార్జీల పేరిట యాజమాన్యం కార్మికుల జమ చేయకుండా ఐటీ ఫాంలో చూపించడంతో కార్మికులకు ఐటి స్లాబ్ పెరుగుతుంది.ఈ విషయంపై చాలామంది కార్మికులకు కనీస అవగాహన సైతం లేదు. దీంతో కార్మికులకు ప్రతిఏటా వేల రూపాయలు ఐటీ చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. కార్మికులకు 11వ వేతన ఒప్పందంలో పెరిగిన వేతనాల వలన సంవత్సరంలో సుమారు 4,5 నెలల వేతనాన్ని ఐటి కి చెల్లించాల్సిన పరిస్థితి కలదు. కాగా పెర్క్స్ అలవెన్స్ లపై ఐటీ అధికారులకు తిరిగి చెల్లిస్తున్న యాజమాన్యం అదే ఒప్పందం మేరకు కార్మికులకు చెల్లించడం లేదు. కార్మికులకు,అధికారులకు యాజమాన్యం అందిస్తున్న సదుపాయాలకు ఐటి పడుతుండగా,వాటిని అధికారులు తిరిగి చెల్లిస్తున్న యాజమాన్యం కార్మికులకు చెల్లించకపోవడం కార్మికుల పట్ల సింగరేణి పక్షపాత ధోరణికి నిదర్శనమని పలువురు కార్మిక సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు.

## ఐటి తిరిగి చెల్లింపు ఉత్తర్వులకై కార్మికుల ఎదురు చూపు...

కోలిండియాలో అమలు కాని ఒప్పందాలు సింగరేణిలో అమలు చేస్తున్నామని చెబుతున్న గెలిచిన సంఘాలు,అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, ఒప్పందం జరిగి,కోలిండియాలో అమలు అవుతున్న అలవెన్స్ లపై ఐటి తిరిగి చెల్లింపు ఒప్పందాన్ని ఎందుకు సింగరేణిలో అమలు చేయడం లేదని ప్రతిపక్ష కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. కోలిండియాలో అధికారులకు,కార్మికులు అమలు చేస్తుండగా,సింగరేణిలో మాత్రం సింగరేణి స్ఫూర్తికి విరుద్ధంగా అధికారులకు మాత్రం గత 5 సంవత్సరాలుగా అమలు చేస్తూ, కార్మికులకు అమలు చేయకుండా యాజమాన్యం ద్వంద వైఖరిని అవలంబిస్తున్నదని కార్మిక వర్గం ఆరోపిస్తుంది. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో పోటీచే సంఘం గా ప్రచారం నిర్వహించి, గెలుపొందిన గుర్తింపు సంఘం ఏఐటియుసి, కార్మిక హక్కులు తమతోనే సాధ్యమంటూ ప్రచారం నిర్వహించిన అధికార పార్టీ





అనుబంధ సంఘమైన ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్టియుసి, ఎన్నికల సమయంలో కార్మికులపై ఎనలేని ప్రేమ ఒలకబోస్తూ కార్మికుల శ్రేయస్సు తమతోనే సాధ్యమని ప్రచారం నిర్వహించి, ఓట్లు దండుకొని గెలిచిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పెర్క్స్ అలవెన్స్ లపై ఐటి తిరిగి చెల్లింపు ఉత్తర్వులను వెంటనే విడుదల చేసి,కార్మికులకు పడుతున్న ఐటి భారం నుండి కొంతైన ఉపశమనం కలిగించాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ డిమాండ్ పై గెలిచిన, పోరాడి సంఘమును చెప్పుకుంటున్న గుర్తింపు సంఘం, అధికార పార్టీ ప్రజాప్రతినిధులను నిలదీయాలని ప్రతిపక్ష కార్మిక సంఘాలు పిలుపునిస్తున్నాయి. అతి త్వరలో నిర్వహించనున్న స్ట్రక్చరల్ సమావేశంలో పెర్క్స్ పై ఐటి తిరిగి చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంపై గెలిచిన ఏఐటీయూసీ, ఐఎన్టియుసి సంఘాలు ఒత్తిడి తీసుకువచ్చి, సాధించాలని కార్మిక వర్గం నుండి బలంగా వాదనలు వినిపిస్తున్నాయి.

## ఐటీ శాఖ నోటీసులతో కొందరికి కోతల వెతలు...

ఇటీవల కొంతమంది యువ కార్మికులకు ఆధార్ పాన్ కార్డు లింకు లేదని పెద్ద ఎత్తున ఐటీ శాఖ యాజమాన్యానికి పంపించిన నోటీసుతో పెద్ద ఎత్తున రికవరీ అవుతున్నది ఆధార్ కార్డు లింక్ చేసుకోవాలని పూర్తిస్థాయిలో ఐటి శాఖ కాని ఇటు సింగరేణి యాజమాన్యం గానీ పూర్తిస్థాయి అవగాహన కల్పించకపోవడం దీనికి మూలమని అందుకే గనుల పైన ఐటీ రిటర్న్స్ ముందు నుండి చేయించడం ప్రతిపక్షాలు అంటున్న పనిచేసిన పెదతూ చివరి సమయంలో మమ అనిపించేలా రిటర్న్స్ చేంజ్ సరిపెట్టుకుంటున్నది యాజమాన్యం. అందుకే యాజమాన్యం ఉద్యోగంలో చేరేటప్పుడు కార్మికునికి కావాల్సిన సర్టిఫికెట్లు తీసుకునేటప్పుడు వీటిపై అవగాహన కల్పించాలని అవసరమైతే బాధ్యత తీసుకొని ఇలాంటి ఆర్థిక అంశాల పట్ల తన వంతు పాత్ర పోషించాలని పలువురు కోరుకుంటున్నారు. ఈనెల నుండి భారీగా ఐటి రికవరీతోపాటు ఆధార్ పాన్ కార్డు లింక్ లేని కార్మికులకు చేస్తున్న రికవరీ తో కొత్త యువ కార్మికులకు కొందరికి ఇంటికి జీతం సైతం పోస్టు స్థాయిలో పోలేని పరిస్థితి నెలకొన్న దాని పలువురు బాధపడుతున్నారు.

# రెండు గ్రామాల వద్ద కారు బోల్తా, స్వల్ప గాయాలు



ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 7: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి రాజన్నపేట గ్రామాల మధ్య ఓ కారు బోల్తా కొట్టింది. స్థానికుల వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి ఓ మారుతి స్విఫ్ట్ కార్లు అధికవేగంతో జాగ్రత్తగా నడుపుతూ మూలమలుపు వద్ద పల్టీలు కొట్టడంతో పక్కనే ఉన్న పత్తి చేనులో పడింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తికి స్వల్ప గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది

# బాలికల సమగ్ర అభివృద్ధి కై గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ -07:బాలికల సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు పై సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, 2024–25 సంవత్సరంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 100 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, వీటి ద్వారా పాఠశాలలో బాలికలకు ఉన్న సమస్యల పరిష్కారం, గ్రీవెన్స్ పరిష్కార వ్యవస్థ ఏర్పాటు, జెండర్ ఇష్యూస్ వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన, బాలికలకు తమకు గల హక్కులపై అవగాహన కల్పన వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి పాఠశాలలో హెడ్ మాస్టర్ చైర్ పర్సన్ గా, గర్ల్ చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్ కన్వీనర్ గా, ప్రతి తరగతి నుంచి యాక్టివ్ గా ఉండే 2 గర్ల్స్ , మహిళా పోలీస్ కానిస్టేబుల్/ షీ టీం సభ్యులతో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, హై స్కూల్స్ జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో ఇటువంటి క్లబ్స్ ఏర్పాటు జరగాలని కలెక్టర్ తెలిపారు. విద్యా సంస్థల్లోని సంఘాలు,మహిళలు తమ సమస్యల పై ఫిర్యాదు చేసేందుకు జిల్లా వెబ్ పోర్టల్ లో లింక్ ఏర్పాటు చేయాలని, అదే విధంగా పాఠశాల, కళాశాల స్థాయిలో ఫిర్యాదుల స్వీకరణ కోసం ఫిర్యాదు పెట్టె లను ఏర్పాటు చేయాలని, ఆన్లైన్ యూ.ఆర్.ఎల్ పట్ల ప్రచారం కల్పించాలని, మహిళలు అజ్ఞాతంగా ఉంటూ ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, ఫిర్యాదు చేసిన వివరాలు ఎట్టి పరిస్థితిలో బయటికి చెప్పమని కలెక్టర్ తెలిపారు.నిర్దేశించుకున్న షెడ్యూల్ ప్రకారం గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ద్వారా పాఠశాల స్థాయిలో నెలకు ఒకసారి ప్రత్యేక సెషన్స్ నిర్వహించి గుడ్ టచ్, బాడ్ టచ్, ఈవ్–టీజింగ్,స్టాకింగ్, వాయిలెన్స్, చైల్డ్ అబ్యూస్ ,బాల్య వివాహాలు వంటి సమస్యల పై ఫిర్యాదుల నమోదు వాటి పరిష్కారం, ఆర్థిక అక్షరాస్యత, మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన, ఆరోగ్య సమస్యలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాల పట్ల పాఠశాల బాలికలకు సంపూర్ణ అవగాహన కలిగించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలు మహిళల కోసం చేపట్టిన బేటీ బచావో బేటీ పఢావో వంటి కార్యక్రమాలు, అనీమియా నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, మహిళల శారీరక ఎదుగుదల కోసం తీసుకోవాల్సిన పౌష్టికాహారం వంటి వివిధ అంశాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. మహిళల వేధింపుల నివారణకు ఉన్న చట్టాలు, పోక్సో చట్టాలు, నిర్భయ యాక్ట్ ల పై ప్రచారం చేయాలని అన్నారు. పాఠశాలల్లోని బాలికలకు ఐఐటి, నీట్, న్యాయ శాస్త్రం, వంటి పోటీ పలు ఉన్నత స్థాయి పరీక్షలు, వారికి అందుబాటులో ఉన్న వివిధ రంగాలలోని కెరియర్ ఆప్షన్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రకాల స్కాలర్షిప్స్, ప్రతిభ పురస్కారాలు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సెక్రటరీ లీగల్ సర్వీసెస్ అథారిటీ/ సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్, డి.డబ్ల్యు.ఓ లక్ష్మీరాజం డి.ఎం.%జ%హెచ్.ఓ.వసంతరావు, పోలీస్ ,విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కులగణన సమగ్ర కుటుంబ సర్వే పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు



జహీరాబాద్ నవంబర్ 07 (తెలంగాణ పత్రిక రాయికోడ్ మండలం సింగితం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కులగణన కార్యక్రమంలో సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్న రాయికోడ్ మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బీసీ కుల గణన, సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలంతా అధికారులకు పూర్తి సమాచారము ఇచ్చిసహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలయ్య మొహమ్మ రఫిక్ మొగులయ్య వీరేశం తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు సర్వే కోసం వచ్చే అధికారులకు సహకరించాలి

- ఇంటి జాబితాలో నంబర్లు సరిగా వేయాలి
- జిల్లా కేంద్రంలోని షాపింగ్ మాల్స్ లో పార్కింగ్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అధికారులు,సిబ్బంది సమన్వయం చేసుకుంటూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని 31వ వార్డ్ కేడీఆర్ నగర్ లో పర్యటించిన కలెక్టర్, ఎన్యుమరేటర్లు సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్రమైన వివరాలతో ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను చేయాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. స్టిక్కర్లు,ఇళ్ల జాబితాలో నంబర్లు సరిగా వేయాలని చెప్పారు. అధికారులు,సిబ్బంది సమన్వయం చేసుకుంటూ సర్వే ప్రక్రియను కొనసాగించాలన్నారు.ప్రజలు కూడా సర్వే కోసం వచ్చే సిబ్బందికి సహకరించాలని చెప్పారు.షాపింగ్ మాల్స్ కు పార్కింగ్ తప్పనిసరి





జిల్లా కేంద్రంలోని షాపింగ్ మాల్స్ లో పార్కింగ్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఆ దిశగా మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మునిసిపల్ ట్రేడ్ లైసెన్స్ లు కూడా తనిఖీ చేయాలని లేని పక్షంలో నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు.తహసీల్దార్ రమేష్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మునిసిపల్ ఛైర్మన్ పుట్టపాకుల మహేష్,ఎన్యుమరేటర్లు,సర్వే సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకునీ కూతురు నిశ్చితార్థానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవంబర్ 07 (తెలంగాణ పత్రిక) చేగుంట అక్బర్ పేట-భూంపల్లి మండలం బేగంపేట గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడవెరుగు రమేష్ వాళ్ళ కూతురు మనిషా-రాజేందర్ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న మన దుబ్బాక ప్రియతమ నాయకుడు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అనంతల శ్రీనివాస్, దుబ్బాక మండల పార్టీ అధ్యక్షులు కొంగర రవి, మండల మహిళా అధ్యక్షురాలు సుమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.లి



## ధాన్యము కొనుగోలు అవగాహన సదస్సు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 7. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గురువారం రోజున వానాకాలం సీజన్ కి గాను వరి ధాన్యము కొనుగోలు విషయంలో, గూడూరు మండల వ్యాప్తంగా కొనుగోలు చేసే అన్ని పిపిసి సెంటర్ ల ఇన్చార్జిలకు, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లకు గూడూరు రైతు వేదికలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, వారికి కొనుగోలు చేసే క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, రైతులకు తగిన సదుపాయాలు చేయడం వంటి సూచనలు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మహబూబాబాద్ అజ్మీర శ్రీనివాస్ రావు, కొనుగోలు కేంద్రాల తీరును ఉద్దేశించి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ముందస్తుగా టార్పాలిన్ల ను అందుబాటులో ఉంచుకోవాలని, సెంటర్ లలో కనీస వసతులు ఏర్పాటు చేసుకోవాలని దిశ నిర్దేశం చేశారు. అలాగే రైతులకు 17% తేమశాతం మించకుండా, వరి కొనుగోలు కేంద్రానికి నాణ్యత ప్రమాణాలు పాటించి, ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్,



ఇన్చార్జి తహసిల్దార్ గోలి కోమల, ఐకెపి ఎపిఎం రామగిరి రవీందర్, ఏఈవోలు, సొసైటీ కార్యదర్శి, గిరిజన కోఆపరేటివ్ సెంటర్ లలో కొనుగోలు నిర్వహణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యాన్ని పోసి ప్రాణాలు తీయోద్దు...

**- సిద్దిపేట ఏసీపీ మధు**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక): రోడ్లపై ధాన్యాన్ని పోసి ప్రాణాలు తీయోద్దని.. ఇతరుల మరణానికి కారణం కావొద్దని సిద్ధిపేట ఏసీపీ మధు అన్నారు. గురువారం సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని రంగదాంపల్లి రోడ్డులో కొంతమంది రైతులు రోడ్డుపై దాన్యం ఆరపోసి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని సమాచారం అందిన వెంటనే సిద్దిపేట ఏసీపీ మధు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి సంబంధిత రైతులతో మాట్లాడి రోడ్డుపై దాన్యం పోయవద్దని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీపీ మధు మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుందని అన్నారు. బావి దగ్గర, ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం



కావొద్దన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు రోడ్లపై ధాన్యం పోయవద్దని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## వరి కొయ్యకాలు తగలపెట్టవద్దు...

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 07) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ప్రణీత, పంటల నమోదు పరిశీలనలో భాగంగా రైతులతో మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక ప్రమాదాలు సంభవించడమే కాకుండా ఆస్తి, ప్రాణ నష్టంతో పాటు పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని,వరి కొయ్యకాలకు నిప్పుపెడితే భూమి సారాన్ని కోల్పోవడంతో పాటు దిగుబడి తగ్గుతుందని అలాగే ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది, పొలాన్ని కలియ దున్నితేనే పంటకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు.గతంలో వరి పంటను కొడవళ్లతో మొదళ్ల దాకా కోసేవారు. అంతేకాకుండా పశువులు ఎక్కువగా ఉండటంతో గడ్డిని కుప్పలుకుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారు. అయితే ప్రస్తుతం సాగు విధానంలో అనేక మార్పులు రావడం, పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు.మిషన్‌తో హార్వెస్టింగ్ చేసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు కొంత గడ్డిని కోసి తీసుకొచ్చుకుని మిగిలిన దానిని అక్కడే వదిలేస్తున్నారు. దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలతో పాటు గడ్డిని కూడా కాలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల అధిక నష్టాలు వచ్చే అవకాశముందని, ఎట్టి పరిస్థితుల్లోనూ వరికొయ్యలను తగులబెట్టొద్దని రైతులను విజ్ఞప్తి చేశారు.వరికొయ్యలను (కొయ్యకాలు) కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. దిగుబడి పోతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి.పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, నెమళ్లు, తొండలు ఇలా అనేక జీవరాసులు





చనిపోయే ప్రమాదం ఉంది. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుంది. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల గాలి, నేల కలుషితమవుతుంది. పంటలకు మేలుచేసే మిత్ర పురుగులు మరణిస్తాయి. వరి కొయ్యలను పొలంలో కలియ దున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. దున్నే ముందు తప్పనిసరిగా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరికొయ్యలు, గడ్డి మొక్కలు తొందరగా కుళ్లిపోతాయి. మురిగిన కొయ్యలు ఎరువుగా మారడటంతో దిగుబడి పెరుగుతుంది. తద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించొచ్చని రైతులకు సూచించడం జరిగింది.

## పుట్టినరోజు సందర్భంగాకష్టాలో ఉన్న కార్యకర్తకు అండగా నిలిచినా టిఆర్ఎస్ పార్టీ నాయకుడు, గంథం నాగేశ్వరరావు

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ నవంబర్ 7( తెలంగాణ పత్రిక)రామాంతపూర్ డివిజన్,ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు పుట్టిన రొజు సందర్భముగా డివిజన్ కి సంబందిత ఒల్డ్ రామంతపూర్ శ్రీరామ్ కు రూ .10,000 /-,జంగయ్య తమ్ముడు విజయ్ కు రూ .10,000 /-, బాలాజీనగర్ స్వరూప కొడుకు కు రూ .20,000/-నేతాజీ నగర్ ప్రకాష్ కు రూ .10,000 /- కష్టాలో ఉన్న కార్యకర్తల ఇళ్లలకు వెళ్ళి ఆర్థిక సహయం అందించిమరొ సారితన దానగుణాన్నిచాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్న , బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి ,కొప్పు నర్సింగ్ రావు,సురంశంకర్,చాంద్ పాషా శ్రీకాంత్ గౌడ్ ,చంబు సాయి ఆలే రమేష్ ,మద్దురి శ్రీనివాస్, రవి, బాబురావు , రాజు , ఆపిల్ శ్రీనివాస్ , కిట్టు ,రవి ,అంజి యాదవ్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు



## సీఎం సహాయనిధి పేదలకు వరం

నర్సాపూర్ ఆర్ సి రిపోర్టర్ నవంబర్ 07 తెలంగాణ పత్రిక శివంపేట మండలం గంగాయి పల్లి గ్రామానికి చెందిన పీ. మల్లమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురికావడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముఖ్య మంత్రి సహాయనిదికి దరఖాస్తు చేసుకోగా వారికి ప్రభుత్వం మంజూరు చేశారు. మంజూరైన రూ. 55,500 యాభై ఐదు వేల ఐదు వందల రూపాయల చెక్కును నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి లబ్ధిదారులకు చెక్కును అందజేశారు..ఈ కార్యక్రమంలో బారాసా సీనియర్ నాయకులు చంద్రా గౌడ్, మన్సూర్, గూడూరు యాథా గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ లు ఏనుగు అశోక్ రెడ్డి, చంద్రకలశ్రీశైళం యాదవ్ , గోవర్ధన్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, లాయాక్ షేక్ , సిలివేరు వీరేశం,అంజిరెడ్డి , రాకేష్ రెడ్డి , సాత్విక్ గౌడ్ ,సమీర్ తదితరులు పాల్గొన్నారు



## ఎన్నికల ప్రచారంలో గ్రామ బొడ్రాయి సాక్షిగా ఇచ్చిన హామీనీ నెరవేర్చి చూపించాం

**-ప్రభుత్వ విప్ అడ్లూరి**

తెలంగాణ పత్రిక (వెల్గటూర్) నవంబర్ 7:వెల్గటూర్ మండలంలోని చెగ్యాం ముంపు బాధితులకు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన 18 కోట్ల రూపాయల నష్టపరిహారానికి సంబంధించిన చెక్కులను గురువారం రోజున చేగ్యాం గ్రామంలోని స్థానిక రైతు వేదిక వద్ద లబ్దిదారులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎంపి వంశి తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు సంబంధించి మిగిలిన 63 మంది లబ్దిదారుల నష్ట పరిహారానికి చెందిన చెక్కులను ఎంపి వంశి తో కలిసి పంపిణీ చేసినందుకు చాలా సంతోషంగా ఉందని,ఇట్టి ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద తమ తాతల కాలం నుండి వస్తున్న భూములను ఈ ప్రాంత ప్రజలు కోల్పోవడం జరిగిందని,వారికి సంబంధించిన పరిహారం అందించే విషయంలో గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ నాయకులు ఎన్నడూ పట్టించుకోలేదని,చెగ్యం గ్రామాన్ని ముంపు ప్రాంతంగా ప్రకటించడంలో పెద్దలు కీ.శే కాక వెంకట స్వామి గారి పాత్ర ఎంతో ఉందని,ఎంపిగా ఇట్టి ప్రాంత విషయం పైన మంత్రి శ్రీధర్ దృష్టికి,ముఖ్యమంత్రి దృష్టికి పలు మార్లు తీసుకెళ్లడం జరిగిందని,తాను ఎన్నికల సమయంలో గ్రామ బొడ్రాయి సాక్షిగా



దశల వారీగా బాధితులకు పరిహారం ఇప్పిస్తాం.ఇచ్చిన హామీ మేరకు ఈ రోజు లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని,ఇంకా ఎవరికైనా అర్హత ఉండి పరిహారం అందని వారి ఉంటే వారికి కూడా పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా %=ఌా% మధుసూదన్, తహసీల్దార్ శేఖర్, నాయబ్ %ాణజ% అధికారులు సంతోష్ రెడ్డి, భాస్కర్, శంకర్ మండల అధికారులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ నుంచి రోషన్ లాల్ బోరా సస్పెన్షన్..

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 07 నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని కంఠేశ్వర్ మండల బీజేపీ అధ్యక్షులు రోషన్ లాల్ బోరాను భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి 'సస్పెండ్' చేసినట్లు జిల్లా పార్టీ అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి ఒక ప్రకటనలో తెలిపారు.బీజేపీ పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘించి, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించినందుకు సస్పెండ్ చేశామని తెలిపారు.ఈ సస్పెన్షన్ తక్షణమే అమల్లోకి వస్తుందని కూడా ప్రకటనలో పేర్కొన్నారు.



## డ్వాక్రా మహిళలను మోసం చేసిన బొప్పిడి అనుసూజ రెడ్డి పై చర్య తీసుకోవాలని పీడీక్ వినతి

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 07 నిజామాబాద్ నగరంలోని గాజులపేట్ ప్రాంతానికి చెందినబొప్పిడి అన్సుజరెడ్డి సిపిఎం పార్టీ మహిళా సంఘానికి చెందిన నాయకురాలిగా చలామణి అవుతూ 16 డ్వాక్రా గ్రూపులను,200 మంది డ్వాక్రా మహిళలను మోసం చేసిన ఘటనపై విచారణచేపట్టాలని నవయుగబాట సమైక్య ఆధ్వర్యంలోమెప్మా పీడీ రాజేందర్ కు వినతి పత్రం గురువారంఅందజేశారు. ఈ సందర్భంగా సమైక్య అధ్యక్షురాలుఅంతని విజయం మాట్లాడుతూ అమాయకులైన మహిళల పేరుతో బ్యాంకులో లోను తీసుకొని సగం డబ్బు వాళ్లకు ఇచ్చి సగం డబ్బు తన వద్ద ఉంచుకుందని తెలిపారు. తిరిగి మొత్తం డబ్బులు వడ్డీతో చెల్లించాలని అనేక మందిని మోసంచేస్తుందని అన్నారు. 16 స్వయం సహాయకసంఘాలను మెప్మా కు సంబంధం లేకుండా 10సంవత్సరాలుగా కొనసాగిస్తున్న అధికారులుచూసి చూడనట్టుగా వ్యవహరించారని అన్నారు.ఎదిరించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తాననిబెదిరింపులకు గురిచేస్తూ వడ్డీ వ్యాపారాలను కొనసాగిస్తుందని తలిపారు.లైసెన్సు లేకుండాచిట్టీలు నిర్వహిస్తూ చక్రవడ్డీలను వసూలుచేస్తుందని,మహిళలకు చెల్లించాల్సిన



పొదుపుడబ్బులను కూడా తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకొని ఏ ఒక్కరికి డబ్బులు ఇవ్వలేదనిఅన్నారు. ఈ ఘటనపై సమగ్రమైన విచారణ చేపట్టిడ్వాక్రా మహిళలను మోసం చేస్తున్న బొప్పిడిఅనుసూజరెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి, రమాబాయి, సవిత, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నార్త్ రూరల్ సీఐ...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 07 నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐగా బుక్కా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన సతీష్ కుమార్ బదిలీ కాగా ఆయన స్థానంలో పోలీస్ కంట్రోల్ రూమ్లో పనిచేస్తున్న శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సీఐని పలువురు అభినందించారు. అనంతరం ఆయన ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.



## నిజామాబాద్ నగరంలో అర్ధరాత్రి పాన్‌షాప్ తెరిచిన వ్యక్తికి జైలు

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 07 అర్ధరాత్రి వరకు పాన్‌షాప్ తెరిచి ఉంచిన వ్యక్తికి సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ జైలు శిక్ష విధించారు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని జిల్లా జనరల్ ఆస్పత్రి పక్కన రిజ్వాన్ అనే వ్యక్తి పాన్‌షాప్‌ను అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచుతున్నాడు. దీంతో అతడికి అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చగా ఆ వ్యక్తికి సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ అహ్మద్ మొయినుద్దీన్ ఒకరోజు జైలుశిక్ష విధించారు.



# బీరు సీసాలో కప్ప దర్శనం....



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 07 కాస్తంత సేద తీరేందుకు చల్లగా బీరు తాగుదామని వైన్ షాపునకు వెళ్లిన ఓ వ్యక్తికి కరెంట్ షాక్ తగిలినంత పనైంది. బీరు సీసాలో కప్ప దర్శనమివ్వడంతో సదరు మందు ప్రియుడు ఖంగుతిన్నాడు. ఈ ఘటన డొంకేశ్వర్ మండల కేంద్రంలోని ఓ వైన్ షాపులో చోటు చేసుకుంది. ఓ వ్యక్తి బీరు కొనుగోలు చేసి తీసుకెళ్లామనుకునే.. లోపు సీసాలో కప్ప కనిపించడంతో వైన్ షాపు నిర్వాహకుడిని నిలదీశాడు. వారిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని బాధితుడు వైన్స్ షాపు నిర్వాహకుడిని హెచ్చరించాడు. ఈ విషయం క్షణాల్లో వైరల్ కాగా మందు ప్రియులు బీరు తాగేందుకు భయపడుతున్నారు. ఇంత నిర్లక్ష్యమా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# బ్యాంకు ఎదుట అర్ధనగ్నంగా నిరసన...



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 07 నిజామాబాద్ నగరంలోని కెనరా బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ ఎదుటఓ బాధితుడు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసనకుదిగాడు. వినాయక్ నగర్ కు చెందిన జనార్ధన్ అనేవ్యక్తి కెనరా బ్యాంకులో తన వ్యక్తిగత అవసరాలనిమిత్తం లోన్ తీసుకున్నాడు. తాను తీసుకున్న లోన్కి సంబంధించిన రిటర్న్ పేమెంట్స్ కూడా క్రమంతప్పకుండా నందిపేట్ కు చెందిన నవీన్ అనేఏజెంట్ ద్వారా చెల్లించారు. అయినప్పటికీ తనసిబిల్ స్కోర్ పడిపోవడాన్ని గమనించిన బాధితుడు జనార్ధన్ బ్యాంకుకు వెళ్లి ఆరా తీశారు. వ్యక్తిగత లోన్ కు సంబంధించిన బాకీ పెండింగ్ లో ఉందని, లోన్ డబ్బులు సకాలంలో చెల్లించని కారణంగా సిబిల్ స్కోరు పడిపోయిందని బ్యాంకు అధికారులు తెలిపారు. కొత్తగా లోన్ ఇవ్వడం కుదరదని బ్యాంకు అధికారులు చెప్పడంతో ఏజెంట్ నవీన్ ను జనార్ధన్ నిలదీశారు. లోన్ కు సంబంధించి ఇదివరకు చెల్లించిన డబ్బుల విషయమై నిలదీశారు. తాను చెల్లించిన లోన్ డబ్బుల విషయంపై సమాధానం చెప్పకపోగా, తననే బెదిరిస్తున్నాడని బాధితుడు వాపోయారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేశారు. డబ్బులు తిరిగి చెల్లిస్తానని పోలీసుల సమక్షంలో ఏజెంట్ నవీన్ ఒప్పందం రాసి ఇచ్చాడని, అయినా ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడని బాధితుడు వాపోయారు. ఏజెంట్ విషయంలో విచారించి చర్యలు తీసుకుంటామని బ్యాంక్ అధికారులు చెపుతున్నారు.

# అమెరికన్ లేజర్ కంటి దవఖాన వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



తెలంగాణ పత్రిక నవంబర్ (07) వట్టిపల్లి సంగారెడ్డి:- వట్టి పల్లి మండలం లోని వ్యశాసయ మార్కెట్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు డాక్టర్. యం.రమేష్ చంద్ర. యం.ఎస్. (ఆప్టెల్)సి.ఈ.ఓ. మరియు సెంటర్ హెడ్. జి. రాజాగౌడ్ నిర్వహించారు ఈ కార్యక్రమం లో పట్లోల్ల వినయ్ గౌడ్. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి. మండల అధ్యక్షులు రమేష్ జోషి యూత్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్రావు (%చీూఖ×%) నాయకులు ఖాజా. బాల్గి ఇస్మాయిల్ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి మున్నూరు కాపు కిషన్ మిగతా మండల కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహా ప్రారంభించారు డాక్టర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ ఈ ఉచిత కంటి పరీక్ష కేంద్రానికి సుమారుగా 300 మంది వరకు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారని సెంటర్ హెడ్ రాజా గౌడ్ చెప్పుకోచ్చారు

# 108 అంబులెన్స్‌లో ఉద్యోగ అవకాశాలు



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 07 ఈఏంఎస్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ 108 అంబులెన్సు సర్వీసుల్లో అర్హులైన వారికోసం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లోని 7 వ అంతస్తులో 8 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు సంస్థ ప్రోగ్రాంమేనేజర్ గాధం మధుకుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీకాంత్ తెలిపారు. ఈఎంటి ఉద్యోగం కోసం బీఎస్సీ (బీజడ్సీ), ఎంఎల్ టీ, డీఎంఎల్ టీ, బీఎస్సీ (నర్సింగ్), ఎఎన్ఎం, జీఎన్ఎం చేసిన అభ్యర్థులు అర్హులు, పూర్తి వివరాలకు 9100799161,8074652252 నెంబర్ లను సంప్రదించాలని తెలిపారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అభ్యర్థులు ఒరిజినల్, జిరాక్స్ ధ్రువపత్రాలతో రావాలనిసూచించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగారక్తదాన శిబిరం ఏర్పాటు తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 7 ( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా పీర్జాదిగూడ,బోడుప్పల్ జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ఆవరణంలో నిర్వహించబోయే మెగా రక్తదాన శిబిరం ఏర్పాట్లను పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ సీతారామ చంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు...



రాయికల్ నవంబర్ 7 (తెలంగాణ ప్రతిక): రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో గురువారం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా వేద పండితులు చెరుకు రాజేశ్వర శర్మ పర్యవేక్షణలో ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకాలు గావించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు రాంగోపాల్ ఆచార్యులు, జగన్నాథ ఆచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రోచరణల మధ్య మేల తాళాల నడుమ అంకురార్పణ, యాగశాల ప్రవేశం,నవగ్రహ స్థాపన,కలశ కుండ స్థాపన చేసి,యజ్ఞ హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోలరాజు,మాజీ సర్పంచ్ వాసరి రవి,ఉపసర్పంచ్ జకిలేటి హరీష్ రావు, మాజీ ఎంపీటీసీ మోహన్ ఆలయ కమిటీ సభ్యులు భోయిని నరేందర్,యిద్దం గంగారెడ్డి, అంబల్ల జీవన్ రెడ్డి,అనుపురం సత్యం గౌడ్,చల్ల రాజేందర్ రెడ్డి, అయిండ్లని గంగారెడ్డి,లింబయ్య, గ్రామ యువకులు,నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచండి

## - వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం శాయంపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. శాయంపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, పరకాల ఏసీపీ కిశోర్, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ రావు, ఎస్. ఐ ప్రమోద్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నాచారం లో ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి ఆకస్మిక పర్యటన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 7( తెలంగాణ పత్రిక ) నాచారం డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకస్మికంగా పర్యటించారు. డ్రైనేజీ వ్యవస్థ గురించి కార్పొరేటర్ అడగగా వెంటనే పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన సూచించారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.రాష్ట్రం లోనే ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ డీజీమ్ సతీష్ ,అధికారులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం

## -ఎంపీ డా.కడియం కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 7 (తెలంగాణ పత్రిక) భూములు కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించి రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్ ను సందర్శించిన ఎంపీ డా.కడియం కావ్య ఖిలా వరంగల్ మండలంలోని మామునూరు ఎయిర్ పోర్ట్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు ,అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్, కె.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలసి సందర్శించారు. ఖిలా వరంగల్ మండలం నక్కలపల్లి గుంటూరుపల్లి, గాడిపల్లి పరిధిలో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం, భూసేకరణ లో భాగంగా భూములు కోల్పోయే రైతులతో ఏర్పటు చేసిన సమావేశంలో ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. మామునూర్ ఎయిర్ పోర్ట్ కు పునర్వైభవం తీసుకు రావడం కోసం, ఎయిర్ పోర్ట్ ని తిరిగి ప్రారంభించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం సమాయత్తమైనట్లుగా ఎంపీ వ్యాఖ్యానించారు. జిఎంఆర్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ వరంగల్ విమానాశ్రయం నిర్మాణానికి అంగీకరించిందని పేర్కొన్నారు. భూసేకరణం అనంతరం పనులు వేగవంతమవుతాయాని స్పష్టం చేశారు. రైతుల విజ్ఞప్తులను పరిశీలించి అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పరిశీలించిన జడ్పీ సీఈవో



తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 7. కోటగిరి మండలంలోని కొత్తపల్లి క్యాంప్ లో సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఇండ్లను జిల్లా పరిషత్ సీఈఓ బి. ఉష పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను గ్రామ ప్రజలు సహకరించాలన్నారు. ఇంటి యజమానులతో ఆమె మాట్లాడుతూ...సర్వే చేస్తున్న అధికారులకు పూర్తి సమాచారం ఇస్తూ సహకరించాలన్నారు. జెడ్పి సీఈఓతో పాటు తహసిల్దార్ గంగాధర్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఇరిగేషన్ ఏఈ సత్యనారాయణ ఎంపీఓ చందర్ గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న సిబ్బంది తదితరులు ఉన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన డీఈఓ రవీందర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి 8 మహబూబ్నగర్ జిల్లా. డీఈవో రవీందర్ 50వేల రూపాయలు లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీకి పట్టుబడ్డ ఘటన నిన్న గురువారం మహబూబ్నగర్ జిల్లా డీఈవో ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. జిల్లాలో ఒక ఉపాధ్యాయుడికి దక్కవలసిన సీనియార్టీ రాకపోవడంతో తనకు న్యాయం చేయాలని పలుమార్లు డీఈవో రవీందర్ ను కలిసి తన ఆవేదన వ్యక్తం చేశారు. 50వేల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో ఆ ఉపాధ్యాయుడు ఏసీబీ డీఎస్పి కృష్ణ గౌడ్ కు సమాచారం ఇచ్చారు. పథకం ప్రకారం గురువారం ఉదయం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనిలో ఉన్న డివో రవీందర్ వెళ్లి 50 వేల రూపాయలు ఇచ్చే సమయంలో ఏసీబీ అధికారులు డీఎస్పి కృష్ణ గౌడ్ బృందం డీఈఓ ను అదుపులోనికి అనంతరం 50వేల రూపాయలు స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు. అయితే డిఇఓ రవీందర్ ఏసీబీకి చిక్కడం ప్రజల్లో చర్చనీయాంశమైంది. పదోన్నతుల సందర్భంగా ఒక ఉపాధ్యాయురాలికి మిత్రులారా దక్కవలసిన ప్రమోషన్ మరో ఉపాధ్యాయులకు దక్కిందని సమాచారం. దీంతో ఏం రిజర్వేషన్ వండి తనకన్నా జూనియర్ కి ప్రమోషన్ ఎలా వచ్చిందని విషయాన్ని తీసుకెళ్లారు. దానికి డిఇఓ రవీందర్ లేని సమాధానం చెప్పి ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోమని చెప్పగా ఆమె కోర్టు నుంచి అనుమతులు తెచ్చుకోవడంతో ఆమెను కూడా కొంత లంచం డిమాండ్ చేయడంతో కొంత లంచం పిచ్చి ప్రమోషన్ పొందినట్లు సమాచారం.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో శనివారం ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 7 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ మినీ శిల్పారామం లో 9 వ తేదీ శనివారం రోజున సాయంత్రం 5:30 గంటలకు నటరాజ నృత్యాలయ వారిచే నీరాజనం కార్యక్రమం ఉంటుందని అలాగే లాస్యజ్ఞ కూచిపూడి స్కూల్ వారి వార్షికోత్సవంలో భాగంగా నాట్యరచన కార్యక్రమాన్ని ఈ నెల 10 ఆదివారం రోజున సాయంత్రం ఐదున్నర గంటలకు ఏర్పాటు చేశారని తెలిపారు,

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పెద్ద ఎత్తున భక్తుల ప్రత్యేక పూజలు

**- సుధీర ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులు...**

**- ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని పిలుపు...**

చిగురుమామిడి,నవంబర్07 (తెలంగాణ పత్రిక):కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా వెలిగొందుతున్నటువంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభు పామ్ బండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం గురువారం భక్తులతో కిటకిటలాడింది.శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా అత్యంత వైభవపేతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని,భక్తులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు



అందించాలని కోరారు.ఆలయ నిర్మాణం పనులు 80శాతం



పూర్తయ్యాయని స్వామివారి భక్తులు సహకరిస్తే త్వరలోనే విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని చెప్పారు.మరో కొండగట్టుగా దినదిన అభివృద్ధి చెందుతున్న పామ్ బండ శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం అయి జన్మధాన్యం చేసుకోవాలన్నారు.ఈ పూజ కార్యక్రమంలో కరీంనగర్,సిద్ధిపేట,హుస్నాబాద్, హైదరాబాద్, మానకొండూర్, వరంగల్, పెద్దపల్లి సుధీర ప్రాంతాల నుండి భక్తులు షష్టి పూజలో పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్లో కులగణన, ఇంటింటికి కుటుంబ సర్వే లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 7 ( తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన సర్వే ను గురువారం ఉదయం ఉప్పల్ నియోజకవర్గం లో ఉప్పల్ భరత్ నగర్ లో డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు తో కలిసి ఘనంగా ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి బజార్ జగన్నాథ్ గౌడ్,లింగంపల్లి రామకృష్ణ,ఆకారపు అరుణ్,దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,లూకాస్,అలుగుల అనీల్ కుమార్,అల్వాలా భాస్కర్, విట్టల్ నాయక్ ,నవీన్ యాదవ్ పాలడుగు లక్ష్మణ్ ,బాబు రావు , పుష్పలత,జమీలా బేగం,కవిత ,రేణుక కిషోర్ భాను,బాకారం అరుణ్ సాయి ,చోటు ,సుమిత్ పాల్గొన్నారు



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల జిల్లా నవంబర్ 7(తెలంగాణ ప్రతిక): ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో గోధూర్ గ్రామంలో ఫ్యాక్స్ సెంటర్ మరియు మెట్ పల్లి మండలంలోని ఆత్మా నగర్ గ్రామంలో ఐకెపి సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని కలెక్టర్ పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుంది అని తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని. తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చెయ్యాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో , మెట్ పల్లి ఆర్డిఓ శ్రీనివాస్ , జిల్లా పౌర సర ఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్



పౌర సరఫరాల అధికారి జితేందర్, డిఆర్డిఓ రఘు వరణ్, తహసిల్దార్ లు, ఎంపిడివోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా ప్రీమియర్ లీగ్ ప్రారంభం

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 07 ఆర్మూర్ పట్టణంలో నీ నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ ప్రారంభించామని పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి తెలిపారు. ఈ ప్రీమియర్ లీగ్ లో భాగంగా విద్యార్థులందరికి రకరకాల క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల జిఎం గోపాలరెడ్డి,ఎంఈఓ రాజ గంగారాం,ఏజిఎం శివాజీ పాల్గొని, నారాయణ విద్యాసంస్థలు చదువులోనే కాదు అన్ని రంగాలలో ముందుంటాయని తెలిపారు. విద్యార్థుల శారీరక ఎదుగుదలకు క్రీడలు అవసరమని తెలిపారు. ఈ ఆటలలో పాఠశాల ఆర్డినేటర్స్.నరేష్ సార్, ఆజిమ,కల్పన,పాఠశాల డీన్ సందీప్,శైలజ,స్రవంతి, పాఠశాల ఏవో నవీన్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రమాదాలు జరుగు స్థలం నెమ్మదిగా వెళ్ళండి బోర్డు ఏర్పాటు

పాలకుర్తి(నవంబర్07 తెలంగాణ పత్రిక):పాలకుర్తి నుండి తొర్రూర్ కు వెళ్లే దారిలో వావిలాల మూల మలుపు వద్ద యాక్సిడెంట్ జరిగే ప్రదేశంలో వాహనాలు నెమ్మదిగా వెళ్లే విధంగా స్టాపర్స్ను ఏర్పాటు చేసి, ప్రమాదాలు జరుగు స్థలం నెమ్మదిగా వెళ్ళుము యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా అని ఫ్లెక్సీ ని కట్టించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాలకుర్తి ఎస్సై పవన్ కుమార్ , కానిస్టేబుల్ రాజ్ కుమార్ పాల్గొన్నారు



# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు టీజీఎంఆర్ఎస్ విద్యార్థి ఎంపి

తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 7. కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలకు చెందిన ఎం. రాహుల్ అనే విద్యార్థి ఎస్.జి.ఎఫ్. అండర్ 17 రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అబ్దుల్ ఖలిక్ తెలిపారు ఈనెల 15 నుండి 17వ తేదీల్లో వికారాబాద్ జిల్లాలోని తాండూర్ మండలంలో జరిగే పోటీలో పాల్గొంటున్నాడని పాఠశాల పీఈటి పత్తి సాయికుమార్ తెలిపారు. ఈ విద్యార్థికి డిప్యూటీ వార్డెన్ ఆయాజ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# సర్వేలో దేశానికే ఐకాన్‌గా తెలంగాణ

**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే దేశానికే ఐకాన్ గా నిలుస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం కాజీపేట చౌరస్తా కూడలి వద్ద సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే పై ఎన్యుమరేటర్ల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. సర్వే చేపడుతుండగా ప్రజలందరూ సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. సర్వే తో భవిష్యత్తులో ప్రజలకు ఎన్నో లాభాలు కలుగుతాయన్నారు. రాజకీయంగా ఆర్థికంగా.. ఇలా ఎన్నో విధాలుగా ఈ సర్వే దోహదపడుతుందన్నారు. మూడు రోజులపాటు ప్రతి ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేటర్లు స్టిక్కర్లను వేస్తారని పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో ఎక్కడ కూడా విస్మరించకుండా సమగ్ర వివరాల కోసం ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వస్తారన్నారు. ఏ కుటుంబమైన ఎక్కడికైనా వెళ్లిన కూడా తిరిగి వచ్చి సర్వే వివరాలను నమోదు చేయించు కోవాల న్నారు. సర్వే పైన ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. వారం రోజులుగా సర్వేపై విస్తృత ప్రచారాన్ని అధికార యంత్రాంగం నిర్వహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ను రాష్ట్రంలో నిర్వహించేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తో దేశంలోనే రాష్ట్రం ఐకాన్ గా ఉండాలని ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టారని అన్నారు. ఈ సర్వే గురించి తన చుట్టు పక్కల వారికి తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక ఆర్థిక సర్వే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం లో చేపట్టిన ఈ సర్వే దేశానికి దిక్సూచిగా మారబోతుందన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విధంగా సర్వే నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి కుటుంబం సర్వేలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో సగం గ్రామీణ ప్రాంతం తో పాటు మరో సగ భాగం పట్టణ ప్రాంతంగా మిళితమై ఉందని పేర్కొన్నారు. సర్వే చేపట్టేందుకు జిడబ్ల్యూఎంసి పరిధిలో 800 వరకు ఎన్యూమరేషన్ బ్లాకులు గా గుర్తించామని అన్నారు. ఎన్యుమరేషన్ బ్లాకు ల ప్రకారం ప్రభుత్వ ఉపాధ్యాయుల



తో పాటు ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లను ఎన్యుమరేటర్లుగా నియమించడం జరిగిందన్నారు. ఎన్యుమరేటర్లు సర్వే చేస్తుండగా పర్యవేక్షించేందుకు సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. సర్వే అనేది రెండు భాగాలుగా జరుగుతుందన్నారు. మొదటి దశలో మూడు రోజులపాటు ప్రతి ఇంటికి స్టిక్కర్ ను అతికించడం జరుగుతుందన్నారు. ఇంటింటికి స్టిక్కర్లు అతికించిన అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబం యొక్క సమగ్ర వివరాలను ఎన్యుమరేటర్లు నమోదు చేస్తారని చెప్పారు . ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి ఇంటికి స్టిక్కర్ను తప్పనిసరిగా అంటిస్తారని, వచ్చేవారం సర్వే కోసం ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్ కు సరైన వివరాలను ఆయా కుటుంబాల వారు తెలియజేయాలన్నారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, పాస్ బుక్ లు ఉన్నట్లయితే సర్వే కు సంబంధించిన సమాచారాన్ని ఎన్యుమరేటర్ కు ఇవ్వడానికి సులువుగా ఉంటుందన్నారు. సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. సర్వేలో సరైన వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో సామాజిక ఆర్థిక సర్వే కు ప్రజలు సహకరించాలన్నారు. కాజీపేట వాటర్ ట్యాంక్ సమీపంలో సామాజిక ఆర్థిక సర్వే స్టిక్కర్లను ఎన్యూమరేటర్లు ఇంటింటికి అతికిస్తుండగా ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, కాజీపేట తహసిల్దార్ బావ్ సింగ్, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# అమ్మ చారిటబుల్ ట్రస్టు సేవలు ఎనలేనివి

పాలకుర్తి నవంబర్07 (తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి చెందిన రెడ్డిమల్ల శారద, నరేష్ లు అనారోగ్యంతో మరణించగా వారి పిల్లలు వర్షిత్, శ్రీవల్లినిలి పరామర్శించి ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పి బియ్యం,కూరగాయలు,నిత్యావసరాలను ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ లు అందించడంజరిగింది.కార్యక్రమానికి తోడ్పాటు అందించిన పరివేద శ్రీజకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి ఒగ్గె కుమారస్వామి,కోల లక్ష్మణ్, వీరగాని అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్ బంకుకు వచ్చే వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి

**- ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్**

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 07తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో పాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంకు నిర్వహణపై పాక్స్ చైర్మన్ బండి దేవదాస్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకుకు వచ్చే వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు సరిగా ఉన్నాయా లేవా అని ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకులు అన్ని సౌకర్యాలు అందిస్తూ వినియోదారులకు అందుబాటులో ఉండాలని బంకు నిర్వహణపై ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి



తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# టిడిపి కరీంనగర్ పార్లమెంట్ ఆడ్ హాక్ కమిటీ సభ్యుడుగా గుర్రం నర్సయ్య గౌడ్



కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 07 (తెలంగాణ పత్రిక).తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు (2024-2026) కొరకు గాను కరీంనగర్ పార్లమెంట్ ఆడ్ హాక్ కమిటీలో చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల గ్రామానికి చెందిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు గుర్రం నర్సయ్య గౌడ్ ను పార్లమెంట్ ఆడ్ హాక్ కమిటీ సభ్యునిగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా గుర్రం నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ అడ్ హాక్ కమిటీలో తనని నియమించినందుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. తనకి ఇచ్చిన బాధ్యతని సరిగా నిర్వర్తించి నియోజకవర్గంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేపించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని గుర్రం నర్సయ్య గౌడ్ అన్నారు.

# పిన్నింటి రత్నంకు ఆర్థిక సహాయం అందజేసిన ఐనాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొమురవెల్లి, నవంబర్ 07, (తెలంగాణ పత్రిక): అయినాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కవిగాయకుడు పిన్నింటి రత్నం రచనలో రెండు పాటలను రాష్ట్ర ప్రభుత్వం బాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ప్రజా పాలన పుస్తక సంకలనంలో చోటు దక్కినందుకు అయినాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం గురువారం ఇంటికి వచ్చి అభినందనలు తెలిపి ఆర్థిక సహాయం బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కవులు కళాకారుల పాత్ర మరువలేనిదని పాటల ద్వారా ప్రజలను ఎంతో చైతన్యం చేశారని కొనియాడారు. ఇటీవల గద్దర్ అవార్డు ప్రజాపాలన పాటల పుస్తకంలో ప్రముఖ రచయితలతో పాటు రత్నమన్న రాసిన పాటలు ఉండడంతో మా ఊరికి ఎంతో గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి అవార్డులు పురస్కారాలు ఎన్నో అందుకోవాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజా చైతన్య పాటలు ఎన్నో రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం బాలయ్య, కొమురవెల్లి మండల ఉపాధ్యక్షులు కాయిత శ్రీనాథ్ రెడ్డి, దండు నర్సింహులు, ఎర్పుల కృష్ణ, సున్నం కనకయ్య, పాశం యాదగిరి, కాగిత ఆగంరెడ్డి, మల్లం శ్రీనివాస్, అక్కం మల్లయ్య, కొమ్ము రాములు, ఏర్పుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డులో పర్యటించిన్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఘట్కేసర్ నవంబర్ 7 ( తెలంగాణ పత్రిక) ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో పర్యటించిన ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీ 16వ వార్డులో పర్యటిస్తు వార్డు ప్రజలకు ప్రయివేట్ చెత్త సేకరణ వాహనాన్ని ఏర్పాటు చేశామని కావున ప్రతి ఒక్క రు తడి చెత్త-పొడి చేత వేరు చేసి చెత్త సేకరణ వాహనానికి అందించాలని, అదేవిధంగా చెత్త సేకరణ వాహనానికి ఏ ఒక్కరు కూడా డబ్బులు ఇవ్వకూడదని, చెత్త సేకరణ వాహననికి వార్డు ప్రజల తరపున వాహనానికి అయ్యే ఖర్చు తాము సొంతంగా ఇస్తామని తెలిపారు... మున్సిపాలిటీ ప్రజలు ప్రతి ఒక్కరు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని మన ఇంటి ముందుకి వస్తున్న చెత్త సేకరణ వాహనాలకు అందించాలని, చెత్త సేకరణ వాహనం రాని వారు, సంబంధత కౌన్సిలర్ కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. అదేవిధంగా వార్డులో ఉన్న బస్తి దవాఖాన లో సందర్శించి షుగర్ టెస్ట్ కి కావాల్సిన పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందని కావున రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారికి ఏదైనా సుస్థి చేస్తే వారికి ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లే స్తోమత ఉండదని వారి కోరారు మంచి వైద్య అధికారులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించి వారికి మెరుగైన వైద్యం అందించాలని సంకల్పంతో బస్తి దవాఖాన ఏర్పాటు చేశామని అర్హులైన ప్రతి ఒక్కరు ఉచితం వైద్యం పొందాలని, అనంతరం ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించలని కోరారు..ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు షాషా ,లల సెట్ , లక్ష్మీ , కెస్కార్ , విజయ్ తదితరులు పాల్గొన్నారు

# చేర్యాల రెవెన్యూ డివిజన్ గా ప్రకటించేంత వరకు ప్రభుత్వంపై ఉద్యమం తప్పదు

**- ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మైసగల్ల రాహుల్, తాడూరి భరత్ డిమాండ్**




చేర్యాల, నవంబర్ 07, (తెలంగాణ పత్రిక):భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేర్యాల ను రెవెన్యూ డివిజన్ ను రాష్ట ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మైసగల్లా రాహుల్ తాడూరి భరత్ లు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు నిర్వహించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించకోకుండా ప్రభుత్వమే కోల్పోయిందన్నారు. ఇప్పుడు అధికారంలో వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల హామీలలో భాగంగా అప్పుడు మఖ్యమంత్రి జనగామ సభలో చేర్యాలను అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో రెవెన్యూ డివిజన్ గా చేస్తామని హామీ ఇచ్చారు. 11 నెలలైనా ప్రకటించకపోవడం సరికాదని వారు అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. మొన్న ప్రభుత్వం ఏటూరునగర్ ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించిందని, ఈ ప్రాంత నాయకులు చేర్యాల ను రెవెన్యూ డివిజన్ గా చేయడంలో చిత్తశుద్ధి లేదా అని గత తొమ్మిది సంవత్సరాలుగా చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని జేఏసీగా ఏర్పడి అనేకమైనటువంటి పోరాటాలు నిర్వహించి ఇప్పుడు ఉన్నటువంటి కొందరు నాయకులు వారి వ్యక్తిగత స్వార్థ కోసం కాంగ్రెస్ లో ఉంటూ జేఏసీ పేరిట పబ్బం గడుపుతున్నారని అధికారంలో ఉండి ప్రభుత్వంపై ఏరకమైన పోరాటాలు నిర్వహిస్తారని రోడ్లపై ధర్నాలకు రాస్తారోకోలకు వస్తారా అని ప్రశ్నించారు. అధికార పార్టీలో ఉండి మంత్రుల దగ్గరకు పోయి బ్రతిలాడుతారా లేక పోరాటం చేస్తారా వాళ్ళకే వదిలేస్తున్నామని ఇప్పటికైనా చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థులను ఐక్యం చేసి ఎస్ఎఫ్ఐగా దశల వారీ పోరాటాలునిర్వహిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ నాయకులు సంజయ్, అఖిల్ , నరేష్, రాజు, విక్రమ్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి...

**- విధులకు వెళ్తున్న క్రమంలో కోతి అడ్డురావడంతో రోడ్డు ప్రమాదం జరిగింది.**
**- అక్కడికక్కడే ప్రాణాలు విడిచిన ఉపాధ్యాయుడు ధర్మారెడ్డి**

చేర్యాల, నవంబర్ 07, (తెలంగాణ పత్రిక):రోజు మాదిరిగా విధులకు వెళ్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు కోతి అడ్డురావడంతో ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయాడు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన పర్వటకం ధర్మారెడ్డి ఇదే మండలంలోని చుంచనకోట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. గురువారం ఉదయం ఇంటి నుంచి విధులు నిర్వహించేందుకు హెల్మెట్ ధరించి స్కూటీపై బయలుదేరాడు. చుంచనకోట శివారులో బండపల్లి క్రాసింగ్ వద్ద తన స్కూటికి కోతి అడ్డంగా వచ్చింది. కోతిని తప్పించబోయినప్పటికి కోతి స్కూటి మధ్యలో ఇరుక్కు పోవడంతో ఉపాధ్యాయుడు కిందపడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న తోటి ఉపాధ్యాయులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. స్థానికుల కథనం ప్రకారం వేచరేని గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు ధర్మారెడ్డి విధి నిర్వహణలో భాగంగా స్కూటీపై చుంచనకోట వైపు వెళ్తుండగా మార్గమధ్యమంలో కోతి అడ్డం వచ్చింది. స్కూటీ ముందు భాగంలో కోతి ఇరుక్కోవడంతో స్కూటీపై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన జనగామ, సిద్దిపేట జిల్లాలలో ఉపాధ్యాయ వర్గాల్లో విషాదం నింపింది.



# ఆయిల్ ఫాం సాగు లాభదాయకం...

**- మండల వ్యవసాయ అధికారి వసంతరావు**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 07, (తెలంగాణ పత్రిక):ఆయిల్ పామ్ సాగులో సరైన మెలకువలు పాటించి లబ్ధి పొందాలని మండల వ్యవసాయ అధికారి వసంతరావు, హార్టికల్చర్ ఆఫీసర్ సౌమ్య అన్నారు. గురువారం జగదేవపూర్ మండలంలోని చాట్లపల్లి గ్రామపంచాయతీలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే ఆయిల్ ఫామ్ సాగు ఒక్కటే పరిష్కారం అని, ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతుకు బంగారు భవిష్యత్తు ఎందుకనగా ఆయిల్ పామ్ ముప్పై సంవత్సరాల దీర్ఘ కాలిక పంటని నాలుగో సంవత్సరం దిగుబడి మొదలై ముప్పై సంవత్సరాలు వరకు ప్రతినెల రెండు కోతలతో సంవత్సరం పొడుగునా దిగుబడులతో రైతు అధిక ఆదాయాన్ని పొందవచ్చని తెలియజేశారు. ఆయిల్ పామ్ సాగులో ఖర్చు చాలా తక్కువని, కూలీల అవసరం చాలా వరకు తగ్గుతుందని, ఒక వ్యక్తి పది ఎకరాల ఆయిల్ ఫాం తోటను సులువుగా పర్యవేక్షించవచ్చునని తెలిపారు. ఆయిల్ ఫాం సాగు వల్ల నిరంతర దిగుబడి ఆదాయంతో రైతుల ఆర్థిక పురోగతి అత్యున్నత దశకు చేరుకొని రైతు మాత్రమే కాకుండా రైతుల భావితరాలు కూడా ఆయిల్ ఫామ్ తో లబ్ధి పొందే అవకాశం ఉందని అన్నారు. హార్టికల్చర్ ఆఫీసర్ సౌమ్య మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగులో చీడపీడలు, కోతుల బెడద చాలా తక్కువ అని తుఫానులు, గాలి వానలు, వడగండ్ల వల్ల పంటకు ఎలాంటి నష్టం వాటిల్లదని రైతులకు సెక్యూరిటీ కలిగిన ఒకే ఒక పంట ఆయిల్ ఫామ్ అని అన్నారు. ఎకరానికి 57 ఆయిల్ పామ్ మొక్కలు 9, 9, 9 మీటర్లు త్రిభుజాకార పద్ధతిలో నాటుకుంటే సరిపోతుందని, మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటలు పండించుకోవచ్చని దీనికి ప్రభుత్వం నుండి సంవత్సరానికి ఎకరానికి రూ.4200 రూపాయలు నాలుగు సంవత్సరాలు వరకు వస్తాయని తెలియజేశారు. నాలుగవ సంవత్సరం నుండి ఆయిల్ పామ్ దిగుబడి ప్రారంభమవుతుందని, ఎకరాకు సంవత్సరం మొత్తం మీద పది నుండి పన్నెండు టన్నుల వరకు గెలల దిగుబడి వస్తుందని, ఎకరానికి ఖర్చు సంవత్సరానికి 25 వేలకు మించదని, సంవత్సరానికి ఖర్చులు పోను నికరంగా ఎకరానికి కనీసం ఒక లక్ష రూపాయలు మిగులుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ పండించే రైతులకు కేవలం 20 రూపాయలకే (90శాతం సబ్సిడీపై) మొక్కలు అందించడం జరుగుతుందని, అలాగే



డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు కూడా 80 నుండి 90 శాతం సబ్సిడీ మీద అందించడం జరుగుతుందని, కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆయిల్ పామ్ తోటను పరిశీలించి రైతుకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి కృష్ణమూర్తి రైతులు పాల్గొన్నారు.

# నాలుగు నెలలు గా వేతనాలు రాక ఇబ్బంది పడుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది

**- వేతనాలు లేక అప్పుల పలువుతున్నాం గ్రామపంచాయతి సిబ్బంది**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,07)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని బూరుగుపల్లి గ్రామాల్లోని గ్రామ పంచాయతీ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న , కూడా నెల నెలా వేతనాలు అందించక నాలుగు నెలలు అవుతుంది నాలుగు నెలల వరకు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నట్లు కార్మికులు తమ గోడు.వెల్లబుచ్చుకుంటున్నారు. అయినప్పటికీ ఈ నెల కాకపోతే మరో నెల తమ వేతనాలు ప్రభుత్వం అందిస్తుందేమోనన్న ఆశతో వారు సేవలను నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నారు. కూలిపనివారైనా రోజుకు 6 నుంచి 8గంటలు కూలీ చేస్తే కూలీ వస్తుంది కానీ తాము పొద్దస్తమానం విధులు నిర్వహించినా వేతనాలు అందించకపోవడం ధారుణంగా ఉందని ఆంధోళన చెందుతున్నారు. ఆఖరికి తమకు దొరికిన చోటల్లా అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటూ పిల్లల చదువులకు ఇంటి ఖర్చులకు నానా తంటాలు పడుతున్నారు. నెలకు కేవలం 9500 వేతనంతో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది ఆ వేతనం కూడా అందక పోవడంతో దిక్కుతోచని స్థితిలో.కొట్టుమిట్టాడుతున్నారు.గ్రామ పంచాయతీ నిధులతోపాటు గ్రామాలకు వచ్చే రెవెన్యూ ఆదాయం ద్వారా గ్రామ పంచాయతీ కార్మికులకు మొదటి తారీఖునే వేతనాలు అందించాలని గత ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ మాట ఇచ్చిన గత ప్రభుత్వంతోపాటు ఇప్పుడు కొనసాగుతున్న ప్రభుత్వంలో కూడా వారి వేతనాల కోసం నిధులు కేటాయించకపోవడం శోచనీయం. గ్రామపంచాయతీ లో నిధులు లేకపోవడం వల్ల వేతనాలు ఎలా అందించాలో తెలియక గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు కార్యదర్శులు తలలు.పట్టుకుంటున్నారు. గ్రామ సర్పంచుల పాలన ముగిసినప్పటినుండి గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడం కోసం బయట అప్పులు తెచ్చి ఇబ్బందులపాలవుతున్నామని వారు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం మూడు నాలుగు నెలలకు ఒకసారి అందించే అరకొర నిధులతో గ్రామ పంచాయతీ ట్రాక్టర్స్, విద్యుత్ బిల్లులకే సరిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా గ్రామపంచాయతీ పరిపాలన సర్పంచుల పదవికాలం ముగిసినప్పటి నుండే కాకుండా అంతకు ముందు నుండే పట్టించుకున్న నాధుడే లేక గ్రామాలలోని గ్రామపంచాయతి సిబ్బంది పరిస్థితి దయనీయంగా మారింది. అంతేకాకుండా గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాల జీవనం నరక ప్రాయయం గా మారింది. నాలుగు నెలల నిధులను వెంటనే విడుదల చేస్తే తప్ప గ్రామ పంచాయతీ సిబ్బంది వెతలు తీరేలా లేవని,



ప్రభుత్వం నిధులు కేటాయించి తమ వేతనాలు అందించి తమ కుటుంబాలను రోడ్డున పడకుండా కాపాడాలని గ్రామ పంచాయతీ కార్మికులు కోరుతున్నారు.ఆగిన గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే అందించి తమ కుటుంబాలను ఆదుకోవాలి. ఇప్పటికే వెట్టి చాకిరీలో మగ్గుతున్నప్పటికీ వేతనాలు అందుతాయని ఆశతో విధులు నిర్వహిస్తున్నాం.4 నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాం. వేతనాలు అందిస్తే తప్ప మాకు కుటుంబాలు గడిచే పరిస్థితులు లేవు.అని బూరుగుపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది కోరుతున్నారు.

## నష్టపరిహారం అందజేసిన ప్రభుత్వ విప్...



వేములవాడ నవంబర్ 07 రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ దినపత్రిక వేములవాడ పట్టణానికి చెందిన ఆడెపు గంగాధర్ 2023 జనవరిలో ఎల్ టి వైర్ తగిలి విద్యుత్ ప్రమాదానికి గురై మరణించడం జరిగింది. మరణించిన ఆడెపు గంగాధరకు సెస్ విద్యుత్ సహకార సంస్థ నుండి 5 లక్షల రూపాయల పరిహారపు చెక్కు మంజూరు కాగా, అట్టి చెక్కును ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా గంగాధర్ భార్య ఆడెపు మాధవికి గురువారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మిరాజం, సెస్ ఏఈ సిద్ధార్థ పాల్గొన్నారు.

## ఆవాలతో రేవంత్ రెడ్డి చిత్రం కార్టూన్ లిస్ట్ రాము నాగార్జునపు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 7 ( తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా...ఎల్బీనగర్ కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కార్టూనిస్టు నాగార్జునపు రాము తన చిత్రకళ ప్రతిభను వినూత్నంగా ఆవిష్కరిస్తూ ఆవగింజలతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రాన్ని రూపొందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా చిత్రకారుడు రాము మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తన పరిపాలనలో నిరుపేదలకు బాసటగా నిలిచి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు

## కులగణన ను కురుమ కులస్థులు సద్వినియోగం చేసుకోవాలి



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 07) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపడుతున్న కులగణన ను జిల్లాలో ఉన్న కురుమలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు ఏనుగుల కనుకయ్య సూచించారు. గురువారం బోయినిపల్లి మండల కేంద్రంలో మాట్లాడారు. కులగణన సమయంలో అధికారులు ఇండ్లకు వచ్చినప్పుడు కులం దగ్గర బీసీ బీ అని, కురుమ అని తప్పకుండ రాయించాలని అన్నారు. అప్పుడే మన జనాభా ఎంత ఉందో, మన శక్తి ఎంతో ప్రభుత్వలకు తెలుస్తుందని అన్నారు. కురుమలు రాజకీయంగా, విద్య పరంగా ఎదగడానికి ఇది మంచి అవకాశం అని అన్నారు. ఈ సమావేశంలో కురుమ సంఘ వేములవాడ పట్టణ అధ్యక్షుడు గుంటి కనుకయ్య, మాజీ జోగాపూర్ ఎంపీటీసీ గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భీమా చెక్కులు పంపిణీ

### -పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-07 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం, జీలకుంట గ్రామానికి చెందిన నల్ల శ్రీనివాస్ రెడ్డి, అదే మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన కుందారపు రాజయ్య లు విద్యుత్ ప్రమాదంతో మరణించడంతో విద్యుత్ శాఖ ద్వారా ప్రమాద భీమా కింద ఇద్దరికీ రూ. 5,00,000 /- లక్షల చెక్కులను విద్యుత్ శాఖ అధికారులతో కలిసి గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు. ఇరు కుటుంబాలకు మొత్తంగా రూ. 100000/- అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అమెరికా అధ్యక్ష పదవి గెలిచిన డోనాల్డ్ ట్రంప్ వల్ల ప్రపంచ దేశాలకు ఏం లాభం ?

- అమెరికా అధ్యక్ష పదవి ఎలక్షన్ లో డోనాల్డ్ ట్రంప్ విజయం
- కమలా హారిస్, డోనాల్డ్ ట్రంప్ మధ్య పోరా హెూరి పోటీ అనుకున్న ప్రపంచ దేశ ప్రజలు కానీ ఎక్కడ పోటీ ఇవ్వలేక పోయిన కమల హరీస్.
- డోనాల్డ్ ట్రంప్ విజయం వలన ప్రపంచ దేశాలకి ఆర్థిక లాభాలు వచ్చే అవకాశం ఎక్కువ.
- అమెరికాలో ఉన్న వివిధ దేశాల విద్యార్థులకు మరియు భారతదేశ విద్యార్థులకు డోనాల్డ్ ట్రంప్ విధానాలు కొంత ప్రమాదకరంగా ఉన్నాయి.
- గతంలో అక్రమ పద్ధతిలో అమెరికాలో ఉన్నవారికి డోనాల్డ్ ట్రంప్ కఠినంగా వ్యవహరించారు మరోసారి అదేవిధంగా అనుసరించబోతున్నారు.
- అసలైన అమెరికన్లకు అండగా నిలవబోతున్న డోనాల్డ్ ట్రంప్.
- భారతదేశానికి ట్రంప్ విజయం ఎంతవరకు అనుకొనిస్తాయి.
- మోడీ మరియు ట్రంప్ స్నేహబంధం ఏమిటి.



హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 07 (తెలంగాణ పత్రిక) నవంబర్ 6న అమెరికా అధ్యక్ష పదవి ఎలక్షన్ రిజల్ట్ వెలువడిన సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అత్యధిక ఎలక్ట్రోల్స్ 275 మెజార్టీ పైచిలుకు గెలుచుకొని 47వ ప్రెసిడెంట్ గా సెలెక్ట్ అవడం జరిగింది. అమెరికాలో రిపబ్లికన్ పార్టీ మరియు డెమొక్రటిక్ పార్టీ పోటీ ఉంటుంది గతంలో రిపబ్లిక్ అండ్ పార్టీ నుండి 45వ ప్రెసిడెంట్ గా డోనాల్డ్ ట్రంప్ అమెరికాకి సేవలందించడం జరిగింది ఆ తర్వాత ఆయన మీద వ్యతిరేకతతో డెమొక్రటిక్ పార్టీ నుండి బిడ్డని 46వ అధ్యక్షునిగా అక్కడ అమెరికన్ ప్రజలు ఎన్నుకోవడం జరిగింది కానీ మరోసారి డోనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పదవి కోసం పోటీ పడడం జరిగింది ప్రత్యర్థిగా కమలహరిస్ కి భారీ మద్దతు లభించిన భారతదేశం నుండి సైతం సామాన్యులు కమలహరిస్ కి సపోర్ట్ చేయడం జరిగింది, వివిధ సర్వేలలో ఈ పోటీ హెూరాహెూరీగా ఉండబోతుందని కమలహరిస్ కూడా విజయ అవకాశాలు ఎక్కువగా ఉందని , ట్రంప్ విధానాలు కొంతవరకు భారతదేశ విద్యార్థులకు మరియు ఇతర విద్యార్థులకు అక్రమ చొరబాటుదారులకు సమస్యగా మారే అవకాశం ఉందని వారంతా కూడా డెమొక్రటిక్ పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని అనుకున్నారు కానీ అమెరికన్ ఓటర్లు అనుకున్న విధంగా రిపబ్లికన్ అండ్ పార్టీకి భారీ మెజార్టీతో మరొకసారి అవకాశం కల్పించారు, గతంలో ట్రంపు అధ్యక్షులుగా ఉన్న సమయంలో కొన్ని కాలేజీలపై ఆంక్షలు విధించి బ్లాక్ లిస్టులో వేయడం జరిగింది తద్వారా అక్కడ చదువుతున్నటువంటి విద్యార్థులు చాలా బాధలు పడి చివరికి అక్కడ ఉండలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని ఇంటి దారి పట్టారు, మరొకసారి ఇదే జరిగితే విద్యార్థులు భారీగా నష్టపోతారని అక్కడ విద్యార్థుల యొక్క ఆవేదన, మరొక విషయం ఏమిటంటే కెనడా నుండి మరియు ఇతర దేశాల నుండి అక్రమంగా అమెరికాలోకి ఉద్యోగాల కోసం వస్తూ దొంగచాటున అక్కడ ఉద్యోగాలు చేసి సంపాదిస్తూ ఉంటారు దాన్ని అరికట్టేందుకు ట్రంప్ కొత్త విధానాలతో ముందుకు వస్తారని తద్వారా అక్రమ చెరవాటుదారులకు మరియు అక్రమంగా జీవనం కొనసాగిస్తున్న వారు ఆ దేశం వదిలి పోవాల్సిన పరిస్థితి వస్తుంది. ట్రంపు మొదటి నుండి ఒకే జెండాతో ముందుకు వెళుతూ ఉంటాడు అమెరికన్లు ఈ దేశ వారసులు కాబట్టి వారికి ఉద్యోగ విద్యలో అవకాశం కల్పించాలని కాబట్టి అక్రమ చొరబడ్డారులను ఈ దేశం నుండి పంపించేందుకు దీనికి వెనకాడనని ఆయన సభలలో చెప్పడం జరిగింది. అమెరికా లాంటి పెద్ద దేశం అగ్ర దేశం గా చెప్పబడే దేశంలో కూడా ఇలాంటి అక్రమ చెరబాటులు జరుగుతున్నాయని మనం గమనించాల్సిన అవసరం ఉన్నది వ్యవస్థలో లోపాల ద్వారా ఇలాంటివి జరుగుతూ ఉంటాయి అక్కడ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నటువంటి అమెరికన్లు దారిదోపిడిలకు మరియు బహిరంగ దొంగతనాల కూడా పాల్పడుతూ ఉంటారు అక్కడున్న గన్ కల్చర్ వల్ల ఒంటరిగా ఉండే వ్యక్తులకు గాని నిర్మానుష ప్రాంతాల్లో తిరిగే సామాన్యులకు గాని బిజినెస్ చేసుకునే వారికి కూడా అక్కడ ఆటంకాలు కలుగుతుంటాయి కొన్ని సందర్భాల్లో అక్కడ ఆకతాయిలు డబ్బుల కోసం కాల్చి చంపిన దాఖలాలు ఉన్నాయి, వీటన్నిటిని అరికట్టాలని ట్రంప్ భావిస్తున్నారు ఒకప్పుడు అమెరికాలో తీవ్రమైన వివక్ష రెండు జాతుల మధ్య జరుగుతూ ఉండేది. అది కొంతవరకు తగ్గిన ఇంకా వివక్షత మాత్రం కొనసాగుతూనే ఉంది ఒక పోలీస్ ఆఫీసర్ బ్లాక్ని అత్యంత దారుణంగా నడిరోడ్డుపై కాలితో తొక్కి శ్వాస ఆడకుండా చంపేసిన సంఘటన యావత్ ప్రపంచాన్ని అమెరికాని కుదిపేసింది ఇలాంటి సంఘటన ఎక్కడో ఒక దగ్గర జరుగుతూనే ఉంటాయి, అమెరికా లాంటి దేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలవాల్సింది పోయి యుద్ధ వాతావరణమానికి నిరంతరం సిద్ధంగా ఉండే విధంగా తన సామ్రాజ్యాన్ని విస్తరింప చేయాలని ఆధిపత్యాన్ని ప్రపంచంలో చూపించాలని ఎన్నో దుర్మార్గమైన చర్యలకు పాల్పడడం జరుగుతూ ఉంటుంది, కేవలం ఆర్థిక ఆధిపత్యాల కోసమే అగ్రరాజ్యంగా చెప్పబడే అమెరికా ప్రపంచ దేశాల మీద ఆధిపత్యం చేస్తూ ఉంటుంది వారు ఇతర దేశాలకు ఆర్థిక సహాయాలు అందిస్తూ ఆ దేశాలను వారి చెప్పు చేతుల్లో పెట్టుకుంటూ ఉండటం సర్వసాధారణమైపోయింది మధ్యవర్తిత్వం చేస్తూ సామరస్యంగా పరిష్కరించాల్సిన అగ్రరాజ్యం కొన్ని సందర్భాల్లో ఏకపక్షంగా ఉండి యుద్ధ వాతావరణాలకు అవకాశం కల్పించాయి, మరి ఈసారి చివరి అవకాశం గా ఉన్న డోనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పదవి చేతబడిన తర్వాత కొత్త మార్పు తీసుకొచ్చి తన మార్క్ రాజకీయాన్ని చూపెట్టి అమెరికాలోని సెట్లర్స్ మరియు అమెరికన్లకు భద్రత కల్పిస్తారని ఆకాంక్షిద్దాం, డోనాల్డ్ ట్రంప్ గెలుపు ప్రపంచ ఆర్థిక విధానాల్లో మార్పు తీసుకొస్తుంది డోనాల్డ్ ట్రంప్ ఆర్థిక వనరులను పెంచే ఆలోచనలో ఉండటం ఆయనకు పెద్ద ఎత్తున వివిధ దేశాల మద్దతు ఇంకా చాలా విషయాల్లో ఇతర దేశాలతో సంబంధాలు ఉండటం వల్ల ఆయన గెలుపుతో సెన్సెక్స్ పెరిగింది, ఇతర దేశాలకు కూడా అమెరికా అధ్యక్ష పదవి డోనాల్డ్ ట్రంప్ సాధించడం అక్కడ ఆర్థికంగా ఎదుగుదలకు అవకాశం కల్పిస్తుంది ముఖ్యంగా భారతదేశానికి ఇది మంచి సూచకం మోడీ భారతదేశం ప్రధానిగా ఉన్నప్పుడు గతంలో డోనాల్డ్ ట్రంతో సత్సంబంధాలు మెయింటైన్ చేయడం జరిగింది. తద్వారా ఇప్పుడు కూడా ఆ సంబంధాలు కొనసాగుతూ భారతదేశానికి లాభం చేకూర్చుతాయని భారత దేశ ప్రజలు భావిస్తున్నారు. భారతదేశానికి పెట్టుబడులను అమెరికా నుండి ఆహ్వానించి భారత దేశ ఆర్థిక విధానానికి బలోపేతం చేసే ప్రయత్నంలో మోడీ ముందంజలో ఉంటారని తన స్నేహితుడైన ట్రంప్ వారికి పూర్తి సహకారం అందిస్తారని గతంలో ట్రంప్ మరియు ఇవాంక ట్రంప్ పర్యటన ద్వారా భారతదేశంలో కొన్ని ప్రాంతాల్లో నూతన ఉత్తేజం కలిగి పెట్టుబడులు రావడం జరిగింది. మరొకసారి ఇలాంటి అవకాశం భారత్ కి వస్తుందని కొత్త పెట్టుబడులతో మరిన్ని ఉద్యోగ అవకాశాలు భారత దేశ ఆర్థిక బలోపేతానికి అవకాశం దక్కుతుంది. చాలా మీడియాలు డోనాల్డ్ ట్రంప్ ఒక కఠినాత్ముడు అని ఆయన ఒంటెద్దు పోకడ వల్ల అమెరికాకి నష్టం జరిగిందని ఆ విధానాలు ఇప్పుడు మార్చుకుంటే నూతన అమెరికాని ప్రపంచం చూడబోతుందని ఆకాంక్షిస్తూ ధన్యవాదాలు.


ఆర్టికల్ రాసింది:
తాడిశెట్టి క్రాంతి కుమార్
తెలంగాణ ఉద్యమకారుడు, రాజకీయ విశ్లేషకుడు,
హనుమకొండ జిల్లా జేఏసీ కన్వీనర్,
తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం కన్వీనర్,
వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కంటెస్టెడ్ కాండేట్.


# ప్రజల సంక్షేమాన్నికి సమగ్ర ఇంటింటి సర్వే ఎంతగానో దోహదపడుతుంది జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా నవంబర్ 07 తెలంగాణ పత్రిక గురువారం తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.గ్రామాల్లో సర్వే నిమిత్తం అధికారులు సందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని ఆయన సూచించారు.ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన సూచించారు. సొంత నిర్ణయాలు తీసుకోకుండా ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం సర్వే నిర్వహించాలని ఎక్కడైనా పొరపాట్లు జరిగితే మళ్లీ (రీ స్టిక్కర్స్, రీ సర్వే ) మొదటి నుండి సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గ్రామాల్లోని ప్రజలు వ్యవసాయ పనులకు పొలాలకు ఉదయం



వెళతారు గనుక ప్రజలు ఇంట్లో ఉన్న సమయంలో తొందరగా వెళ్ళి సర్వే నిర్వహించాలని, సెల్ఫ్, డిక్లరేషన్ భాష, కోడ్ లను జాగ్రత్తగా నమోదు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్



చైర్మన్ జ్యోతి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తూప్రాన్ తాసిల్దార్ విజయలక్ష్మి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలి

### -ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ శరత్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 7. తెలంగాణ పత్రికసామాజిక,ఆర్థిక,విద్య,ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే సమగ్రంగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్ అన్నారు. గురువారం రోజున కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటింటి సమగ్ర సర్వేను వేగంగా పూర్తి సమాచారం సేకరించాలని, సర్వే లో ఆయా కుటుంబాలు అందించే వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. సమాచారం ఉంటేనే అభివృద్ధి ప్రణాళికలు చేపట్టవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రతీ టీమ్ రోజుకు కనీసం 15 గృహాలను సర్వే చేయాలని సూచించారు. జిల్లాలో సర్వే కోసం ఏర్పాటుచేసిన ఎన్యుమరెటర్స్, సూపర్వైజర్ ల వివరాలను అంతకుముందు కలెక్టర్ వివరించారు. క్షేత్ర స్థాయిలో సమిష్టిగా పనిచేయడం ద్వారా పనులు వేగంగా పూర్తవుతాయని అన్నారు. సర్వేతో పాటు ఆన్లైన్ ఎంట్రీలు కూడా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు అవసరమైన ప్రతీ చోట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రైతుల సంక్షేమం దృష్ట్యా కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. అంతే కాకుండా సన్న వడ్లు కొనుగోలుకు ప్రత్యేక సెంటర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడంతో పాటు ట్యాబ్ ఎంట్రీలు చేయడం ద్వారా ప్రగతి కనబడుతుందని అన్నారు. సెంటర్ లో కొనుగోళ్లు చేసిన ధాన్యం ను వెంటదివెంట మిల్లులకు రవాణా చేసేందుకు లారీ ట్రాన్స్ పోర్టర్ల యజమానులతో సమావేశం నిర్వహించి తెలియజేయాలని సూచించారు. ధాన్యం నిల్వ చేసేందుకు రైస్ మిల్లర్లకు సహకరించాలని సూచించారు. రైతులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోళ్లు చేపడుతున్నదని తెలిపారు. మండల స్థాయిల్లో తహసీల్దార్లు సెంటర్లను సందర్శించాలని సూచించారు. తొలుత జిల్లాలో కొనుగోలు చేస్తున్న ధాన్యం పంట వివరాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివరిస్తూ, జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇందులో సన్న రకం వడ్లు కొనుగోలుకు 67 సెంటర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 4466 మంది రైతుల నుండి 30629 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, లారీల్లో ఆయా రైస్ మిల్లులకు తరలించి, ట్యాబ్ ఎంట్రీ జరుగుతున్నదని తెలిపారు. గోనె సంచులు, ట్రాన్స్పోర్టేషన్, మిల్లర్ల బ్యాంక్ గ్యారంటీ, రైతులకు చెల్లింపులు, తదితర అంశాలపై వివరించారు.అంతకుముందు కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి సందర్శించారు. రైతులతో ఆయన మాట్లాడారు, రైతులు పంటను ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఇంటింటి సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ తీరును ప్రత్యేక అధికారి, కలెక్టర్ లు సందర్శించి, స్టిక్కర్ పై నమోదు చేసిన వివరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని రజిత, స్థానిక తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఇతర అధికారులు, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్టిక్కర్లు పరిశీలిన...

పాలకుర్తి,నవంబర్07 (తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండల కేంద్రంలో ఇంటింటి సర్వేలో భాగంగా ప్రత్యేక అధికారిణి వసంత పాలకుర్తి గ్రామంలో ఇంటికి స్టికర్ వేసే ప్రక్రియను పరిశీలన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, ఎం ఈ ఓ నరసయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర చారీ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారిక సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

చిగురుమామిడి,నవంబర్07 (తెలంగాణ పత్రిక):మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత సెంటర్ ఆధ్వర్యంలో చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శైలజ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పైన శ్రద్ధ పెట్టాలని వారి భవిష్యత్ కు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు.ఇంటర్మీడియట్ చదివే సమయంలో తాత్కాలిక సంతోషాలకు బానిస అవకుండా ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యానికై నిరంతరం సాధన చేస్తూ వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే కష్టపడి ఇష్టంతో చదవాలని సూచించారు.కాలేజీకి ఎందుకు వస్తున్నారు అన్నది గుర్తు పెట్టుకొని చదువుకోవాలని వివరించారు.వాళ్ల తల్లిదండ్రులు ఎందుకు



పంపిస్తున్నారు పిల్లలను అది గుర్తు పెట్టుకొని చదువుకోవడం వల్ల మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు.

# ప్రారంభం కు సిద్ధంగా ఉన్న చర్లపల్లి రైల్వేస్టేషన్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ నవంబర్ 7 ( తెలంగాణ పత్రిక)నూతన హంగులతో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న చర్లపల్లి రైల్వే స్టేషన్ దాదాపు 100 సంవత్సరాల తర్వాత హైదరాబాద్ నగరంలో అతి పెద్ద రైల్వేస్టేషన్ గా రూపుదాల్చింది. అదే చర్లపల్లి రైల్వేస్టేషన్. సికింద్రాబాద్, కాచిగూడ, హైదరాబాద్ స్టేషన్లపై రోజురోజుకు రైళ్ల ఒత్తిడితోపాటు ప్రయాణికుల తాకిడి పెరుగుతుండటంతో ప్రత్యామ్నాయ రైల్వేస్టేషన్ గా దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి రైల్వేస్టేషన్ ను అభివృద్ధి పరిచింది. రూ.430 కోట్ల వ్యయంతో విమానాశ్రయం తరహాలో రెండంతస్తుల్లో దీన్ని నిర్మించారు. మొత్తం 9 ప్లాట్ ఫాంలు, 9 లిఫ్ట్ లు, 5 ఎస్కలేటర్లు, రెండు ఫుట్ ఓవర్ వంతెనలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే 5 ప్లాట్ ఫాంలు ఉంటే మరో నాలుగింటిని అదనంగా నిర్మించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి చర్లపల్లి స్టేషన్ ను ప్రారంభించబోతున్నారు. దీనికి ఇంకా తేదీ ఖరారు కాలేదు. పనులన్నీ పూర్తికావడంతో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు స్టేషన్ ను పరిశీలించి వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడకు చేరుకునేందుకు రోడ్లను విస్తరించే పనులను చేపట్టింది. ప్రస్తుతం ఆరు ఎక్స్ ప్రెస్ రైళ్లు నడిచేలా, 12 రైళ్లను ఈ స్టేషన్ లో ఆపేలా రైల్వేబోర్డు నుంచి అనుమతులు లభించాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించడమే తరువాయి.. స్టేషన్ నుంచి రైళ్లు నడిపేందుకు దక్షిణ మధ్య రైల్వే సిద్ధంగా ఉంది. దూర ప్రాంతాలకు నడిచే రైళ్లను ఇక్కడి నుంచే నడపబోతున్నారు. వాటి వివరాలను త్వరలోనే ప్రకటిస్తారు.చర్లపల్లి నుంచి నడవబోతున్న రైళు 12589/12590 గోరఖ్‌పూర్ - సికింద్రాబాద్ - గోరఖ్ పూర్ 12603 ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్12604




హైదరాబాద్ - ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ 18045 షాలిమార్ - హైదరాబాద్ ఈస్ట్‌కోస్టు ఎక్స్‌ప్రెస్18046 హైదరాబాద్ - షాలిమార్ ఈస్ట్‌కోస్టు ఎక్స్‌ప్రెస్చర్లపల్లి స్టేషన్ లో ఆగే రైళ్ల వివరాలు12705/12706 గుంటూరు - సికింద్రాబాద్ - గుంటూరు ఎక్స్‌ప్రెస్17011/17012 హైదరాబాద్ - సిర్పూర్ కాగజ్‌నగర్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్12757/12758 సికింద్రాబాద్ - సిర్పూర్ కాగజ్‌నగర్ - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్17201/17202 గుంటూరు - సికింద్రాబాద్ - గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్17233/17234 సికింద్రాబాద్ - సిర్పూర్ కాగజ్‌నగర్ - సికింద్రాబాద్ భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ 12713/123714 విజయవాడ - సికింద్రాబాద్ - విజయవాడ శాతవాహన ఎక్స్‌ప్రెస్ చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి నడిచే రైలు జాబితాలో ఉన్నాయి

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 7 ( తెలంగాణ పత్రిక )గురువారం కీసర మేఘన కన్వెన్షన్ నందు పాశం లక్ష్మారెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి,



# టూరిజం శాఖకు భూమి కేటాయింపు ...

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:నిజాంసాగర్ మండల కేంద్రంలోని అచ్చంపేట పరిధిలోని గోల్ బంగ్లా ప్రాంతంలో ఉన్న రెవెన్యూ శాఖాలకు చెందిన 12.5 ఎకరాల భూమిని టూరిజం కోసం కేటాయించారు. దీంతో గురువారం నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ నిజాంసాగర్ మండల తహసిల్దార్ బిక్షపతి నీటిపారుదల శాఖ ఏ ఈ శివకుమార్ అధికారుల సమక్షంలో టూరిజం శాఖ అధికారులకు భూమికి సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని టూరిజం గా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతం మరింతగానో అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య బంగ్లా ప్రవీణ్ కుమార్ గాండ్ల రమేష్ తదితరులు ఉన్నారు.



# బాధ్యతలు స్వీకరించిన నూతన విద్యుత్ అధికారి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 7. తెలంగాణ పత్రిక మంచిర్యాల జిల్లా నుండి కామారెడ్డి జిల్లా అధికారిగా బదిలీపై నూతనంగా విచ్చేసిన ఎలక్ట్రిసిటీ ఎస్ .ఈ . ఎన్. శ్రావణ్ కుమార్ బుధవారం కామారెడ్డిలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఎస్. ఈ.ని సన్మానించి, స్వాగతం పలికారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు ఎం రాజన్న, జిల్లా కార్యదర్శి సాయ గౌడ్, జేఏసీ చైర్మన్ బ్రహ్మం , డివిజన్ అధ్యక్షులు రఘు కుమార్, లక్ష్మణరావు, ప్రతినిధులు చంద్రకాంత్, రహీం ,కిషన్ తదితరులు హాజరైనారు. గతంలో ఎస్ ఈ గా



పనిచేసిన రమేష్ కరీంనగర్ జిల్లా ఎస్ ఈ గా బదిలీ అయ్యారు.

# 1999లో తప్పిపోయిన వ్యక్తి నిమిత్తం నిన్న పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు.

శంషాబాద్ ప్రతినిధి,నవంబర్ 07,తెలంగాణ పత్రిక..25 సంవత్సరాల క్రితం తప్పిపోయిన వ్యక్తి నిమిత్తం కుటుంబ సభ్యులు గురువారం నాడు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకెళితే శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం శంషాబాద్ మండలంలోని ఘన్సిమియా గూడ గ్రామానికి చెందిన గుగ్గిళ్ల విట్టలయ్య (65) మానసికంగా మతిస్తిమితం సరిగ్గా లేక అప్పుడప్పుడు



ఇంట్లో వాళ్లకు చెప్పకుండా ఇంటి నుండి వెళ్ళి తిరిగి మరలా ఇంటికి వచ్చేవాడని . ఎప్పటిలాగే డిసెంబర్ నెల 1999 వ సంవత్సరం లో గుగ్గిళ్ల విటలయ్య ఇంట్లో ఎవ్వరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయి ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదు.తిరిగి వస్తాడని భావించిన కుటింబికులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడ చేయలేదు. కానీ ఇప్పటి వరకు తిరిగి ఇంటికి రాలేదని కుటింబికులు పోలీస్ స్టేషన్ కు వచ్చి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అభ్యర్థించినట్టు తెలియజేశారు. ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఐఏఎల్ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్దన్

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 07 (తెలంగాణ పత్రిక) ఈనెల 30, డిసెంబర్ 1 తేదీల్లో హనుమకొండ జిల్లా హరిత హోటల్ లో జరిగే ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ రాష్ట్ర రెండవ మహా మహాసభల లోగో, వాల్ పోస్టర్ ను గురువారం హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ హాల్ లో ఐ.ఏ.ఎల్ జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్దన్, వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, మాతంగి రమేష్ బాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుస్సా జనార్దన్ మాట్లాడుతూ.. ఈ మహాసభలకు తెలంగాణ హై కోర్ట్ జడ్జి జస్టిస్ నగేష్ భీమపాక, మాజీ యాక్టింగ్ చీఫ్ జస్టిస్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్, జస్టిస్ సి. ప్రవీణ్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహా సభలను న్యాయవాదులందరు హాజరై విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఐఏఎల్ జిల్లా



కార్యదర్శి భీమనాథ్ శ్రీనివాస్, బిల్లా, మేరుగు సుభాష్, ప్రభాకర్, కొత్తపేలి చిరంజీవి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# జన్మనిచ్చిన తండ్రికి-కూతురు తలకొరివి....

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 7: జన్మనిచ్చిన తండ్రికి కూతురు తలకొరివి పెట్టిన సంఘటన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన గుండ్ల వెంకటయ్య(68) కు కొమరమ్మ,రాజమ్మ ఇద్దరు భార్యలు.ఆలస్యంగా అందిన ఒకే ఒక సంతానం శృతి ఉంది. గురువారం తెల్లవారుజామున వెంకటయ్య విష జ్వరంతో ఏరియా ఆసుపత్రి మహబూబాబాద్ లో అస్తమయం చెందాడు.బిడ్డయినా కొడుకైన నువ్వే తల్లి అంటూ అల్లారు ముద్దుగా పెంచిన తండ్రి కన్నుమూయడంతో కూతురు శృతిని, కుటుంబ సభ్యులను ఓదార్చడం ఎవరి తరం కాలేదు.మహాప్రస్థానానికి తీసుకువెళ్లే అంతిమయాత్రలో కూతురు తల కొరివి పెట్టడానికి కుండ పట్టుకొని నడవడం పలువురిని కంటతడి పెట్టించింది.



స్మశాన వాటికలో తండ్రి చితి చుట్టూ తిరిగి నిప్పంటించి శృతి తలకొరివి పెట్టి దహన సంస్కారాల లో హైందవ ఆచారాన్ని పాటించింది.

# ధాన్యం సేకరణ పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా నవంబర్ 07 తెలంగాణ పత్రిక తూప్రాన్ మండలం రావెల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత తహసీల్దార్ తో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు సన్న రకం ధాన్యం క్రింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సన్న రకం దాన్యంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనుగోలు ప్రక్రియ సజావుగా, సక్రమంగా చేపట్టాలని, రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. సమగ్ర కార్యాచరణ తో ముందుకు పోవాలన్నారు ధాన్యం రవాణాకు కేటాయించిన



వాహనాలు ఇతర పనులకు వినియోగించకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం తరలించేలా అవసరమైన వాహనాలు సన్నద్ధం చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం...

**- రక్తదానానికి యువకులు ముందుకు రావాలి...**

**- మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందూప్రియ చంద్రశేఖర్ రెడ్డి..**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 7. తెలంగాణ పత్రికతలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో కామారెడ్డి పురపాలక సంఘం,కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) లిఈ శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రక్తదాతలు వచ్చి రక్తదానం చేయాలని,రక్తం సకాలంలో దొరకకపోవడంతో చిన్నారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని వారికి కావలసిన రక్తాన్ని అందజేయాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉందని,20 రోజులకు ఒక యూనిట్ రక్తము తలసేమియా చిన్నారులకు జీవితాంతం అవసరం ఉంటుందని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించడానికి తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ రావడం జరుగుతుందని,యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అన్నారు.రక్తదానం చేయాలనుకునే వారు మరిన్ని వివరాల కోసం 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.ఈ సమావేశంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్ హైమద్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణలు,కొడిశాల శివకుమార్ పాల్గొనడం జరిగింది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## కళాశాల అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షించిన వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనరసింహా



తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం (నవంబర్ 7) అందోల్ నియోజకవర్గ కేంద్రం అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ప్రారంభమయ్యే నర్సింగ్ కళాశాల పనులను మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను అధికారులు మరియు కళాశాల సిబ్బంది తో కలిసి పర్యవేక్షించారు. ఆందోల్ లోని గురుకుల పాఠశాలలో ఈనెల తేదీ 11 నుండి 14 వరకు జరిగే జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్ కి సంబంధించి ఏర్పాటుచేస్తున్న మైదానం పనులను మరియు ఇతర అభివృద్ధి పనులను పర్యవేక్షించి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

## కులగణనలో కుటుంబాల గుర్తింపు...



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 7: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన లో భాగంగా జాబితా ప్రకారం ఇండ్లు గుర్తించడం స్టిక్కర్లు వేసే కార్యక్రమం కొనసాగుతోంది. రేపటి నుంచి జరిగే సమగ్ర సర్వేకు ముందస్తుగా మండలంలోని చిన్ననాగారంలో గురువారం ఎన్యుమరేటర్లు సర్వే సమాచారం కుటుంబ యజమానులకు తెలిపి డోర్లకు, ఇంటి గుమ్మాలకు సంబంధిత సర్వే స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు దాసరి కవిత, బైరు శ్రీమతి పాల్గొన్నారు.

## రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి...

### - జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక): జిల్లాలోని వారి ధాన్యం కోనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ఆదేశించారు. గురువారం కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గల వారి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. గ్రామ రైతులతో మాట్లాడాగా.. ఈ చుట్టూ ప్రక్కన గల చిన్న చిన్న గ్రామాలకు ఈ ఐకెపి సెంటర్ లలోనే వరిధాన్యం కోనుగోలు చేస్తున్నామని, అలాగే పాడి క్లీనర్లు 4 ఉన్నాయి కానీ వాటికి సరిపడా విద్యుత్ సౌకర్యం అందక వైర్ కాలిపోందుందని చెప్పారు. సెంటర్లో గన్ని బ్యాగ్ లు ఇచ్చారు కానీ టార్పాలిన్ కవర్లు, ధాన్యంతో నింపిన సంచులు కుట్టడానికి సూతిల్ దారాలు ఇవ్వడం లేదని.. తేమశాతం రాగానే వేంటనే లారీలలో ఎక్కించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ లైన్ విషయంలో మండల ఎఈ వచ్చి కరెంట్ కెపాసిటీ ప్రకారం విద్యుత్ సౌకర్యం కల్పిస్తాడని, అలాగే రాత్రి వేళల్లో ధాన్యం వద్ద ఉండేందుకు స్ట్రీట్ లైట్లు వేస్తామని, తేమశాతం రాగానే వేగంగా లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే టార్పాలిన్ కవర్లు, సూతిల్ దారాలు తప్పనిసరిగా సెంటర్ ఇంచార్జీలు అందించాలని లేని యేడల కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్లకి వచ్చి ధాన్యాన్ని అమ్ముకునేలా ప్రతి ఒక్క అదికారి పనిచేయ్యాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఆర్డిఎ పిడి జయదేవ్ ఆర్యా, సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, సెంటర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయాలు

**మందమర్రి టౌన్, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక) మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న భాదితున్ని 108 అంబులెన్స్ సిబ్బంది తిరుపతి, కొమురయ్యులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి సమాచారం తెలియవలసింది.**



# వట్టి పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొప్పుల లక్ష్మీ శేషారెడ్డి

- వట్టిపల్లికి 30 పడకల ఆసుపత్రి అందులో 5 బెడ్లు డయాలసిస్ పేషెంట్స్ కి కిటాయించాలి
- ప్రతి గ్రామానికి లింక్ రోడ్లు
- మండలానికి ఎమ్మార్వో ఆఫీస్ మరియు పోలీస్ స్టేషన్ బిల్డింగ్ కి శంకుస్థాపన చేస్తాం
- దామోదర్ మాట ఇస్తే మాట తప్పడు
- అభివృద్ధి అంటేనే దామోదర్ రాజనర్సింహ కుటుంబం,అందోల్ నియోజకవర్గం అంటే నా కుటుంబ సభ్యులు
- ప్రతి 30 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేస్తాం





తెలంగాణ పత్రిక నవంబర్ (07) వట్టిపల్లి సంగారెడ్డి:- వట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, కొప్పుల లక్ష్మి శేషారెడ్డి ఈరోజు బాధ్యతలు స్వీకరించారు వైస్ చైర్మన్ ,డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర్ రాజనరసింహ మరియు పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ సెట్కార్ మరియు నారాయణఖేడ్ శ్యాసన సభ్యులు డా. సంజీవరెడ్డి జిల్లా యువజన నాయకుడు పట్లోళ్ల వినయ్ గౌడ్,వట్టి పల్లి మండల అధ్యకులు రమేష్ జోషి, జోగిపేట సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్ వట్టిపల్లి యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్ రెడ్డి %చీూఖ×% మండల అధ్యక్షులు ఖాజా .బాగ్లి ఇస్మాయిల్ గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, సుధాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు యాదగిరి, మల్లికార్జున్ పటిల్, పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, పీసీసీ డిలిగేట్ సభ్యుడు కిషన్, మాజీ ఎంపీపీ పత్రి విట్ఠల్ నాయకులు సంగమేశ్వర్ పాటిల్, మన్నే నరేందర్, చోటుమియా,వట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, మాజీ జడ్పిటీసీలు, వివిధ సంఘాల నాయకులు రైతులు, కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు మంత్రి మాట్లాడుతూరేగోడు వట్టిపల్లి అల్లాదుర్గ మండలాల్లో ఉల్లి పంట ఎక్కువగా పండించే రైతులు ఉంటారు దానికి గాను ఒక కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరారు ..ప్రతి విలేజ్ కి లింకు రోడ్లు వేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత బస్సు ప్రయాణం తో పాటు గ్యాస్ మరెన్నో కార్యక్రమాలు చేస్తున్నారు అభివృద్ధి అంటే మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి ఎంతో మక్కువ అన్నారు ట్రాన్స్పోర్ట్ కొరకు ప్రతి రోడ్డును పునరుద్ధరిస్తానని గతంలో మా కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన రోడ్ల తప్ప టిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు రాష్ట్రాన్ని దోచుకున్న గత పాలకులు ఇప్పటి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు గ్రామస్థాయిలోనూ మన సత్తా చాటాలని మంత్రి కోరారు వట్టిపల్లి రూపురేఖలు మార్చిన చరిత్ర మాది 2010కి ముందుకి ఇప్పటికి వట్టిపల్లి ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపించిన చరిత్ర మాది గతంలో 2010లో వట్టిపల్లి అంటే దొంగలు కొడతారని భయం ఉండేది ఇప్పుడు రాత్రి రెండు దాటిన జనాలు ట్రాన్స్పోర్ట్ నడుస్తుంది ఒకప్పుడు 7 దాటితే వట్టిపల్లిలో జనాలు కనిపించేవారు కాదు మరిప్పుడు రూపురేఖలు మార్చింది మేము ఇంతే కాదు ఇంకా చాలా పనులు చేసి పెడతామని దామోదర్ రాజనర్సింహ చెప్పుకొచ్చారు అల్లాదుర్గ్ నుండి మెటల్ కుంట హైవే ని నేషనల్ హైవేగా మార్చాలని నా మిత్రుడు పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ సెట్కర్ అన్నారు తప్పకుండా చేస్తాం నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కచ్చితంగా ఇచ్చి తీరుతామని మాట ఇస్తే మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకొచ్చారు జోగిపేటలో నర్సింగ్ కాలేజ్ ఆ కాలేజీకి క్యాంపులకు వెళ్లడానికి లేదా మెడికల్ కాలేజీకి వెళ్లడానికి 42 లక్షలతో బస్సు సౌకర్యం 1989 నవంబర్ 26 నాడు మొదటిసారిగా శాసనసభ్యునిగా గెలుపొందాను సింగూర్ జలాలు ఆందోల్ నియోజకవర్గం ప్రజల హక్కు అని చెప్పుకొచ్చారు నేను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గానికి పాలిటెక్నిక్ కాలేజ్ మహిళా డిగ్రీ కాలేజ్ జేఎన్టీయూ కళాశాలలు మరెన్నో కళాశాలలు తీసుకొచ్చాను మంత్రి దామోదర చెప్పుకొచ్చారు వట్టిపల్లి మండలానికి 30 పడకల హాస్పిటల్ కి భూమిని పూజ చేశాం త్వరలోనే శంకుస్థాపన చేస్తాము టెండర్ కూడా అయిపోయింది అని చెప్పుకోవచ్చు ఆ 30 పడకలలో ఐదు పడకలు దయాలసిస్ పేషెంట్లకు కేటాయించినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పుకొచ్చారు కంకోల్లో ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు వట్టిపల్లి మండలానికి మండల ఆఫీస్ పోలీస్ స్టేషన్ అవసరమైన ప్రతి ఆఫీస్ ను తీసుకొస్తానని వట్టిపల్లి మండలం చుట్టుపక్కల మండలాలకు గ్రామాలకు గుండెకాయల ఉందన్నారు.. అది నా బాధ్యత అని మంత్రి అన్నారు కార్యకర్తలతోనే అభివృద్ధి సాధ్యమని కార్యకర్తలను చిన్నచూపు చూడవద్దని కార్యకర్తలు లేనిది ఏ పార్టీ కూడా ముందుకు వెళ్లలేదని మంత్రి చెప్పుకొచ్చారు మహిళా సమైక్య బిల్డింగ్ కూడా మన మండలికి కావాలని అది కూడా చేసే ప్రయత్నం చేస్తానని ప్రజలకు అన్ని సౌకర్యాలు అందేలా చేస్తానని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పార్టీలకు అతీతంగా ఇండ్లను కేటాయించాలని పార్టీ నాయకులకు చెప్పుకొచ్చారు ఎవరైతే గుడిసెలో ఉంటాడో ఎవడైతే అర్హులో వాళ్లకి ఆ ఇందిరమ్మ ఇండ్లను చెందే విధంగా చూడాలని మంత్రి అన్నారు నా పార్టీ ప్రతి కార్యకర్త సర్పంచిగా ఎంపీటీసీగా జడ్పిటిసిగా ఎంపీపీగా అన్ని పదవులు చేపట్టే విధంగా ప్రతి కార్యకర్త గ్రామాల్లో జరగబోయే లోకల్ బాడీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని దామోదర్ రాజనర్సింహ చెప్పుకోవచ్చు రాజకీయాల్లో ఓర్పు సహనం చాలా అవసరం అని దామోదర్ రాజనరసింహ చెప్పుకొచ్చారు అభివృద్ధికి పెట్టింది పేరుగా దామోదర రాజనర్సింహ కుటుంబ చరిత్ర అభివృద్ధి అంటే రాజనర్సింహ కుటుంబం అభివృద్ధికి పెట్టింది పేరుగా ఉందన్నారు మా తాతలు తండ్రులు అందోల్ కి సేవ చేసుకునే అవకాశం ఇచ్చారు అలాగే ఇప్పుడు నాకు కూడా ఆ అవకాశం ఉంది కాబట్టి ముందు ఉండి అందోల్ నియోజకవర్గం అభివృద్ధి దిశలో నడిపిస్తానన్నారు 100 కోట్ల రూపాయలతో పంచాయతీరాజ్ రోడ్లను నిర్మిస్తామన్నారు ప్రతి 10 కిలోమీటర్లకు ఒక పి హెచ్ సి సెంటర్ ఏర్పాటు చేస్తాం

# బీసీలను మోసం చేసింది ముమ్మాటికి పాలకులే...

### - బీసీ నేత ధనుంజయ నాయుడు వ్యాఖ్య.....

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 07గత 78 ఏళ్లుగా బీసీలను మోసం చేసింది ముమ్మాటికి పాలకులేనని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనుంజయ నాయుడువ్యాఖ్యానించారు. బుధవారం నాడు ఆయన హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలోపాత్రికేయులతో మాట్లాడుతూ ఇప్పటిదాకా ఒక లెక్క ఇప్పటినుంచి ఇంకొక లెక్కగా బీసీలుముందుకు సాగుతారని ఓట్లు మావే సీట్లు మావే అని బీసీలను చైతన్యం చేస్తామని ఒక బీసీలనే కాకుండా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలను కలుపుకొని వెళ్తామని రాజ్యాధికారం మనదే అని చాటి చెప్పడమే మా లక్ష్యమని ఆయన అన్నారు .. గత 75 ఏళ్లుగా బీసీల పరిస్థితి రోజురోజుకు దిగజారుతూ వస్తుందని గత అసెంబ్లీలో 23 మంది బీసీ ఎమ్మెల్యేలు ఉంటే ప్రస్తుత శాసనసభలో కేవలం 19 మాత్రమే ఎమ్మెల్యేలయ్యారని ఈ పరిస్థితి ఇంకా దిగజారే ప్రమాదం ఉన్నది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యా ఉద్యోగ రంగాల్లో బీసీలు తీవ్రంగా మోసపోయారని అవన్నీ కావాలంటే రాజ్యాధికారం ఒకటే మార్గమని ఎస్సీలకు ఎస్టీలకు జనాభాకు అనుగుణంగా వారికి రిజర్వేషన్ ఉన్నదని మరి బీసీలు 60 శాతం ఉంటే వారి రిజర్వేషన్ల శాతం ఎంత ఉన్నదని నాలుగు శాతం జనాభాకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వటం ఏమిటి అని,అందువల్ల భవిష్యత్తులో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అన్యాయం పైన పోరాటం చేయాల్సిన అవసరం ఎంత ఉన్నదని ఆయన అన్నారు ఆయన వెంట రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు రైతు సంఘం నాయకులు మామిడి నరసయ్య జక్కుల



రమణ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్













నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-7-తెలంగాణ పత్రిక:- గురువారం లక్ష్మణచందా మండలం పీచర గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా గృహ జాబితా నమోదు ప్రక్రియ తీరును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ అధికారి తమకు కేటాయించిన సర్వే విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. సమయానికి సర్వే నిర్వహించు ప్రదేశానికి చేరుకొని, నిర్ణిత సమయంలో సర్వేను పూర్తి చేయాలన్నారు. గ్రామంలో గల ఎన్యుమారేషన్ బ్లాకు వివరాలు, సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరెటర్లు, తదితర వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరెటర్లు ఓపికగా సర్వే లక్ష్యాలను ప్రజలకు వివరించి, వారి వివరాలు సరిగ్గా నమోదు చేసుకోవాలన్నారు. సర్వేలో భాగంగా చేపట్టే గృహ జాబితా నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అంతకుముందు గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదన కలెక్టర్ (రెవిన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పగడ్బందీగా నిర్వహించాలన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. ధాన్యపు బస్తాలను తూకం వేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు గాను వారి ఆధార్, బ్యాక్ పాస్ పుస్తకాల జిరాక్స్ కాపీలను తీసుకోవాలన్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్యాడి క్లీనింగ్ యంత్రాల ద్వారా వరి ధాన్యాన్ని శుభ్రపరచడం ద్వారా తరుగు రూపంలో నష్టం రాదన్నారు. వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు ఉన్నట్లయితే సహాయ కేంద్రానికి ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునన్నారు. అదనపు ప్యాడీ క్లీనింగ్ యంత్రాల కొరకు రైతులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా, త్వరలోనే మరికొన్ని ప్యాడి క్లీనింగ్ యంత్రాలు సమకూరుస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం పీచర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, రుచి చూశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. భోజనానికి నాణ్యమైన సరుకులు, కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. పాఠశాల ఆవరణలోని కిచెన్ షెడ్ ని పరిశీలించి, కూరగాయలు, ఆకుకూరలను పెంచాలన్నారు. అనంతరం పొట్టపల్లి గ్రామంలోని వ్యవసాయ గోదామును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదాంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. షిఫ్టులవారీగా సిబ్బంది విధులు నిర్వహిస్తూ, గోదాంకు వచ్చిన ధాన్యపు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రిజిస్టర్ లను పరిశీలించి, ప్రతి రిజిస్టర్ ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలలో సిపిఓ జీవరత్నం, డీఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, డీఎస్ఓ కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్, తహసిల్దార్ జానకి, ఎంపీడీఓ రాధ, ఎంపీఓ అమీర్ ఖాన్, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అటకెక్కిన రీజినల్ రింగ్ రోడ్డు పనులు

### - గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 07, (తెలంగాణ పత్రిక):** కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వలన అసమర్ధ పాలన వలన రీజినల్ రింగ్ రోడ్ పనులు అటకెక్కినట్లు గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అసమర్ధ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధానాల వలన తెలంగాణ రాష్ట్రంలోని రెవెన్యూ ఆదాయం తగ్గిపోయిందన్నారు. గజ్వేల్ లో గురువారం విలేకరులతో మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం, ఇతర వ్యాపారాలు పడిపోయాయని, వ్యాపారవేత్తలు ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి పూర్తిస్థాయిలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సమయంలో రైతుబంధుతో ఆదుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధును ఎగ్గొట్టి రైతుల యొక్క నోట్లో మట్టి కొట్టిందని ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అమలు కానీ, అడ్రస్ లేని ఆరు గ్యారెంటీలను హామీలు ఇచ్చి కనీసం ఇప్పటివరకు ఏ ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేయలేదన్నారు. 420 హామీలు ఆరు గ్యారంటీలు తెలంగాణ రాష్ట్ర ప్రజలను, రైతాంగాన్ని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేసిందన్నారు. రోజుకో డ్రామాతో



రోజుకో డైవర్షన్ టాపిక్ తో కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి కాంగ్రెస్ మంత్రులు రాబందుల్లాపడి తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని, తెలంగాణ రాష్ట్రంలో పాలన గాలికి వదిలేసారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు, వ్యాపారవేత్తలు, రైతాంగం తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు రూ90,000 కోట్ల అప్పు చేసి ఏ సంక్షేమ పథకాన్ని అమలు చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎటు చూసినా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారని ప్రతాప్ రెడ్డి తెలిపారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలో సైతం సరియైన వసతులు లేక సరియైన భోజనాలు పెట్టక కలుషితమైన ఆహారాలతో విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులను కూడా మోసం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కనీసం గజ్వేల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న పనులకు నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాబందుల్ల వసూళ్లకు పాల్పడుతున్నారని, వచ్చే పరిశ్రమల వాళ్లను బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను, 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులకు వెంటనే నిధులు కేటాయించాలని వాటిని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన 170 కోట్ల రూపాయలు నిధులను అభివృద్ధి పనులకు మంజూరు చేయాలన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంఐఎం అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్



**పెబ్బేరు నవంబర్ 07 ( తెలంగాణ పత్రిక)**పెబ్బేరు పట్టణం లొ 11వ వార్డు కు చెందిన మేడమోని రాజు ఇటీవలే చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వలచుట్టుకొని మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న, ఎంఐఎం మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం ఉప అధ్యక్షుడు జకీర్, జనరల్ సెక్రెటరీ అమెర్, జాయింట్ సెక్రటరీ మస్తాన్, %ాజ% సెల్ అధ్యక్షుడు జయరాజ్, మత్స్యకార సంఘం సభ్యులు కురమూర్తి ,భీముడు ,రఘు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో టిడిపి సభ్యత్వ నమోదు

### వంద రూపాయలతో సభ్యత్వ నమోదు చేసుకున్న, వారికి ఐదు లక్షల ప్రమాద బీమా

బెల్లంపల్లి, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక): బెల్లంపల్లి, పట్టణంలోని తెలుగుదేశం పార్టీ, అనుబంధ కార్మిక సంఘం. టిఎన్టియుసి కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిఎన్టియుసి నాయకులు టి మణి రామ్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని, తెలుగుదేశం, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఉమ్మడి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు పరుగు పందెం ద్వారా 35 నుంచి 40 వేలమంది వరకు ఉద్యోగాలు పూర్తి చేసిన సింగరేణి సంస్థ, బిఐఎఫ్ఆర్ లోకి వెళ్ళినప్పుడు, 1263 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం వద్ద నుండి అప్పుగా తెచ్చి, సింగరేణి సంస్థను కాపాడిన ఘనత టిడిపి దే అని తెలిపారు. అదేవిధంగా సింగరేణిలో అప్పటి నుండే 10 శాతం లాభాలు కార్మికులకు ఇవ్వడం జరిగిందని అది ఇప్పుడు 33 శాతానికి పెరిగిందని, ఈ ఘనత టిడిపి పార్టీ దేనని వారు తెలిపారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు అసంఘటిత, కార్మికులు సింగరేణి కార్మికులు అధిక



సంఖ్యలో సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. అదేవిధంగా సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి వ్యక్తికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ కల్పించడం జరుగుతుందని, అంతే కాకుండా ఆ కుటుంబానికి, అన్ని విధాలుగా టిడిపి పార్టీ అండదండలుగా ఉ ంటుందని, ఎవరికైనా సందేహాలు ఉంటే తన నెంబర్9533397509 కి కాల్ చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు, ఎస్సీఎల్ యు వర్కింగ్ ప్రెసిడెంట్ పట్టణ అధ్యక్షులు పీక రాములు, నరసయ్య, సత్యనారాయణ, తిరుపతి రాములు, పోశం, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమమే, మజ్దూర్ యూనియన్ ధ్యేయం

### - డివిజనల్ సెక్రటరీ పిల్లలమర్రి రవీందర్

**హుజురాబాద్ నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)**భారతీయ రైల్వే, దేశవ్యాప్తంగా నిర్వహించనున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల నేపథ్యంలో, కార్మిక సంక్షేమమే ధ్యేయంగా పోరాడే ఆల్ ఇండియా రైల్వమెన్ ఫెడరేషన్ యొక్క స్థానిక అనుబంధ సంస్థ, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అగ్ర నాయకులైన, కామ్రేడ్ పిల్లలమర్రి రవీందర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, కార్మిక పక్షపాత విధానాలకై అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎస్ సి ఆర్ ఎం యు యొక్క జెండా గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరడం జరిగింది. రైల్వే ఉద్యోగులకు బోనస్ సాధించడంలో, నాటి మజ్దూర్ యూనియన్ నాయకుల పోరాటం ఎనలేనిదని, భావితరాలకు కూడా ఆదర్శం అని వారి త్యాగాలను కొనియాడారు. జమ్మికుంట బ్రాంచ్ నందు కాజీపేట మొదలు బిసిగిర్ షరీఫ్ వరకు అన్ని స్టేషన్స్ మరియు యూనిట్స్ కార్మికులు డిజినల్ సెక్రెటరీ రవీందర్ మరియు మజ్దూర్




నాయకులకు అడుగడుగునా నీరాజనాలు తెలుపుతూ, వారిని ఘనంగా సత్కరించారు. డిసెంబర్ 4,5,6 న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల ప్రచారంలో, జమ్మికుంట శాఖ కార్యదర్శి బచ్చలి శ్రీనివాస్ ,చైర్మన్ ఉప్పుల రాజయ్య, ట్రెజరర్ ఏ సాంబరాజు, వైస్ చైర్మన్స్ బి.మొండయ్య, జి. స్వప్న, జి. శివ,జి క్రాంతి కుమార్,అసిస్టెంట్ సెక్రటరీస్ ఏం రవికుమార్, రవీందర్ ,కన్వీనర్ కుమార్ స్వామి, కో కన్వీనర్ ప్రవీణ్,ఇతర మజ్దూర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను ఆదుకుంటా. కార్యకర్తలు లేనిదే నాయకుడు లేడు

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**రేగోడు, నవంబర్ 7(తెలంగాణ పత్రిక)** కార్యకర్త లేనిది నాయకుడు లేడు అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం వట్పల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యాడ్ లో నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కార్యకర్తలు లేనిదే నాయకుడు లేడు అని అన్నారు, ప్రతి కార్యకర్తను కూడా అన్ని రకాలుగా అదుక్కుంటానని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు వస్తాయని అన్నారు. ఇండ్లలో రాజకీయం చేయవద్దని ఇల్లు లేని నిరుపేద లకు ఇండ్లు మంజూరు అయ్యేటట్లు చూడాలని ఇందులో ఎటువంటి రాజకీయం చేయవద్దని తెలిపారు. ప్రతి పిల్లవాడు కూడా విద్యావంతులు కావాలని అన్నారు. వట్టుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొప్పుల లక్ష్మి శేషారెడ్డి, వైస్ చైర్మన్ గా ఈశ్వరయ్య, డైరెక్టర్ గా శ్రీధర్ గుప్తా, గంజి సంగమేశ్వర్ పాటిల్, లక్ష్మణ్, ఫాజిల్,



భద్రారెడ్డి, నాగయ్య, దిగంబర్ రావు, సయ్యద్ అభిబవుద్దిన్, సాయిలు, పాపయ్య, రాజు, రాజా గౌడ్, ప్రమాణ స్వీకారం చేశారు, ఈ కార్యక్రమంలో జైరాబాద్ ఎంపీ సురేష్ శేట్కర్ , రేగోడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబర్ రావు,వట్టిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్, మాజీ జెడ్పి టి సి యాదగిరి, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చోటు బాయ్, మాజీ ఎంపిటిసి నరేందర్ ,మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాధా కిషన్ గుప్తా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధి చేయలేని దద్దమ్మలు కాంగ్రెస్- టీఆర్ఎస్ పార్టీలు

### - గుండ్ల చెరువు అభివృద్ధిని మరిచిన నాయకులు
### - రైతుల గోస మీకు తాకుతుంది



**హుజురాబాద్ నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట-జగ్గయ్యపల్లె శివారులోని గుండ్ల చెరువు గత ఆరు నెలలుగా మత్తడి గండి పడి రైతులకు మరియు ఆబాది జమ్మికుంట- జగ్గయ్య పల్లె గ్రామప్రజలకి రాకపోకలు ఇబ్బంది అవుతున్నప్పటికీ పట్టించుకోని కాంగ్రెస్- టీఆర్ఎస్ పార్టీలు వారి ఆధ్వర్యంలో చెరువు దగ్గర గొడవ పడడం చాలా సిగ్గుచేటని రైతుల పంట ఇంటికి వచ్చే సమయంలో కూడా మత్తడి గండిని పూడ్చి (మరమ్మతులు) చేయకపోవడం రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని



వారు పండించిన పంటను వల్లభాపూర్ మరియు జగ్గయ్య పల్లెల మీదుగా జమ్మికుంట మార్కెట్కు వస్తే టాక్టర్ కిరాయిలు ఎక్కువ అవుతుందని రైతులు మున్సిపల్ చైర్మన్ కానీ, కాంగ్రెస్ నాయకులకు కానీ మొరపెట్టుకున్నప్పుడు కూడా చిన్న గండిని పూడ్చలేని దద్దమ్మలని బిజెపి నాయకులు బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడిమల్లేష్, ఓబీసీ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలోజీడి మల్లేష్, ఆకుల రాజేందర్, ఠాగూర్ రాజేష్, కొమ్ము అశోక్, కైలాస కోటి గణేష్ , బచ్చు శివన్న, ఇటికాల స్వరూప, తూడి రవిచంద్ర రెడ్డి, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్ ఏ రామస్వామి, పోడేటి అనిల్, దార కృష్ణ, ఎర్ర వెంకటేష్, ముద్దం మధు తదితరులు పాల్గొన్నారు.

# హస్తాల్ పూర్ గ్రామంలో నూతన తపాలా శాఖ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ప్రారంభోత్సవం

### తపాలా ఇన్స్పెక్టర్ సందీప్ కులకర్ణి



**వెల్దుర్తి నవంబర్ 07 తెలంగాణ పత్రిక**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంహస్తల్పూర్ గ్రామంలో నూతనంగా తపాలా శాఖ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ను ఈరోజు తపాలా ఇన్స్పెక్టర్ సందీప్ కులకర్ణి ప్రారంభించడం జరిగింది. ఉత్తరాల బాట్వాడా, చిన్న మొత్తాల పొదుపు ఖాతాలు రికరింగ్ డిపాజిట్, సుకన్య పథకం, మహిళా సమ్మాన్ పథకం, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్సు పథకాలతో పాటు ప్రజలకు చేయూతగా నిలవాలనే సంకల్పంతో తపాలా శాఖ తమ కస్టమర్స్ కు సేవలు



అందిస్తుందని, తపాలా బీమాను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విస్తృత ప్రచారం చేస్తున్నాం అని తపాలా ఇన్స్పెక్టర్ సందీప్ కులకర్ణి ఈసందర్భంగా తెలియజేశారు. అలాగే ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంక్ ద్వారా బ్యాంకింగ్ సేవలు ప్రతి పోస్టాఫీసు ద్వారా అందిస్తున్నామని, తక్కువ ప్రీమియంతో అందించే ప్రమాద బీమా పాలసీలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ శివ శంకర్, మాజీ సర్పంచ్ పాండురంగం, ఉప సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ బాబు,మెయిల్ ఓవర్సీర్స్ విజయ్, కృష్ణ, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు మజర్, రఘురాములు, సృజన మరియు ఇతర గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వాహణ

### వెల్దుర్తి మండల వ్యాప్తంగా 8443 ఇండ్లు గుర్తింపు సర్వే నిర్వాహణకు 64 ఎన్యుమరేటర్లు 7 సూపర్వైజర్ నియామకం. వెల్దుర్తి మండల తాసిల్దార్ కృష్ణ.



**వెల్దుర్తి నవంబర్ 07 తెలంగాణ పత్రిక**మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం రెండో రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఆర్థిక సర్వే కార్యక్రమం నిర్వహించారు ప్రతి ఇంటి వద్ద ఉపాధ్యాయ బృందం సీరియల్ నెంబర్



క్రేటాయించారు. మండల వ్యాప్తంగా 8443 హౌస్ హెూల్డింగ్ గాను 64 మంది ఎనిమరేషన్ 7 సూపర్వైజర్ తోటి 64 ఎన్నిమరేషన్ బ్లాక్లుగా డివైడ్ చేసి ఈ సర్వే చేయడం జరుగుతుంది మొదటిగా హౌస్ లిస్టింగ్ చేసి తదుపరి ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ కృష్ణ తెలిపారు. ఈనెల తొమ్మిదో తేదీ నుండి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పూర్తి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయనున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని పూర్తి వివరాలు అందజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జయ భారత రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి, ఎనీమరేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక...

**హుజురాబాద్ నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)**ఈ నెల 5 నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ సెలక్షన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచి జడ్పీహెచ్ఎస్ కోరపల్లి ఉన్నత పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు 1) వైష్ణవి 2) లౌక్యశ్రీ లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిడి జి.శ్రీను తెలిపారు .మీరు రేపటినుండి 8 నుండి 10వ తేదీ వరకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిరుదొడ్డి సమ్మయ్య అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బండారి రజిత, పుర ప్రముఖులు పోల్సని సంపత్ రావు,పి ఎం కె సంస్థ ప్రభాకర్ రావు, వి వి ఎస్ నారాయణ, వెంకటేశ్వర్ల రెడ్డి గ్రామస్తులు మరియు ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు పలువురు అభినందించారు..




# పిఎసిఎస్ వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి

**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:07( తెలంగాణ దినపత్రిక )**వరి ధాన్యం కొనుగోలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న - శివంపేట్ మండల్ %ూాజూ% చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి. నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండల కేంద్రం లో %ూాజూ% ఆధ్వర్యంలోహా పోతారం, గంగయ్య పల్లి,హా శభాష్ పల్లి, దొంతి, పాంబండ, సీతారాం తాండ, లింగోజిగూడ, మరియు కొత్తపేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి గారు, శివంపేట్ మండల్ %ూాజూ% చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి అన్నగారు. ఈ కార్యక్రమంలో %ూాజూ% వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి గారు, శివంపేట్ మండల్ సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా గారు, పిల్లుట్ల గంగాధర్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, %ూాజూ% డైరెక్టర్లు, మండల్ సీనియర్ నాయకులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఎదుట రైతులు ఆందోళన

**ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి**
**సిసిఐ తేమ శాతం నిబంధనలు ఎత్తివేయాలి**
**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా**
**పత్తి రైతులకు కనీస మద్దతు ధర రైతులకు లభించే విధం గా వ్యవసాయ మంత్రి తుమ్మల కృషి చేయాలి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి** /ఖమ్మం ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సిసిఐ పత్తి కొనుగోలు ఏర్పాటు చేయాలని, ఈ నామ్ పేరుతో జెండా పాట లేకుండా పత్తి కొనుగోలు తో రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని , సిసిఐ తేమ శాతం నిబంధనలు సడలించి రైతులు దగ్గర పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పత్తి మార్కెట్ లో కొనుగోలు జరుగుతున్న తీరు ను రైతుల నుంచి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన అరకోర మద్దతు ధర క్వింటాలకు రూ 7521 కూడా లభించే పరిస్థితి లేదని అన్నారు,6700 నుంచి 5000 లోపు పత్తి కొనుగోలు ఖమ్మం మార్కెట్లో జరుగుతుంది అని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు .కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)తేమ శాతం నిబంధనలు పత్తి రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నాయి అని తేమ శాతం నిబంధనలు సడలించి రైతులు దగ్గర పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి అని డిమాండ్ చేశారు, కొనుగోలు సమయం లో నిర్ణయం చేసిన ధర కూడా పత్తి కాటాలు సమయం కు కోత పెట్టి రైతులు నష్టం చేయడం పై వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,ఈ వ్యవసాయ సీజన్లో అధిక వర్షాలు తెగుళ్లుమూలంగా పత్తి దిగుబడి సగానికంటే తగ్గిపోయింది అని అరకొరగా పండిన పత్తి అమ్మకం లో రైతులు నష్టపోతున్నారు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



పత్తి రైతులకు మద్దతు ధర అందించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు, ఎర్రా శ్రీనివాసరావు, తాళ్ళపల్లి కృష్ణ, శీలం నరసింహారావు,ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా నాయకులు వాసిరెడ్డి ప్రసాద్ ఎస్ కె మీరా, సుదర్శన్ రెడ్డి,చెరకు మల్లి కుటుంబరావు,కోల్లేటి ఉపేందర్,బోడేపూడి వీరభద్రం, పాపినేని రాం నర్సయ్య, బండారు యాకయ్య, హిమం, తదితరులు పాల్గొన్నారు

## కాలభైరవ స్వామి ఆలయంలో 6 రోజు ఆకాశదీపాలంకరణ,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 7** (నిజం చెబుతాం )ఉప్పల్ భగయత్ హెచ్ఎండిఎ లేఔట్ నందు స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయ కార్తీకమాస విశేష పూజలు జరుగుతున్నాయి, కార్తీకమాసం ప్రారంభం నుండి సాయంత్రం వేళ భక్తుల తో కలిసి ఆలయ అర్చకులు రామకృష్ణారావు ఆకాశదీపాలంకరణ పూజ అనంతరం కాలభైరవ స్వామికి పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కాంచమీది శివయ్య, కమ్మ లక్ష్మణ్, షామీర్పేట వినోద్ రెడ్డి, పొట్లూరి ఉపేందర్, రెడ్డి గారి సంజీవరెడ్డి, భక్తులు నాగోల్ బాబు స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్‌ను 10 వేలకు పెంచాలి

**రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రూ. 6 వేలకు పెన్షన్ పెంపు హామీని వెంటనే అమలు చేయాలి**
**పెన్షన్ పెంపు కోసం డిసెంబర్‌లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం**
**ఎన్పిఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య**

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి) రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం, జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎన్పిఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్‌ను రూ. 10,000కు పెంచాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్‌ను రూ. 6,000కు పెంచుతామని హామీ ఇచ్చినా, అమలులో విఫలమవుతుండటంపై ఆయన విమర్శలు చేశారు. పెన్షన్ పెంపు, ఇతర హామీల అమలుకు డిసెంబర్‌లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం నిర్వహించనున్నట్లు తెలిపారు.అడివయ్య మాట్లాడుతూ దేశంలో 15 శాతం వికలాంగులు ఉన్నారని, వారికి సరైన సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016, మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ 2017 వంటి చట్టాలు అమలులో ప్రభుత్వ విఫలతను నిర్దేశించారు. 2015లో ప్రారంభించిన యాక్సెసబుల్ ఇండియా క్యాంపెయిన్ ఇంకా పూర్తి కాలేదని పేర్కొంటూ, వికలాంగులకు చట్టపరంగా రిజర్వేషన్ల అమలు చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వ రంగాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో 5 శాతం ఉద్యోగాలు వికలాంగులకు కల్పించాలని కోరారు. అదనంగా, వికలాంగుల క్రీడల అభివృద్ధికి ప్రత్యేక పాలసీని, విద్యా అభివృద్ధికి ప్రత్యేక విద్యా విధానాన్ని సృష్టించాలని, 2016 ఆర్పిడి చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎన్పిఆర్డి



జిల్లా కార్యదర్శి జెర్కొని రాజు కూడా మాట్లాడారు. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి స్టిక్కరింగ్ తప్పనిసరి

**తెలంగాణ పత్రిక నవంబర్ (07)**వట్ పల్లి సంగారెడ్డివట్ పల్లి మండలకేంద్రంలో వట్ పల్లి గ్రామంలో ఇంటింటి కులగనన సర్వే నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు కూడా కుటుంబ సభ్యుల వివరాలు సరిగ్గా చేప్పాలని, సర్వే అధికారులు చేప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఉపాధ్యాయులు నాగరాజ్, రాజు, స్రవంతి, మరియు ఖాజా మైనొద్దీన్, బాపూరాజ్ లు పాల్గొన్నారు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు మరియు భూమి పట్టా పాస్ బుక్ వివరాలు ఏదైనా ఆస్తి వివరాలు ఎవరైనా కుటుంబీకులు వలస వెల్లినట్లయితే వాళ్లు వెళ్లిన రాష్ట్రంగానే దేశంగానే వారి వివరాలు చెబితే సరిపోతుంది సర్వే అధికారులు చెప్పుకొచ్చారు ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు ఉండవలసిన అవసరం ఏం లేదు కేవలం ఇంటి యజమాని ఒక్కరు ఉండి వివరాలు చెప్తే సరి



# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ పట్టివేత

**07 గురి పై కేసు నమోదు ,మినీ వ్యాన్ స్వాధీనం**

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 07జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున 03:00 గంటల సమయంలో తంగళ్ళపల్లి మండలం జిల్లెళ్ల నుండి ప్రశాంత్, శ్రీను,సముద్రాల ప్రశాంత్, నితిన్ అనే నాలుగు వ్యక్తులు అక్రమంగా రేషన్ బియ్యం మినీ వ్యాన్ వాహనంలో తరలిస్తున్నరన్నా సమాచారం రాగ తంగళ్ళపల్లి పోలీసులు మరియు జిల్లా టాస్క్ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి నెరేళ్ళ వద్ద వారిని అదుపులోకి తీసుకొని అట్టి 48 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్ చేసి విచారించగా రాజు, గుగులోతు అంగుర,పాండులు అనే ముగ్గురు వ్యక్తులు గ్రామాల్లో వివిధ ప్రాంతాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు వేరే ప్రాంతాల్లో అమ్ముతారని వారి ఆదేశాల మేరకె మేము రేషన్ బియ్యం తరలిస్తున్నామని చెప్పగా వారిని కూడా అదుపులోకి తీసుకొని పై 07 గురి పై తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని తంగళ్ళపల్లి ఎస్సై బి.రామ్మోహన్



తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..పేదలకు అందవలసిన ప్రభుత్వం రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసిన, రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి టాస్క్ లో టాస్క్ఫోర్స్ ఎస్సై డి. సుధాకర్,టాస్క్ఫోర్స్ సిబ్బంది తిరుపతి, మహిపాల్, శ్రీనివాస్,రాజేష్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేది ఎప్పుడు

**- రాష్ట్ర అధ్యక్షురాలు రావుల సంతోష**

నస్పూర్, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక): ఆశా కార్యకర్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిఆర్టీయు అనుబంధ ఆశ యూనియన్ నాయకులు తెలిపారు. గురువారం నస్పూర్ మున్సిపాలిటీలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం కావస్తున్న ఇప్పటి వరకు ఆశల సమస్యలపై ఎక్కడ ప్రస్తావించలేదని, గతంలో ఆశలా డిమాండ్ లను వేంటనే నెరవెర్చలన్నారు. ఈ నెల 4న జరిగిన రాష్ట్ర కమిటి సమావేశంలో తీసుకున్న నిర్ణయలకు అనుగుణంగా బిఆర్టియు పోరాటం చేయాక తప్పదని తెలిపారు. ఆశల హాక్కుల సాధనకు ప్రభుత్వంపై ఉద్యమం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర అధ్యక్షురాలు రావుల సంతోష, మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు వాణి, సెక్రటరీ సునిత, లీడర్లు లీల, శ్రీలత, సుజాత, స్వప్న, నస్పూర్ పిహెచ్సీ లీడర్లు చాట్ల సంధ్యరాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అంధజేత

**-గొప్ప మనసు చాటుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్**

**యాచారం నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):**–బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ తన గొప్ప మనసును చాటుకున్నారు.యాచారం మండలం,మాల్ గ్రామ మత్స్యకారుల కుటుంబానికి చెందిన కందనమోని మున్నయ్య,భార్య కందన మోని శోభ ఇటీవల మరణించారు.మిత్రుల ద్వారా ఆ విషయాన్ని తెలుకున్న బట్టు శ్రీనివాస్ గురువారం రోజు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు.అన్ని విధాలుగా తమ కుటుంబాన్ని ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు.దీంతో కందన మోని శోభ కుటుంబ సభ్యులు బట్టు శ్రీనివాస్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.మాల్ గ్రామ ప్రజలందరికీ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ



సందర్భంగా బట్టు శ్రీనివాస్ పునరుద్ఘాటించారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్,చెలమణి బాలకృష్ణ, ఎల్లపల్లి రాజు యాదవ్,జకర్త రవి ముదిరాజ్,వారి కుటుంబ సభ్యులు గుంటి పుల్లమ్మ,గుంటి వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సన్మానించిన నాగ్వార్ జంబిగికె కాంగ్రెస్ నాయకులు





**రాయికోడ్ తెలంగాణ పత్రిక నవంబర్ 07** గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సన్మానించిన నాగ్వార్ జంబిగికె కాంగ్రెస్ నాయకులు రాయికోడ్ మండల పరిధిలోని నాగ్వార్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి అంజయ్య ను శలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంజయ్య అంచలు అంచలుగా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నవీన్, దత్తు, విట్టల్ రెడ్డి గురుదాస్, అనిల్ కుమార్, అలిగే ప్రవీణ్ ప్రవీణ్ ,జహీర్ పటేల్. తదితరులు ఉన్నారు.

# పుడమి తల్లికి సేవ చేసే నాయకులమవుదాం

**- కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్**



తెలంగాణ పత్రిక కంబాలపల్లి నవంబర్ 08 : మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో సిజిఆర్ మరియు తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో స్కూల్ ఎర్త్ క్లబ్స్ – యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం లో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 9వ తరగతి పిల్లలను ఇద్దరి చొప్పున స్కూల్ ఎర్త్ క్లబ్ గా ఎన్నుకొని కమిటీలు వేయడం జరిగింది.ఈ కమిటీలు పర్యావరణ పరిరక్షణ లో భాగం గా పిల్లలు అందురు భాగస్వామ్యలు అయి పుడమి తల్లికి సేవ చేసే నాయకులమవుదాం అని,భావి తరాలకు ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని పర్యావరణంలో భాగంగా భూమాతను కాపాడాల్సిన బాధ్యత మన




అందరిదీ అని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ అడ్మిన్ ఆఫీసర్ పుప్పాల అనుదీప్, ప్రోగ్రామ్ ఆఫీసర్ పాలడుగు నగేష్ లు అన్నారు,అనంతరం వారు మాట్లాడుతూ మనం మట్టి,గాలి, నీరు, కు నిత్యం సంబంధం కలిగి ఉన్నాం. ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదని మొక్కల రక్షణ, మొక్కలు పెంచే విధానం, ఔషద మొక్కల ఉపయోగం పై అవగాహణ కల్పించారు. ప్రతి పిల్లవానికి ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వచేయడం వంటి పలు అంశాలను పిల్లలకు అవగాహన కల్పించి పుడమి నాయకులను తయారు చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు విష్ణు వర్ధన్,మెంటర్ టీచర్ యం. వెంకటేశ్వర్లు , సిజిఆర్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ మామిడి శంకర్ , యంగ్ ఎర్త్ లీడర్స్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలో పాల్గొన్న ఎంపీడీవో





తెలంగాణ పత్రిక నవంబర్ (07)వట్టిపల్లి సంగారెడ్డి:–ఈరోజు నాగులపల్లి గ్రామంలో ఎంపీ ఓ ఖాజా నసీరుద్దీన్, ఎం.పీ.డీ.వో. శశిప్రభ.సమగ్ర కుటుంబ, సర్వే లో పాల్గొనడం జరిగింది ప్రతి ఇంటికి తప్పనిసరి స్టిక్కరింగ్ చేయాలి ఏ ఒక్క కుటుంబ వివరాలు కూడా మిస్ కాకుండా చూసుకోవాలని ఎం.పీ.డీ.వో .శశి ప్రభ సూచించారుఇందులో అంగన్వాడీ టీచర్ ఇంతియాజ్ మరియు సర్వే అధికారులు పాల్గొనడం జరిగింది అదేవిధంగా నాగులపల్లి గ్రామములో అంగన్వాడి సెంటర్లు సందర్శించడం జరిగింది గర్భిణీలకు పౌష్టిక ఆహారం అందించాలని చిన్నపిల్లలకు ఇవ్వవలసిన గుడ్ల విషయంలో ఏదైనా అవకతవకలు జరిగినా పిల్లలకు ఇవ్వాల్సిన బాలామృతం విషయంలోనూ అవకతవకలు జరిగిన తట్టుకునేది లేదన్నారు రోజుకు ఒక ఆకుకూర మరియు సాంబార్ రుచికరమైన భోజనం పెట్టాలని ఎంపీడీవో శశి ప్రభ సూచించారు ఏదైనా తప్పు జరిగితే ఊరుకునేది లేదని ఏవైనా కంప్లైంట్స్ వస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆ చర్యలకు పూర్తి బాధ్యత మీరే తీసుకోవాలని శశి ప్రభ చెప్పుకొచ్చారు ఈ అకస్మాత్తుగా తనిఖీలో యం పి ఓ ఖాజా నజీరుద్దీన్ పాల్గొన్నారు

# రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్లు

**-మంత్రి పొంగులేటి**
**-మొదటి విడతలో ఇచ్చేందుకు నిర్ణయం**
**-రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే అర్హులు-పంచాయతీ కార్యదర్శులు స్థానికంగానే నివాసం ఉండాలి**
**-పనిలో నిర్లక్ష్యం వహించే వారిపై వేటు వేయండితెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి** /ఖమ్మంరేషన్ కార్డు లేకపోయినా మొదటి విడతలో పేదోళ్లు, బహు పేదోళ్లు ఇలా కేటగిరిల వారీగా పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లు పొందేందుకు అర్హులవుతారని స్పష్టం చేశారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మంత్రి పొంగులేటి సోమవారం సమావేశమైయ్యారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై సంబంధిత అధికారులు, నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలని అప్పుడే స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారని పేర్కొన్నారు. గతంలోనూ ఈ విషయాన్ని చెప్పినట్లు గుర్తు చేశారు. వీలైనంత త్వరగా వారు పనిచేస్తున్న గ్రామంలోనే నివాసం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై నిర్ధాక్షిణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని.... పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా




ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆ అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాబోయే ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్డు, డ్రైనేజీల సమస్య తీరుతుందని.. అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సాయి బాబాదేవస్థానమునకు విరాళం అందజేత



పెబ్బేరు, నవంబర్ 07 ( తెలంగాణ పత్రిక)పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో ప్రసిద్ధంగా పూజలు అందుకుంటున్న శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం నంది దేవాలయ అభివృద్ధికై గురువారం,ఇదే పట్టణానికి చెందిన, ప్రముఖ వ్యాపారి బుసిరెడ్డి శివ ప్రసాద్ రెడ్డి, ధర్మపత్ని శిరీష, కుమారుడు వేదాన్ష్, పుత్రిక అన్నుకుటుంబ సభ్యులు బాబా వారి ఆలయమునకు (50,000/?) విరాళంగా ఇవ్వడం జరిగినది. ఇట్టి విరాళమును బాబా వారి ఆలయం లో జరిగే అభివృద్ధి కార్యక్రమంలకు ఉపయోగించమని వారు సాయి సేవ సమితి సభ్యులను కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు

## మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే

### రాష్ట్ర ప్రభుత్వ ఆశయమని స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

**(తెలంగాణ పత్రిక) నవంబర్ 7** మెదక్ జిల్లా ప్రతినిధిగురువారం రాయిన్ పల్లి ప్రాజెక్ట్ రాయిన్ పల్లి గ్రామములో 100% రాయితీ పై చేప పిల్లల విడుదల కార్యక్రమం మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మత్స్యశాఖ ఆధ్వర్యంలోఒక లక్ష 13 వేల 672 చేప పిల్లలను 1 లక్ష 80 వేల ఖర్చుతో చేప పిల్లలను విడుదల చేసినట్లు చెప్పారు.మెదక్ జిల్లాలో ఉచిత చేప పిల్లల పంపిణీ 100% రాయితీతో అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు జీవనోపాధి కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే ఆశయంగా పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని,మత్స్యకారులకు 5 లక్షల ప్రమాద బీమా చేశామనిమత్స్యకారులకు చేపలను అమ్మేందుకు 10 లక్షల విలువచేసే వాహనాలను 40% సబ్సిడీ తో అందిస్తున్నట్లుతెలిపారు. అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 66 లక్షల చేప పిల్లలను దాదాపు 82 చెరువుల్లో ఉచితంగా విడుదల చేయడం జరిగిందన్నారు.



మత్స్యకారులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు.చేప పిల్లలను పెంచి, వాటి ఉపాధిని పొందాలన్నారు. .ఈ కార్యక్రమంలోజిల్లా ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడుమానేగాళ్ళ రాంకిష్టయ్య,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీష్ హనుమంతరావు జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం,ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, అరి లక్ష్మణ్, మత్స్యశాఖసిబ్బంది సంతోష్, భరత్, దేవిడ్ మల్లేష్ జయరాం,యాదగిరి, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## కులం, మతం లేని వారికి 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 07(తెలంగాణ పత్రిక)**చార్వాక, జాతీయ సమన్వయ కర్త సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ కులం, మతం వెల్లడించనోళ్లకు స్పెషల్ కాలమ్ పెట్టాలని తెలంగాణ హైకోర్ట్ స్పష్టం చేయడాన్ని స్వాగతిస్తున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయం అని మార్పుకు నాంది అని అన్నారు. మంచి నిర్ణయం తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదో మైలురాయిగా నిలిచి పోయేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందుకు అన్ని విధాల సహకరించాలని అన్నారు. కులం, మతం పాటించని వారికి 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో కులం, మతం లేనివారికి ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా మరియు కులాంతర మతాంతర వివాహాలు చేసుకున్న వారికి సైతం ఇందులో చేర్చడం ద్వారా వారి పిల్లలకు అన్ని రకాలుగా ప్రభుత్వం అందదండలుగా నిలబడేట్లుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతోపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని వెంటనే తీసుకురావాలని తద్వారా




సమాజంలో కరుడుగట్టిన మూఢనమ్మకాలకు అమాయక ప్రజలు బలి కాకుండా ప్రభుత్వం మరియు చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకునే వీలుంటుందని తద్వారా శాస్త్రీయ సమ సమాజ నిర్మాణానికి దోహద పడుతుందని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్ తదితరులు పాల్గొన్నారు. పెండ్యాల సుమన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ఎస్ఎఫ్)

## మండల కేంద్రం లోని గ్రంధాలయం లో పాఠకులు

## ఎక్కువ మొత్తం లో వచ్చే విదంగా చొరవ చూపాలి

**ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,**

**తెలంగాణ పత్రిక అక్టోబర్ 7,(ములుగు జిల్లా ప్రతినిధి )**మంగపేట మండలం లో,రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %�‌% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క సూచనలతో ఈరోజు మంగపేట మండల కేంద్రం లోని గ్రంధాలయం ను పరిశీలించి అవసరం అయ్యే ఏదైనా కూడా ఆ సమస్య ను తన దృష్టి కి తీసుకొని రావాలని అదేవిధంగా రెగ్యులర్ గా వచ్చే పాఠకులకు మంచినీటి సౌకర్యం కల్పించి విరామ సమయంలో టీ కూడా ఇవ్వాలి అని అన్నారు అనంతరం మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ కి వెళ్లి ఇక్కడ వున్నా గ్రంధాలయం లో సుమారుగా 6000 వేల పుస్తకలు అందుబాటులో వున్నాయ్ పోటీ పరీక్షలలో కావొచ్చు, మహమహుల చరిత్ర లు కావొచ్చు, అన్ని





రకాల పుస్తకాలు వున్నాయ్ కావున ఈ యొక్క అవకాశం ను వినియోగించుకోవాలి అని అదేవిధంగా కళాశాల లోని సమస్య లపై రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్య కి పరిష్కారం అయ్యే విధంగా చూస్తాం అని హామీ నిచ్చిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీ బానోత్ రవి చందర్ ఈ కార్యక్రమం లో.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి అదేవిధంగా జిల్లానాయకులు,నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, అన్ని గ్రామాలలోనీ అధ్యక్ష %ఌ% ప్రధాన కార్యదర్శి లు తదితరులు హాజరయ్యారు.

## వర్గ పోరాటాలతో అస్తిత్వ పోరాటాలు

**ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది నేదునూరి జ్యోతిజాతీయ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 07(తెలంగాణ పత్రిక)**దేశంలో పెట్టుబడిదారీ భూస్వామ్య అవశేషాలతో ఫాసిస్టు పాలన అన్ని వర్గాల ప్రజలపై రాజ్యాంగ సంస్థలపై తీవ్రమైన పైశాచిక దాడులను దోపిడీ అణచివేతలను కొనసాగిస్తున్న నేపథ్యం లో వర్గ పోరాటాలతో అస్తిత్వ పోరాటాలు ఆత్మగౌరవ పోరాటాలు సామాజిక న్యాయ పోరాటాలు ఐక్య పోరాటాలు కొనసాగించవలసిన ఆవశ్యకత ఆసన్నమైందని నేదునూరి జ్యోతి తెలిపారు. ఎస్సం రాధా అధ్యక్షతలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా స్థాయి సమావేశంలో హాజరై మాట్లాడుతూ దళితులుగా వెనుకబడిన తరగతులుగా మహిళలుగా భిన్న సెక్షన్లుగా పోరాటాలు కొనసాగిస్తున్న సామాజిక శక్తులు వర్గ పోరాట శక్తితో మమేకమై పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనకు ఐక్యత పోరాటాలు అవసరమన్నారు దోపిడీ పాలకవర్గాల రాజ్యాధికారాన్ని కూలదోసి సమ సమాజాన్ని నిర్మించుకోవడం ద్వారానే మహిళా సమస్యలతో పాటు సకల సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని పేర్కొన్నారు శ్వేత సౌధంలో కమల హారిస్ ఓడిపోవడానికి పురుష అహంకార



ఆధిపత్య ధోరణి కారణం ఒకటి అని పేర్కొన్నారు భూమి సంపద దేశములోని ఆధిపత్య శక్తుల ఆధీనంలో చేరిపోయి సామ్రాజ్యవాదంతో జతకట్టి ప్రజా పోరాటాలని అణిచి వేయ చూస్తున్న పాలకులు అంతమయ్యే రోజు ఎంతో దూరం లేదన్నారు గ్రామస్థాయి నుంచి మహిళా సంఘాన్ని నిర్మించి మహిళా హక్కుల పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల శాంత, ఎస్ గంగా మణి, సాంబార్ సంతోష, ఎస్ శిరీష, , లక్ష్మి, స్వప్న, మాధవి మానస, దేవిక, శ్యామల, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ శాతం పెంచడంలో కృషిచేసిన మీడియా ప్రతినిధులకు అవార్డులు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):-** 2024 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంపొందించడంలో మీడియా నిర్వహించిన పాత్ర గుర్తించి అవార్డులు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2004 సంవత్సరం ఎన్నికలలో ఓటింగ్ శాతాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ టెలివిజన్ మీడియా, ఎలక్ట్రానిక్ రేడియో మీడియా, ఆన్లైన్ (ఇంటర్నెట్) సోషల్ మీడియా ప్రతినిధులకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అవార్డు ప్రధాన ఉత్సవం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలోని సంస్థలు, ప్రతినిధులు తాము చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, శిబిరాల పూర్తి వివరాలతో నామినేషన్లు సమర్పించాలని, ఈనెల 25వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించడం జరుగుతుందని తెలిపారు.



## ఎంసి డైరెక్టర్లుగా 4 గురు ప్రమాణ స్వీకారం..

**నూతన డైరెక్టర్లను సన్మానించిన కాంగ్రెస్ నేతలు..**





**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 7:**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మార్కెట్ యార్డ్ కమిటీ లో నెల్లికుదురు నుంచి గురువారం డైరెక్టర్లుగా నలుగురు ప్రమాణ స్వీకారం చేశారు.రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్,వరంగల్ ఎంపీలు బలరాం నాయక్,కడియం కావ్య,ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్,ఎమ్మెల్యేలు డాక్టర్ భూక్య మురళి నాయక్,అనుమాండ్ల యశస్విని రెడ్డి,డిసిసి అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి, పాలకుర్తి ఇన్చార్ జి ఆ నుమాండ్ల ఝాన్సీ రెడ్డి ప్రభృతులు హాజరై హాసినులైన తొర్రూరు ఏఎంసీ వేదిక నుంచి మండలంలోని రాజుల కొత్తపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తుల్ల నరేందర్, నైనాల సీనియర్ నాయకులు జాగిరి యాకసైలు యాదవ్,ఆలేరు సీనియర్ నాయకులు కాలేరు మల్లేశం,రత్తిరాంతండ యువ నాయకులు గుగులోతు భాస్కర్ నాయక్ లు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి మండలం నుంచి సీనియర్ నేత నాయిని సత్యపాల్ రెడ్డి,డీసీసీ నాయకులు కాసం లక్ష్మారెడ్డి,బాలాజీ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, ఇట్టె దేవేందర్ రెడ్డి, జిలకర యాలాద్రి,దాసరి ప్రకాష్, ఎల్లారెడ్డి,మౌనేందర్, మాదరి ప్రశాంత్ తదితర నాయకులు హాజరయ్యారు. అనంతరం డైరెక్టర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ డైరెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 7. తెలంగాణ పత్రిక**మాచారెడ్డి మండల కేంద్రం అక్కాపూర్ గ్రామంలో గురువారం రైతుల కోరిక మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ డైరెక్టర్ చింతల బుచ్చిరెడ్డి రైతులు కొనుగోలు సెంటర్లో నున్న సమస్యలను విన్న డైరెక్టర్ చింతల బుచ్చిరెడ్డి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని తెలపడం జరిగింది. వెంటనే అక్కడికి లారీలు వెళ్లడానికి రోడ్డు సరిగా లేనందున వెంటనే జెసిబి ని తెప్పించి చదును చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో పొన్నాల వెంకటరెడ్డి, గడ్డం బాబు, ముత్యాల వెంకటరెడ్డి, చంద్రం, రాజలింగం, నారాయణ, దుర్గయ్య చంద్రం బాల నర్సు అరిగే నర్సింలు, నీరటి స్వామి, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



## రాష్ట్ర స్థాయిపోటీలకు భీమారం విద్యార్థిని ఎంపిక

**మేడిపల్లి, భీమారం. నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)** భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న జవ్వాజి హారిక, కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన హ్యాండ్ బాల్ అండర్-14 క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరచి, హుస్నాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్ తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు పెసరి తిరుమలేశ్ మాట్లాడుతూ ఈ నవంబర్ 8 నుండి జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొననున్నట్లు తెలిపారు. జవ్వాజి హారికను ఉపాధ్యాయులు సాదుల ప్రసాద్, నరుకుల శ్రీధర్, నజీమా సాహెబా, ఎంఢి అఫ్జర్, కొప్పుల నరేందర్, కొక్కుల జయశ్రీ, నాగమల్ల రమేష్, మిస్సెని నీలిమ, చెరుకు సంధ్యారాణి, ఎస్సేరు రాణి,



నవ్య, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, ఏపిపి చైర్మన్, మాజీఉపసర్పంచ్, మాజీ ఎస్ఎంసి చైర్మన్, గ్రామ ప్రజలు తదితరులు అభినందించారు.

## మధిర నియోజకవర్గం లో రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 7):** మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచ నుంచి తిమ్మినేని పాలెం - తీర్థపురం క్రాస్ రోడ్డు వరకు నిర్మించనున్న 3.50 కోట్ల విలువైన రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



# తుంగతుర్తి ట్రైబ్ బాలుర గురుకుల పాఠశాలలో ధూమపానికి మద్యం, వ్యసనాలకు గురవుతున్న విద్యార్థులు

**తుంగతుర్తి : నవంబర్ 7. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి :** తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జి షేక్ జానీ. తుంగతుర్తి మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో ధూమపానం – మద్యపానం కు బానిసలు అవుతున్న విద్యార్థులు . ఈ పాఠశాలంటే ఆది నుండి చిన్న చూపే చూస్తున్న ఉన్నత అధికారులు. తుంగతుర్తి మండలంలోని స్థానిక బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులు రాత్రి సమయాలలో ధూమపానం మద్యపానం సేవిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఒకరోజు డ్యూటీ వాచ్మెన్ తమ విధులు నిర్వహిస్తుండగా విద్యార్థులు సిగరెట్ డబ్బాలు, మద్యం బాటిళ్లు గుర్తించారు. అంతేకాకుండా విద్యార్థులు ఉదయం వేకువ జామునే నిద్ర లేపుతున్న డ్యూటీ సిబ్బందిపై విచక్షణ రహితంగా మొదటి అంతస్తు పై నుండి చెప్పులు, రాళ్లు విసిరేసినట్లు సమాచారం. ఇది గమనించిన ప్రస్తుత ఇన్చార్జి ప్రిన్సిపల్ కట్టడి చేసే క్రమంలో విద్యార్థుల ను విచక్షణ రహితంగా కొడుతున్నాడు అంటున్నారు. గతంలో పనిచేసిన ఇన్చార్జి ప్రిన్సిపల్ రామన్నపేట నుండి వచ్చి ఈ పాఠశాలపై తగిన శ్రద్ధ చూపలేకపోవడం వల్ల కూడా ఒక కారణంగా భావిస్తున్నారు.హా హా హా హా ఒక సామాజిక వర్గానికి చెందిన పాఠశాల ఉపాధ్యాయులు కూడా వర్గాలు ఏర్పరుస్తున్నట్టు సమాచారం. ఇదే పాఠశాలలో గత 2015 వ సంవత్సరంలో ఒక విద్యార్థి ని తోటి విద్యార్థులు సామూహిక దాడులు చేయగా , విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు బదిలీ చేయడం జరిగింది. కావున గతంలో పనిచేసిన ఉపాధ్యాయులే మళ్లీ ఇదే పాఠశాలకు బదిలీపై రావటం వలన , ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయేమోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు.హా ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల పైన తగిన శ్రద్ధ చూపించకపోతే విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే ప్రమాదం కనబడుతుంది. అంతేకాకుండా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కూడా కొంతమందికి బేసిక్ విద్య కూడా రాని పరిస్థితి ఉన్నది. అంతా చదువుతున్న విద్యార్థులకు కూడాకొంతమందికి బేసిక్ విద్య కూడా రాని పరిస్థితి ఉన్నది.అందువలన ప్రస్తుత డ్యూటీ సిబ్బంది.విద్యార్థులపై తగిన శ్రద్ధ వహించి విద్యార్థుల అభ్యున్నతికై పాటుపడాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుకుంటున్నారు ఆగస్టు నెలలో ఈ పాఠశాలను సందర్శించడానికి వచ్చిన గురుకుల డిప్యూటీ సెక్రటరీ రెగ్యులర్ ప్రిన్సిపాల్ ని తప్పకుండా సెప్టెంబర్ నెలలో నియమిస్తామని



విద్యార్థుల తల్లిదండ్రుల అభివృద్ధికి కమిటీకి మాట ఇచ్చి మరిచారు కానీ గత ఆరు సంవత్సరాల నుండి ఇప్పటివరకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేక పాఠశాల అన్ని రకాలుగా వెనుకబడి పోతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున ఈ గురుకులంకు సంబంధించిన ఉన్నతాధికారులు తగిన చర్య తీసుకుని పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# రోడ్డుపై దాన్యం

## ఆరబోయరాదని పోలీసుల హెచ్చరిక



**చిన్నకోడూర్. తెలంగాణ పత్రిక. నవంబర్. 7**సిద్దిపేట జిల్లా, చిన్నకోడూరు మండలంలో రోడ్లపై ధాన్యం ఆరబోయరాదని. చిన్నకోడూరు పోలీసుల సూచన చిన్నకోడూరు మండలం,మెట్పల్లి గ్రామంలో రోడ్లపై దాన్యం ఆరబోయరాదని చిన్నకోడూరు ఎస్సై బాలకృష్ణ పలు రైతులకు సూచించారు. రోడ్లపై దాన్యం ఆరబోస్తే ప్రమాదాల బారిన పడుతున్నారని ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు ఎస్సై బాలకృష్ణ, బ్లూ కోర్టు సిబ్బంది, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించిన సఖీ జాతీయ మహిళా మండలి

## నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 7):–**మహిళలపై జరుగుతున్న దాడులను , మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం . భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మహిళలకు స్వేచ్ఛ , స్వాతంత్ర్యాలు లేవు అలాగే మహిళలమానప్రాణాలకు రక్షణ లేదు . పార్లమెంట్లో బలమైన చట్టాలు తేవాలి. మహిళల కోసం ప్రత్యేకమైన చట్టాలు తేవాలి . మహిళలకు రక్షణ లేని సమాజంలో మనం బ్రతుకుతున్నామా ? మూడు సంవత్సరాల పిల్లలపై కూడా మానభంగం జరుగుతుంటే మన చట్టాలు ఏం చేస్తున్నాయని బాధ కలుగుతుంది . మహిళలమాన ప్రాణ రక్షణకు ఉపయోగపడే చట్టాలు లేనప్పుడు భారతదేశంలో మన సోదరీమణులు భయం భయంతో బిక్కు బిక్కు మని బ్రతకాల్సిందేనా ? ప్రపంచ దేశాలలో క్రైమ్ రేట్ చాలా తక్కువ . భారతదేశంలో క్రైమ్ రేట్ 70 శాతం ఉన్నది . ఒక నిర్భయ , ఒక దిశ ఇన్ని చట్టాలు అమలులోకి వచ్చినప్పటికీ మహిళలకు రక్షణ లేని ఈ సమాజంలో భారత దేశంలో మనము ఏం చేస్తున్నట్లు అనే గ్రహించాల్సిన అవసరం ఉన్నది . మహిళలపై దాడి చేసిన వారిని , మానభంగం చేసిన వారిని , అత్యాచారం చేసిన వారిని దుబాయ్ , సింగపూర్లో పబ్లిక్ లో



ఉరి తీసినట్లుగా మన భారతదేశంలో కూడా ఉరితీయాలని సఖీ జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు అనికా గౌరి , రాయల సంధ్య , ఊటుకూరు సింధు , దిరిశాల ఉమా , గంగుల శ్రీదేవి , రేణుక , సౌజన్య , రమాదేవి , సున్నం దీప్తి , కల్వకుంట్ల శాంతి , ఎస్ నాగమణి , మహేశ్వర మాధవి , దుగ్గిరాల కోటేశ్వరి , వేగినాటి ఉమా , కేశవపట్నం రాజ్యలక్ష్మి , షేక్ చాంద్ బి , మల్లెం స్వరూప , రమణి , కొత్తగా వచ్చిన మహిళలు 10 మంది తదితరులు పాల్గొన్నారు

# కులగణనలో వడ్డెర వృత్తి దారులందరు పాలు పంచుకోవాలి

## -వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్

**ఇబ్రహీంపట్నం నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):–**రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామం,తుర్కగూడ గ్రామంలో కులగణనలో గురువారం రోజు వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ పాల్గొన్నారు.ఈ సంధర్భంగా పల్లపు విఘ్నేష్ మాట్లడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఫారంలో కాలమ్ నెం.20 నుండి 27వరకు చాలా జాగ్రత్తగా వహించాలని అన్నారు.కచ్చితంగా అందరు కుల వృత్తి (బండ కొట్టడం,మట్టి పని) అని చెప్పాలన్నారు.వడ్డెర వృత్తిదారులు బండ కొట్టే పని చేసిన,చెప్పేటప్పుడు పరువు కోసమో లేక గొప్ప కోసమో ఇతర పనులు అని చెప్పే అవకాశాలు ఉన్నాయని అన్నారు.పేదవారికి అందే ప్రభుత్వ ఫలాలు దూరమయ్యే అవకాశం ఉంటుంది అని,కనుక ఇట్టి విషయం పై లోతుగా ఆలోచించాలని అన్నారు.చదువుకున్న మేధావులు మిగతా వారికి తెలియజేయాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు పల్లపు సహదేవ్,పల్లపు బీరయ్య,పల్లపు మమత,పల్లపు





సుమతమ్మ,ఎస్ ఏఫ్ ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ నాయకులు మద్దెల శ్రీకాంత్,కులగణన ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

## అందించిన మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్

**తుంగతుర్తి : నవంబర్ 7. తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తుంగతుర్తి నియోజకవర్గం ఇన్చార్జిషేక్ జానీ.తుంగతుర్తి మండలం లోని వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమి చిన్నతనంలోనే తల్లిదండ్రులు మృతి చెందారు, ఆమె బాగోగులను తాత శిగ రాములు నానమ్మ చూసుకుంటున్నారు, చిన్నతనం నుండి సర్కారు బడిలో చదివి, వైద్యురాలు కావాలనే కోరికతో నీట్ పరీక్షకు హాజరై అత్యుత్తమ ర్యాంకు సాధించి మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీట్ సాధించింది., నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని గౌతమి కి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలు చూసిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ గారు ఈరోజు విద్యార్థిని గౌతమినీ కలిసి తక్షణ సాయంగా ?50,000/– (యాభై వేల రూపాయలు) ఆర్థిక సాయం అందజేసి, మరింత పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించి, నువ్వు మరొకరికి ఆదర్శంగా నిలవాలని అన్నారు, భవిష్యత్తులో అండగా ఉంటానని హామీ ఇచ్చారుకష్టకాలంలో తమకి అండగా నిలిచిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ గారికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని విద్యార్థిని గౌతమి కుటుంబ సభ్యులు తెలిపారు.





# ఫోర్ వీలర్ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్

# యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

## పెరుమాళ్ళ ప్రవీణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు

**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 08 :** ఫోర్ వీలర్ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త సమీపంలోని ఆ సంఘ కార్యాలయంలో నూతన అధ్యక్షుడిగా పెరుమాళ్ళ ప్రవీణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పెరుమాళ్ళ ప్రవీణ్ మాట్లాడుతూ ఫోర్ వీలర్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. యూనియన్ సభ్యులు అందరూ కలిసికట్టుగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. నా ఎన్నిక ఒక సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫోర్ వీలర్ డ్రైవర్స్ ను ఆదుకునేలా సహకరించాలని కోరారు. త్వరలోనే



పూర్తిస్థాయిలో కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జంగం మహేష్, ముజ్జుభాయ్ ,ప్రదీప్, కాసాని పాపయ్య, కప్పల ఉపేందర్, ఎస్.కె షారుక్, మొండి కత్తి వెంకన్న, గౌస్, బడుగుల చంద్రశేఖర్ ,కోడి సైదులు, గోదాల సైదులు ,మధు ,బాలు నాయక్ ,కరుణాకర్, బచ్చలకూరి ప్రసాద్ పాల్గొన్నారు.

# నీటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## - గ్రీన్ క్లబ్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్

**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 07 :** గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సృజన హైస్కూల్ నందు నీటి సంరక్షణ ప్రాముఖ్యత మన బాధ్యత అంశంపై వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ మాట్లాడుతూ మనకోసం భవిష్యత్ తరాల కోసం మనం ప్రతి ఒక్కరం విధిగా నీటి సంరక్షణ బాధ్యతని చేపట్టాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థి దశ నుండి నీటి సంరక్షణ ప్రాముఖ్యతని తెలియజేయడం కోసం వివిధ పాఠశాలల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, తల్లాడ రామచంద్రయ్య



కార్యక్రమం నిర్వాహకులు మిర్యాల ఉమ, కరస్పాండెంట్ మిర్యాల శ్రీనివాస్, ప్రిన్సిపల్ మిర్యాల రవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులకు గురి చేయొద్దు

## తాసిల్దార్ కృష్ణ





**వెల్దుర్తి నవంబర్ 07 తెలంగాణ పత్రిక**కొనుగోలు కేంద్రాలవద్దకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండాఅధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని వెల్దుర్తి తాసిల్దార్ కృష్ణ అన్నారు, గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ 15 మ్యాచ్ రు, వస్తేనే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఎవరు తొందరపడి ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోవద్దని అన్నారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని తెలిపారు, సన్న వరి ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ను అందిస్తుందని కనుక రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరలు పొందాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయ భారత రెడ్డి పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్..

## కుర్నవల్లి సొసైటీ చైర్మన్ ఐలూరు ప్రదీప్ రెడ్డి...

తెలంగాణ పత్రిక ఖమ్మం తల్లాడ నవంబర్ 7)తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ ఐలూరి ప్రదీప్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి సూచించారు ప్రభుత్వం రైతులకు పూర్తిగా అండగా ఉంటుందని దాన్ని కొనుగోలు కేంద్రంలో ఎలాంటి కోతలు ఉండకుండా జాగ్రత్తగా పాటించాలన్నారు సన్నారకం ధాన్యానికి 2320/– మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అందజేస్తుందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఆయన కోరారు కార్యక్రమంలో డైరెక్టర్లు శీలం వెంకటేశ్వర్ రెడ్డి, సేలం శ్రీనివాసరెడ్డి, సీఈవో ఒగ్గు నరసింహారెడ్డి, నాయకులు ఐలూరి శ్రీనివాస్ రెడ్డి గంటల వెంకటాచారి సేలం సత్యనారాయణ రెడ్డి ఐలూరి



శివారెడ్డి పోతురాజు వెంకటయ్య కట్ట దర్గయ్య,, దుళ్ళ జనార్ధన్, ఐలూరు వెంకట కోటి సత్యనారాయణ రెడ్డి ఐలూరు పిచ్చిరెడ్డి పాల్గొన్నారు

# గుగులోతు మల్సూర్ దశ దిన కర్మ సందర్భంగా

# నివాళులు అర్పించిన గుజ్జయుగంధర్ రావు



**తుంగతుర్తి : నవంబర్ 7. తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ.

తుంగతుర్తి మండలం లోని గుడితండ మాజీ ఎంపీటీసీ భర్త బి ఆర్ ఎస్ నాయకులు గుగులోతు మల్సూర్ గారి దశ దిన ఖర్మ సందర్భంగా హాజరై నివాళి అర్పించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంందర్ రావు .తదనంతరం గానుగుబండలో బి ఆర్ ఎస్ నాయకులు ప్రజాపక్షం విలేకరి గుండాగానీ సూర్యప్రకాష్ తల్లి చనిపోయినందనవారి చిత్రపటానికి నివాళి అర్పించినారు వారి వెంట పాల్గొన్న ఎక్స్ ఎంపీపీ తుంగతుర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, నాయకులు తునికి సాయిలు, గుండాగానీ రాములుగౌడ్ గుండాగానీ దుర్గయ్య,వీరన్న, శ్రీను,శ్రీహరి, గోపగాని వెంకన్న తదితరులు.

# మొబైల్, ఇంటర్నెట్ సేవలు విస్తరించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ నవంబర్ 7:తెలంగాణ పత్రిక** జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు విస్తరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి తో కలిసి బిఎస్ఎన్ఎల్, టీఫైబర్, పంచాయతీరాజ్, రోడ్డు భవనాలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, సివిల్ సప్లై అధికారులతో మొబైల్ ఇంటర్నెట్ సేవలు విస్తరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ అందించే అనేక రకాల సేవలు ఇంటర్నెట్ సౌకర్యంపై ఆధారపడి ఉన్నాయన్నారు. మొబైల్ ఇంటర్నెట్ సేవలు లేకపోవడంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో పేదలకు రేషన్ బియ్యం పంపిణీతో పాటు, పెన్షన్లు పంపిణీ లాంటి పథకాలు ఆలస్యమవుతున్నాయన్నారు. దీని నివారణ కోసం జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు మొబైల్, ఇంటర్నెట్ సౌకర్యాలు విస్తరించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. టవర్ ల ఏర్పాటు కోసం అటవీశాఖ అనుమతితో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ తీర్మానాలు, ఆర్వోఎఫ్ఆర్ అనుమతులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని తిర్యాని, బెజ్జూర్, దహెగాం, లింగాపూర్ మండలాల్లో కొన్ని టవర్ల నిర్మాణం పూర్తయిందని వాటికి వెంటనే కనెక్షన్లు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం జిల్లాలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన "చెకుముకి" టాలెంట్ టెస్ట్..

## ఉత్సాహంగా పాల్గొన్న బాలబాలికలు..





**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 7:**మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం లో జన విజ్ఞాన వేదిక( జె వి వి) ఆధ్వర్యంలో గురువారం8,9,10 తరగతుల బాల బాలికలకు సైన్స్ సంబరాలు చెకుముకి పరీక్షలు నిర్వహించారు.మండల కేంద్రం ఇనుగుర్తి హై స్కూల్,ఎస్సీ వెల్ఫేర్ బాలికల గురుకులం, కోమటిపల్లి,చిన్న ముప్పారం జడ్పిహెచ్ఎస్ లలో పరీక్ష నిర్వహించగా అధిక సంఖ్యలో స్టూడెంట్స్ టెస్టులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెవివి బాధ్యులు మాట్లాడుతూ ఒక్కొక్క స్కూలు నుంచి ప్రతిభ ఘనపరచిన ముగ్గురిని ఎంపిక చేసి ఈనెల 21న జరిగే మండల స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంఈఓ రూపా రాణి,జెవివి మండల అధ్యక్షుడు దార్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శి పొన్నం కవిత,చిన్నాల కట్టయ్య, గంజి వీరేటందర్ రెడ్డి,చంద్రమోహన్,ఆది చందు,అజయ్, యాకయ్య,ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ జయశ్రీ,శ్రీనివాస్,రవీందర్,మృత్యుంజయ్,స్వప్న,రవీందర్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీసీఐ ద్వారా మద్దతు ధరకే పత్తి కొనుగోలు

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలిబెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):–** సిపిఐ ద్వారా మద్దతు ధరకే పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, క్వింటాల్ పత్తికి 7521 రూపాయలు మద్దతు ధర చెల్లిస్తున్నందున రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూరు మండలం రేపల్లె వాడలోని శ్రీరామ జిన్నింగ్ మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా నిర్వహించే పత్తి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇద్దరు యువ పత్తి రైతులైన ప్రసాద్, రాము లను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ, రైతులు పత్తి కొనుగోలు కేంద్రానికి తేమ తక్కువగా ఉండి, చెత్తాచెదారం లేని, నాణ్యత గల పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి, మోసపోవద్దన్నారు. పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల చర్యలు తీసుకున్నారని తెలిపారు. అదేవిధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. వడ్లు, పత్తి కొనుగోల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్, సంబంధిత అధికారులు, జిన్నింగ్ మిల్లు యాజమాన్యం, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# విదేశాలలో పనిచేయుటకు దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా ఉపాధి కల్పనా అధికారి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):–** విదేశాలలో పనిచేయుటకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ఒక రిజిస్టర్ ఏజెన్సీ నుండి అర్హత, నైపుణ్యం కలిగిన సెమీ స్కిల్డ్ కార్మికులకు విదేశాలలో ఉపాధి కల్పించడం జరుగుతుందని, అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. టామ్ కామ్ వివిధ దేశాలలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఏజెన్సీ లతో భాగస్వామ్యం కుదుర్చుకుందని, ప్రస్తుతం జర్మనీలో అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. యుటిలిటీ వాహనాలు, కమర్షియల్ వాహనాల కోసం ఆటోమోటివ్ టెక్నీషియన్ల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్న, ప్రముఖ ఆటోమోటివ్ వాహన బ్రాండ్లతో 3 నుండి 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, వాహన మెకట్రానిక్స్ లో బ్యాచిలర్ డిగ్రీ, సంబంధిత రంగంలో కనీసం 3 సంవత్సరాల అనుభవంతో డిప్లొమా కలిగి ఉండాలని, 20 నుండి 40 సంవత్సరాల వయసు ఉండాలని తెలిపారు. అభ్యర్థులకు జర్మన్ భాష శిక్షణను ఎ1, ఎ2, బి 1, బి2 స్థాయిలకు అనుగుణంగా సౌకర్యం కల్పిస్తుందని, అభ్యర్థులు వివరాలకు %ష్ఖష్ఛ్.శీఎఉశీవ్.వశ్రీఖఅస్త్రుఅఖు.స్త్రశీజ.ఱఅ% లో సంప్రదించవచ్చని తెలిపారు.

# అక్రమంగా గ్రావెల్ తవ్వకాలను ఇసుక రవాణా చేస్తే ఉపేక్షించేది లేదు తాసిల్దార్ లక్ష్మీ రాజయ్య

**వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) నవంబర్ 7** ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల పరిధిలోని అంకన్న గూడెం గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా జెసిబి తో గ్రావెల్ తోలకాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారంతో స్థానిక ఎమ్మార్వో ఆదేశాలమేరకు ఆర్ ఐ సిబ్బందితో కలిసి అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్న జీసిబి ని సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో లక్ష్మి రాజయ్య మాట్లాడుతూ మండల పరిధిలోని అక్రమంగా గ్రావెల్,ఇసుక,రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని వారిపై చట్టపురమైన కేసులు పెడతామని ఈ సందర్భంగా తెలియజేశారు



# జిల్లా గ్రంధాలయంలో పాఠకులకు పూర్తి సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ నవంబర్ 7, తెలంగాణ పత్రిక** జిల్లా గ్రంథాలయంలో పాఠకుల కొరకు పూర్తి సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం గ్రంథాలయంలో పాఠకుల కొరకు పూర్తి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. భవనానికి విద్యుత్, శానిటేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని, సి. సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని, గ్రంథాలయం పరిధిలోని అన్ని కెమెరాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని, ఆర్. ఓ. ప్లాంట్ ద్వారా పాఠకులకు శుద్ధ జలాన్ని అందించాలని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. గ్రంథాలయంలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సంబంధం అయ్యే అభ్యర్థులకు అవసరమైన పత్రికలు, పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సదానందం, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఇంజనీర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెలిమిళ్ళలో వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం

## మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు
## - వ్యవసాయ మార్కెట్ చైర్మన్,వైస్ చైర్మన్
## -మున్సిపల్ పాలకవర్గం



**ఎబ్బేరు, నవంబర్ 07 ( తెలంగాణ పత్రిక)**పెబ్బేర్ మున్సిపల్ కేంద్రం, చెలిమిల్ల లో ఏర్పాటుచేసిన, మెప్మా ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గౌని ప్రమోదిని పాండేశ్వరి రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి , కౌన్సిలర్ గోపిబాబు, వివిధ పార్టీల నాయకులు,మహిళలు, రైతులు, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే స్టిక్కర్లను ప్రతి ఇంటికి అతికించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి





**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 07:**సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన ఇంటికి సర్వే నిమిత్తం వచ్చిన ఎన్యుమరేటర్ కు వివరాలను తెలియజేశారు. ఎన్యుమరేటర్ ఆయేషా హమీరా జిల్లా కలెక్టర్ ఇంటి నెంబర్,ఇంటి యజమాని, తదితర వివరాలను అడిగి తెలుసుకొని ఇంటికి అతికించే స్టిక్కర్ పై నమోదు చేశారు. వార్డు కోడ్,బ్లాక్ తదితర కోడ్ నెంబర్లు నమోదు చేసుకోన్న అనంతరం పూర్తి వివరాలను ఎప్పుడు సేకరిస్తారని జిల్లా కలెక్టర్ ఎన్యుమరేటర్ ను ప్రశ్నించగా, 9వ తేదీ నుండి మరో సారి ఇండ్లను సందర్శించి పూర్తి వివరాలను సేకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సంబంధించి ఎన్యుమరేటర్ తో ఉన్న స్టిక్కర్, మ్యాప్,ఐ డి కార్డ్,ఇతర ఫారం లను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నివాస గృహం గోడకు స్టిక్కర్ ను అతికించారు. నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్,సూపర్వైజర్ రోహిత్, తదితరులు ఉన్నారు

# ప్రాణం తీసిన కానిస్టేబుల్





**పత్రిక నవంబర్ (07)** అల్లాదుర్గం ఆందోల్ నియోజకవర్గం:– ఫోన్ పోయిందని కంప్లైంట్ ఇవ్వడానికి వచ్చిన వ్యక్తిపై కానిస్టేబుల్ చేయి చేసుకోవడంతో మనస్థాపానికి గురి చెందిన తలారి కిషన్ అనే వ్యక్తి సూసైడ్ నోట్ రాసి మరి నా చావుకు పోలీసులే కారణం అంటూ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ఈ ఘటన అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది కంప్లైంట్ ఇవ్వడానికి వచ్చిన వ్యక్తిపై చేయి చేసుకున్న కానిస్టేబుల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించారు మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకూ కదిలేది లేదని గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు

# శ్రీరాంపూర్ జిఎం ని కలిసిన ఐఎన్టియుసి నాయకులు

**నస్పూర్, నవంబర్ 07, (తెలంగాణ పత్రిక):** ఐఎన్టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో బ్రాంచ్ నాయకులు శ్రీరాంపూర్ ఏరియా నూతన జిఎం గా బాధ్యతలు స్వీకరించిన సూర్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు కలవేణ శ్యామ్, గరిగే స్వామి, భీంరావు, తిరుపతి రాజు, ఏరియా నాయకులు కొలిపాక సమ్మయ్య, నీలం సదయ్య, ఏల్పుల ప్రవీణ్, బొడ్డు ప్రభాకర్, వనదీప్, తోకల సురేష్, నంబయ్య, మహేష్, సందీప్, నవీన్సన్, మాదరవేణ, రాజేందర్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





# ఇంటి మేడపై గంజాయి మొక్కలు పెంపకం

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 07(తెలంగాణ పత్రిక)**ఇంటి మేడపై గంజాయి మొక్క లు పెంచుతున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం వరంగల్ శివ నగర్ కి చెందిన కుమార్ (60) సులభంగా డబ్బు సంపాదించడం కోసం ఇంటి మేడపై ఓ గృహ పరిశ్రమ తరహాలో పూల కుండీల్లో గంజాయి మొక్కలను పెంచుతున్నాడు సమాచారం అందుకున్న పోలీసులు యాంటీ డ్రగ్స్ టీం మత్తు పదార్థాలను పసిగట్టే పోలీసు జాగిలంతో మొక్కలను గుర్తించి నిందితుడిపై కేసు నమోదు చేశారు



# మానవత్వం చాటిన మహిళలు

భీమారం, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):–ఇటీవల అనారోగ్యంతో మరణించినమచ్చ విజయలక్ష్మి కూతురు అమ్ములుకు భీమారం మహిళా వాట్సప్ గ్రూప్ ద్వారా 30వేల రూపాయలను అమ్ములు పేరుపైన ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా భీమారం మహిళా వాట్సాప్ ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులకు అమ్ములు కృతజ్ఞతలు తెలిపారు.



# ఏం కొనేటట్టు లేదు - ఏం తినటట్టు లేదు..!?

**-కొందామంటే నకిలీ వస్తువులను గుర్తుపట్టలేము.**
**-తిందామంటే వెన్నులో వణుకు పుడుతోంది.**
**-బిర్యానీ పేరు తీస్తే చాలు వామ్మో బాబోయ్ అంటున్నారు.-రెస్టారెంట్ పేరు ఎత్తితే నేను రాను బిడ్డో అనేస్తున్నారు.-ఇంతకీ ఏది నకిలీ ఏది అసలు తేల్చుకోలేని సందిగ్ధంలో జనాలు.**
**కాలం చెల్లిన ఆహారాన్ని అందించి ఒకరి మరణానికి కారణమైన "గ్రిల్ నైన్" హెూటల్ సీజ్**


హోటల్ సీజ్ చేసాక మీడియాతో మాట్లాడుతున్న ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రత్యూష

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-7-తెలంగాణ పత్రిక:-** నవంబర్ రెండవ తేదీ ఆరోజు ఎవరు మర్చిపోని రోజు ఎందుకంటే నిర్మల్ పట్టణ కేంద్రంలోని మారెమ్మ గుడి ఎదురుగా ఉన్న గ్రిల్ నైన్ రెస్టారెంట్లో ఎప్పటిలాగే మాంసాహార భోజనం ప్రియులు కొంతమంది అక్కడే తిన్నారు మరి కొంతమంది ఇంటికి తీసుకువెళ్లి తిన్నారు అంతవరకు బాగానే ఉ న్నప్పటికీ.. ఒక్కసారిగా ఓ వార్త జిల్లా నలుమూలల క్షణాల్లో వ్యాపించిపోయింది. కారణం గ్రిల్ నైన్ రెస్టారెంట్లో మాంసాహారాన్ని ఆర్డర్ చేసుకొని తిన్నవారికి మరియు ఇంటికి తీసుకు వెళ్లి తిన్నవారికి వాంతులు విరేచనాలతో వారి వారి ప్రాంతాలలో ఉన్న ఆస్పత్రుల్లో ఫుడ్ పాయిజన్ అయ్యి ఒకరు పదిమంది మరొకరు 20 మంది మరొకరు ఐదుగురు జాయిన్ అయ్యారని వార్త చెక్కర్లు కొట్టింది. కట్ చేస్తే నవంబర్ రెండవ తేదీ శనివారం "గ్రిల్ నైన్" హెూటల్ ఫుడ్ తిన్నవారు మాత్రమే ఆస్పత్రుల్లో చేరారని తెలిసింది.





హైదరాబాదులో ఇలాంటి ఆహారాన్ని తీసుకొని ఓ మహిళ మృతి చెందిన ఘటన జరిగి నెలలు కూడా దాటలేదు అదే రీతిలో నిర్మల్ లోని ఈ రెస్టారెంట్లో మండి బిర్యానీ తిని వాంతులు విరేచనాలతో దాదాపు పదుల సంఖ్యలో జనాలు ఆసుపత్రుల పాలయ్యారు.ఒకరి మరణం-మరో ఇద్దరు విషమంఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పొచ్చేర గ్రామానికి సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాల కి చెందిన యాజమాన్యంలోని బైగా అనే ఉపాధ్యాయురాలు ఈనెల ఐదవ తేదీన పరిస్థితి విషమించి చనిపోయింది. మరో ఇద్దరు వేరే వేరే ప్రాంతాలకు చెందిన వారై ఉన్నప్పటికీ వారి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది.ఘటన జరిగిన 6 వ రోజు చర్యలు గ్రిల్ నైన్ రెస్టారెంట్లో తిన్న వారంతా వాంతులు విరేచనాలతో కొంతమంది ప్రభుత్వ మరి కొంతమంది ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న హెూటల్ యాజమాని అదే రోజు తన రెస్టారెంట్ ని మూసివేసి పరారీలో ఉన్నాడు. దీంతో పదుల సంఖ్యలో అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలై నరకం అనుభవిస్తున్న వారి కుటుంబ సభ్యుల ఆవేదన తెలియజేస్తూ మీడియాలో వరుస కథనాలు రావడంతో గురువారం ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రత్యూష విచారణ కొరకై నిర్మల్ కి చేరుకున్నారు. అప్పటికే హెూటల్ యజమానిపై బోథ్ లో కేసు నమోదు కాగా పరారీలో ఉన్న యజమానిని పట్టుకోవాలని పోలీసులకు ఫుడ్ ఇన్స్పెక్టర్ కోరడంతో గురువారం ఉదయం పట్టుకున్నట్లు ఆమె మీడియాతో తెలిపారు. మొదట హెూటల్ యజమాని వచ్చేవరకు అక్కడే ఎదురు చూశాక కొన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. కల్తీ ఆహారాన్ని ఎలా వినియోగిస్తారని ప్రశ్నించగా తాము ఎలాంటి తప్పు చేయలేదని ఆ యజమాని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశాడు. దీంతో అప్పటికే మూసి ఉన్న హెూటలను తెరవమని చెప్పడంతో సిబ్బంది హెూటల్ తలుపులు తెరిచారు దీంతో మున్సిపల్ కమిషనర్ తో పాటు ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రత్యూష లోనికి వెళ్లి చూసేసరికి రెస్టారెంట్ లో ఉన్న మొత్తం పాత్రలు వంటలకి వినియోగించే పదార్థాలు ఏవి అక్కడ కనిపించకపోవడం కొసమెరుపు ఏంటంటే ఆ రెస్టారెంట్ లోని ప్రతి పాత్ర మరియు బిర్యానీకి వినియోగించే వంట పాత్రలు అన్ని కడిగేసి శుభ్రం చేసి మరి పెట్టేశారు.వెతికితే దొరకలేదు-దొరికితే అందులో లేదుఆ రెస్టారెంట్లో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సైతం హెూటల్ పరిసరాలను వినియోగించే పదార్థాలను వంట పాత్రలను చిత్రీకరించే పనిలో ఉన్నప్పటికీ అన్ని శుభ్రం చేసి ఉంచడం ఇటు మీడియా వారిని సైతం అవాక్కయ్యేల చేసింది. ఏదో ఒకచోట కొన్ని వంట సామాగ్రి శుభ్రం చేయనివి మాత్రమే ఉంచి హెూటల్లో ఉన్న లేదా ఆహారాన్ని తయారు చేసేందుకు వినియోగించే కిరాణ సామాగ్రి, వండే వస్తువులను, తినే పదార్థాలను రెస్టారెంట్ యాజమాన్యం అక్కడినుండి మొత్తానికి మొత్తం మాయం చేయడం గమనార్హం. ఇదే విషయమై ఫుడ్ ఇన్స్పెక్టర్ సీసీటీవీ ఫుటేజ్ కావాలని యజమానిని కోరగా అప్పటికే సి సి టీవీ రికార్డు చేసే దృశ్యాలను ఆ రోజుకు సంబంధించిన వాటిని హార్డ్ డిస్క్ లో డిలీట్ చేసి ఉంచడం మరింత అనుమానాలకు తావిచ్చేలా చేసింది. అందుకే తనిఖీలలో ఏదైనా వెతుకుదాం అంటే దొరకలేదు దొరికిన హార్డ్ డిస్క్ లో శనివారం నాటి దృశ్యాలు నమోదు అయినప్పటికీ సీసీటీవీ ఫుటేజ్ హార్డ్ డిస్క్ ను రెస్టారెంట్ యజమాని తమ సిబ్బంది ద్వారా ఎందుకు బయటకు తీసుకెళ్లారు అన్నది ఇక్కడ ప్రశ్నార్థకంగా మారిన ప్రశ్న.ఇక మావంతు- బాధితుల్లో ఒక పోలీస్ కానిస్టేబుల్ సైతంఅలా గ్రిల్ నైన్ హెూటల్లో యజమాని ద్వారా వివరాలను నిర్మల్ మున్సిపల్ కమిషనర్ మరియు ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రత్యూష సేకరిస్తున్న సమయంలో పక్కనే ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరికొంతమంది అక్కడికి వచ్చి అదే రోజు నాడు తమ ఇంటి కుటుంబ సభ్యులతో పాటు మేము సైతం ఇందులోనే ఆహారాన్ని తిన్నామని ఇప్పటికీ తమ కుటుంబం ఆస్పత్రి నుంచి ఇంటికి వెళ్లలేదని ప్రాణాలు కాపాడుకునేందుకు గాను ఇంట్లో ఉన్న డబ్బులు సరిపోకపోగా ఒంటిపై ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి మరి ఆసుపత్రిలో బిల్లు చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలా ఒక్కొక్కరుగా అదే చోటుకి వచ్చి మీడియా ముందే ఫుడ్ ఇన్స్పెక్టర్ కి తమ గోడును వెళ్ళబోసుకుంటూ మీరు ముందే చర్యలు తీసుకుని ఉండి ఉంటే ఇలాంటి ఘటన జరగకపోయి ఉండేదని హెల్త్ డిపార్ట్మెంట్ లో పనిచేసే ఓ బాధితుడు హెూటల్ యజమానిపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఫుడ్ ఇన్స్పెక్టర్ పై సైతం కేసు వేస్తానని బాహాటంగానే మీడియా ముందు చెప్పేసాడు. అయితే ఈ బాధితుల్లో ఒక పోలీస్ కానిస్టేబుల్ సైతం అదే రోజు నాడు అందులో ఆహారాన్ని తిని అస్వస్థతకు గురయ్యాడని సమాచారం కానీ ఆయన ఎవరూ ఏంటి అనే వివరాలు మాత్రం బయటకు రానివ్వలేదు. దీంతో చేసేదేమీ లేక ఫుడ్ ఇన్స్పెక్టర్ మరియు నిర్మల్ మున్సిపల్ కమిషనర్ రెస్టారెంట్ యజమానిపై కేసు నమోదు చేయడంతో పాటు గురువారం పదుల సంఖ్యలో జనాలకి ఫుడ్ పాయిజన్ అయి ఆసుపత్రిలో చేరినందుకుగాను మరొక మృతికి కారకులుగా నిలిచినందుకుగాను రెస్టారెంట్ ను పూర్తిగా సీజ్ చేస్తున్నట్లు తెలిపారు.నాణ్యత ప్రమాణాలను పాటించండి ఫుడ్ ఇన్స్పెక్టర్-ప్రత్యూషప్రతిరోజు వచ్చి ప్రతి ఒక రెస్టారెంట్ ను కిరాణా దుకాణాలతో సహా హెూటల్ యజమానులతో సాయంత్రం సమావేశం నిర్వహించి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ అధికారులు సూచించిన విధంగా నాణ్యమైన సరుకులు అందివ్వడంతోపాటు హెూటల్ మరియు రెస్టారెంట్లలో కల్తీ లేని ఆహారాన్ని అందించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు లేనియెడల తప్పనిసరిగా కేసు నమోదు చేయబడుతుందని హెచ్చరించడంతోపాటు మరో మారు ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని తేల్చి చెప్పారు.పట్టణ మరియు జిల్లా ప్రజల అభిప్రాయాలునామమాత్రపు తనిఖీలను చేపడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చర్యలు తప్పవని చెప్పడం విడ్డూరంగా ఉందని అక్కడున్న స్థానికులతో పాటు జిల్లా ప్రజలు సైతం అభిప్రాయపడుతున్నారు. ఇవే చర్యలు ముందే తీసుకుని ఉండి ఉంటే ఇంత మంది అనారోగ్యబారిన పడటానికి కారణమై ఉండేవారు కాదని ఒకరి మృతికి బాధ్యులుగా అటు రెస్టారెంట్ యజమాని మరియు తనిఖీలు నిర్వహించిన అధికారులు గాని ఉండేవారు కాదని అభిప్రాయపడుతున్నారు. రోజుల తరబడి కల్తీ ఆహారాన్ని నిలువ చేసి కాలం చెల్లిన రంగులతో కూడిన ఆహార పదార్థాలను తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి రెస్టారెంట్, కల్తీ సామాగ్రిని విక్రయిస్తున్న కిరాణా దుకాణాలతో సహా పలు హెూటళ్లపై తనిఖీలు చేపట్టి కల్తీ వ్యాపారం కొనసాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు

**- సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ**

**తెలంగాణ పత్రిక సూర్యాపేటజిల్లా ప్రతినిధి నవంబర్ 08 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీఅన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో చేసినఅప్రజాస్వామిక విధానాలను విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. తాము అధికారంలోకి వస్తే గడీల పాలన ఉండదని ప్రజా పాలన ఉంటుందని చెప్పిన రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న నేటికీ ప్రజానీకానికి ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదన్నారు. తక్షణమే రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రానున్న రోజుల్లో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. హైదరాబాదులో హైడ్రా పేరుతోహడావుడి చేస్తూ ఆ పేరుతో అవినీతి అక్రమాలకు తెరలే పేరని విమర్శించారు. హైడ్రా పేరుతోపేదల ఇండ్లను కూల్చితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. హైడ్రాలో ఇల్లు కోల్పోతున్న పేదలకు నష్టపరిహారంతో పాటు పునర్వాసం కల్పించిన తర్వాతనే పేదల ఇళ్లను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలందరికీఇవ్వాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయడం సమంజసం కాదన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికిఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనిఅన్నారు. ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ప్రభుత్వమే కొనుగోలు ఇండ్లు నిర్మించాలని కోరారు. రాష్ట్రంలోఅధికారంలోకి రావాలనిబిజెపి,బిఆర్ఎస్ పార్టీలు గోటికాడి నక్కలాగా చూస్తున్నాయనిఅన్నారు.రానున్న రోజుల్లోరాష్ట్రంలోని 10 వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా విశాల ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. గ్రామస్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర మహాసభలు పూర్తిచేసి మహాసభల అనంతరం ప్రజా పోరాటాలకు శ్రీకారం చుడుతామన్నారు. రాష్ట్రంలోకాంగ్రెస్, బిజెపి, బి ఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా వామపక్షాలు ఎదగడం ఖాయమన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిత్య అవసర వస్తువుల ధరలను పెంచిపేద,మధ్యతరగతి ప్రజలపైతీవ్ర భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అధిక ధరలకు



వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోసిపిఐ (ఎం )జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుకో లిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, సిపిఐ (ఎం )జిల్లా కమిటీ సభ్యులుఎల్గూరి గోవింద్,వేల్పుల వెంకన్న,జిల్లపల్లి నరసింహారావు, దండ వెంకటరెడ్డి, పులుసు సత్యం,చిన్నపంగా నరసయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, సిపిఐ (ఎం) పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అఖండ జ్యోతి వాల్ పోస్టర్ ని ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగులేటి,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**పాలకుర్తి, నవంబర్ 07(తెలంగాణ పత్రిక):**శ్రీ సోమేశ్వరాలయం గుట్టపై ఈ నెల 15న నిర్వహించనున్న అఖండ జ్యోతి దర్శనం వాల్ పోస్టర్ను రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో కలిసి తొర్రూరులో, గురువారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే రామచంద్రనాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, అర్చకులు డివిఆర్ శర్మ మత్తగజం నాగరాజు, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, పాల్గొన్నారు.

## వరి కోతల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్**



**మందమర్రి, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):-**రైతులు వరి కోతలతో నాణ్యత ప్రమాణాలు పాటించాలని చెన్నూర్ ఏడిఏ బానోతు ప్రసాద్ సూచించారు. గురువారం ఆయన మండలంలోని సారంగపల్లి గ్రామంలోని రైతు పొలంలో రైతులతో సమావేశం అయి, పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి కోతల కోసం వినియోగించే హార్వెస్టర్ యంత్రంలో ఫ్యాన్ వేగం 18 ఆర్పీయం ఉండేలా చూసుకోవాలని, అప్పుడే తాలు, తప్ప లేని ధాన్యాన్ని పొందవచ్చునని, అదే విదంగా వరి సరిగా ఎండినప్పుడు మాత్రమే కోతలు చేపట్టాలని సూచించారు. వారి పంటను కోసిన అనంతరం ధాన్యంలో 14 నుంచి 17 శాతం కి మించకుండా




చూసుకోవాలని సూచించారు. అదేవిదంగా పత్తిలో 8 నుంచి 12 శాతం మాత్రమే ఉండాలని, ఎక్కువ తేమ ఉన్న యెడల పట్టాలపై పత్తిని సరైన తేమ శాతం వచ్చువరకు ఆరబెట్టాలన్నారు. తేమ శాతం ఎంత తక్కువగా ఉంటే అంత మద్దతు ధరలో పెంపు ఉంటుందని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా రైతులకు వరి సన్న రకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ పై అవగాహన కల్పించారు.అదేవిధంగా రైతు గౌస్ సాగు చేసిన శ్రీరామ సీడ్స్ వారి ఉష వరి రకాన్ని పరిశీలించి, పంట బాగుందని, గొలక, గింజలు బాగుండి, తాటాకు తెగులు తట్టుకుంటుందని, చౌడు భూముల్లో సైతం బాగా వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ముత్యం తిరుపతి, శ్రీరామ సీడ్స్ ఆర్ఎం మహేందర్ రెడ్డి, సేల్స్ ఇంచార్జ్ మహేందర్, రమేష్, రైతులు పాల్గొన్నారు.

## సగం వేతనంతో సింగరేణి కార్మికుడు బతకేదెలా...?

**మందమర్రి, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):-**ప్రభుత్వాలకు సింగరేణి కార్మికుల ఓట్లు మాత్రమే కావాలని, వారి బతుకు భరోసా పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని కార్మికుల సగం వేతనం ఆదాయ పన్ను రూపంలో మినహాయిస్తే, సింగరేణి కార్మికులు ఎలా బతుకుతారని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ ప్రశ్నించారు. గురువారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఐటి మినహాయింపునకై సింగరేణి కార్మికులు గత 20 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని, ఇది కార్మికుని పోరాటం కాదని, కార్మికుని బతుకు కోసం ఆరాటం అని తెలిపారు. రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి కార్మికులను సరిహద్దులో సైనికులతో పోల్చిన, ఆయన పదేండ్ల పాలనలో ఆదాయ పన్ను రద్దు చేయడంలో విఫలం అయ్యాడని, సింగరేణి ఆయనకు గుప్తనిధి లా అయిందని ఎద్దేవా చేశారు. కరోనా నుండి మొదలుకొని వరదలకు విరాళాలకు, మెడికల్ కళాశాలకు సింగరేణి డబ్బులేనని, 30 వేల విద్యుత్ బకాయిల సైతం సింగరేణి భరించేలా చేసి, చివరికి సింగరేణి కార్మికులకు జీతాలు ఇచ్చుకోలేని



పరిస్థితికి సింగరేణిని తీసుకువచ్చారని విమర్శించారు. మృత్యు కుహరం లాంటి భూగర్భంలో పని చేస్తున్న కార్మికులకు ఐటి ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గెలిచిన సంఘాలు చేసిన వాగ్దానం మేరకు కోలిండియా మాదిరి కనీసం పెర్క్ పై ఐటి ని రద్దు చేయాలన్నారు. కార్మికులు వేతనంలో సగం డబ్బులు కోల్పోతూ, సర్వ నాశనమవుతున్న పట్టించుకోని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర నాయకుడు వెల్డి సుదర్శన్, నాయకులు సదానందం, థామస్, ముఖేష్, చొప్పరి రామస్వామి లు పాల్గొన్నారు.

## నాగారం చెరువును సందర్శించిన కలెక్టర్

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 07(తెలంగాణ పత్రిక)**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని నాగారం చెరువును జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించారు అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు



## జ్ఞాన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కార్యక్రమం

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 07)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి ఉన్నత పాఠశాలలో సమాజంలో శాస్త్రీయ దృక్పథం. శాస్త్ర ప్రచారం పెంపొందించడం బాధ్యతగా స్వీకరించి చేస్తున్న సంస్థ జనవిజ్ఞాన వేదిక అని వేదిక ఉమ్మడి జిల్లా వ్యవస్థాపకులు సి. రామ రాజు పేర్కొన్నారు. ఈ రోజు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో వెంకట్రావుపల్లి ఉన్నత పాఠశాల స్థాయిలో జరిగిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ విజేతల బహుమతి ప్రధాన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించి. సైన్సు లో ప్రావీణ్యతను పెంచడానికి సృజనాత్మ శక్తిని వెలికి తీయడానికి శాస్త్రీయ ఆలోచనలు విద్యార్థులలో పెంచడానికి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు ఇట్టి కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, అధ్యక్షతన జరగగా సైన్స్ ఉపాధ్యాయులు జై నరసయ్య, కార్యక్రమాన్ని నిర్వహించారు. వేదిక ఉపాధ్యక్షులు డి శ్రీహరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు




# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలి

## -జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

ఇబ్రహీంపట్నం నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):-జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి,2024-25 సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు వీలుగా ఇప్పటి వరకు 39 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రైతులు పండించిన ధాన్యం గ్రేడ్- ఏ రకానికి రూ. 2320/-లు,సాధారణ రకానికి రూ. 2300/-లు అదే విధంగా సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూపాయలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.రైతులు ఆరబెట్టిన,చెత్త,తేమ లేకుండా ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా రైతులకు సూచించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు అవసరమైన గన్ని బ్యాగులను



అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో రైతులందరూ రైస్ మిల్లర్లతో అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో ఉంటూ వరి కొనుగోలును వేగవంతం చేస్తూ,ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరే విధంగా వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏ రోజు ధ్యానం అదే రోజు కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ యొక్క సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్,డిఆర్ఓ సంగీత,జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్,జిల్లా మేనేజర్ గోపికృష్ణ,వ్యవసాయ శాఖ అధికారి నర్సింహా రావు,మార్కెటింగ్ శాఖ అధికారి రియాజోద్దీన్,డిసిసిఓ సుధాకర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీలు..!

## - టర్నింగ్ ల పైన బారీ ఫ్లెక్సీలు పెడుతుంటే చోద్యం చూస్తున్న మున్సిపాలిటీ
## - మున్సిపల్ కమిషనర్ ఎం చేస్తున్నట్టు.. చర్యలుచేపట్టాలంటున్న ప్రజలు

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(తెలంగాణ పత్రిక):** సిద్దిపేట పట్టణంలోని వివిధ చౌరస్తాలో ఫ్లెక్సీల కారణంగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. మున్సిపల్ కార్యాలయంలో ఫ్లెక్సీలు తొలగించమని ఫిర్యాదు చేసినా మున్సిపల్ కమిషనర్, అధికారులు ఎవ్వరు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని ప్రశ్నార్థకంగా అంటున్నారు. అధికారులు స్పందించి ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల విక్టరీ చౌరస్తా



వద్ద ఫ్లెక్సీలు కట్టడంతో టర్నింగ్ ల మీద దారి కనిపించక వాహనదారులు ఢీ కొట్టుకొని గాయపడినారు. సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఫ్లెక్సీలు పెట్టడానికి పర్మిషన్లు ఇవ్వడం.. ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు కటితే పట్టించుకోక పోవటంపై పట్టణ ప్రజలు మండిపడుతున్నారు.

# ప్రజా పాలనలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం

## బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):-** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ ప్రజా పాలనలో నాణ్యమైన పౌష్టికాహారం అందనుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తెలిపారు. విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన సందర్భంగా జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గం తాండూరు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే వినోద్ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిని మరిపించేలా బలవర్ధకమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించేందుకు కొత్త డైట్ ని సిద్ధం చేసిందన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుతో విద్యార్థులకు మరింత మేలు చేకూరుతుందన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలను గత ప్రభుత్వం అరకొరగా పెంచి, నిర్లక్ష్యం వహించిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సంక్షేమానికి కట్టుబడి ఉ




న్నారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని తెలిపారు. యూనివర్సిటీలకు విసి ల నియామకంతో పాటు విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే దిశగా నూతనంగా యూనివర్సిటీకి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అదేవిధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుల జాతరను కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థిని, పై చదువుల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆర్థిక సహాయం

**మేడిపల్లి, నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)** మేడిపల్లి మండలంలోని కాచారం గ్రామానికి చెందిన న్యాత అక్షయ, తండ్రి నర్సయ్య వ్యవసాయం కూలిగా పనిచేస్తూ జీవనాన్ని సాగిస్తున్నాడు. చిన్నతనం లోనే తల్లిని కోల్పోయి ఇంటి బరువు బాధ్యతలున్నా, చదువుపై మక్కువతో ఎమ్.పి.హెచ్.డబ్ల్యూ లో ఉత్తీర్ణత సాధించింది. పై చదువులు చదవడానికి ఆర్థిక స్తోమత లేని కారణంగా చదువు కోవడం భారంగా మారింది. ఇట్టి విషయం తెలుసుకున్న భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి (6000), మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి (5000), మన్నెగూడెం మాజీ సర్పంచ్ తేలు నరేష్ (5000), మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్ (5000) స్పందించి పేద విద్యార్థి పై చదువుల కోసం ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అలాగే ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆర్థిక సహాయం అందజేసిన



కాంగ్రెస్ నాయకులకు ఆ కుటుంబం కృతజ్ఞతలు తెలియజేశారు. వారి వెంట స్థానిక తాజా మాజీ సర్పంచ్ చిట్యాల సురేష్, కాంగ్రెస్ నాయకులు దేశెట్టి గంగాధర్ రెడ్డి, అనుదీప్, సయ్యద్, లాజర్, మాజీ సర్పంచ్ జలంధర్, అజయ్, హరీష్, రాజేందర్, రాజేష్, అరుణ్ తదిరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులుగా శ్రీ పేరెల్లి శ్రీను

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 7):-** ఖమ్మం లో జరిగిన జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకుల సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కమిటీ సభ్యులు జాల్ అభిజిత్ దేవ్ , రాజు రెడ్డి లు పాల్గొన్నారు . వారి సమీక్షంలో జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులుగా పేరెల్లి శ్రీను , ఉపాధ్యక్షులుగా కొమ్మినేని వీరన్న ,



కోశాధికారిగా ఎస్.కె ఆఫ్రోజ్ లు ఎన్నికైనారు . అదేవిధంగా జిల్లా కార్యదర్శి కే. నవీన్ కుమార్ , జిల్లా సంయుక్త కార్యదర్శులు సిహెచ్ రాజేష్ కుమార్ , డి.కోటేశ్వరరావు , జిల్లా కోశాధికారి వి.పుల్లారావు , జిల్లా కార్యనిర్వాహక సభ్యులు కె.శైలజ , వై. శ్రీనివాసరావు , బి. కోటేశ్వరరావు , కే.వాణి , కే. శేఖర్ లను కూడా ఎన్నుకున్నారు . అనంతరం వచ్చిన జిల్లా అతిథి అధ్యాపకులు వారందరినీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

## మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్

**తెలంగాణ పత్రిక,వేములపల్లి నవంబర్ 07:**సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని మాజీ సర్పంచ్ సలహాదారుడు వల్లంపట్ల ప్రవీణ్ అన్నారు. వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన కోల వెంకటయ్య కు 17500, వీరబోయిన గంగమ్మ కు 18000,భీమనబోయిన గంగమ్మ కుటుంబ సభ్యులకు 60,000 లు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తుంది అన్నారు. ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి మాజీ వార్డ్ నెంబర్



మెరుగు జాని మండల నాయకులు సందీప్ నాయుడు పేరుమాళ్ళ నగేష్ నార్ల అజయ్ మెరుగు యాపేత్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కోల మల్లయ్య మెరుగు వినోద్ బిక్షమాచారి ప్రేమ్ సాగర్ గంగయ్య మెరుగు ఆరుణ్ తిమోతి శాలెం రాజు బచ్చు వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈగలు,దోమలతో, కలుషితమవుతున్న తినుబండారాలు

**చిన్న కోడూర్, నారాయణరావుపేట్. ( తెలంగాణ పత్రిక).** నవంబర్. 7సిద్దిపేట జిల్లా. నారాయణరావుపేట మండలం, గుర్రాల గొంది గ్రామంలో. కలుషితమవుతున్న తినుబండారాలు గుర్రాల గొంది గ్రామంలో రాజస్థాన్ హోటల్లో పలుమార్లు హెచ్చరించినప్పటికీ, నిర్లక్ష్యమైన సమాధానం ఇస్తూ తిను బండారాలలో చనిపోయిన ఈగలు దోమలు ఉన్నాయి ఇకనైనా అధికారులు స్పందించి విష జ్వరాల బారిన పడకుండా రాజస్థాన్ హోటల్లపై ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్న గుర్రాలకుంది గ్రామస్తులు



# కెనాల్ భూసేకరణ నోటిఫికేషన్ పై 3గ్రామాల్లో గ్రామసభలు

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్ అధ్యక్షతన సభలు..

**చిగురుమామిడి,నవంబర్ 07(తెలంగాణ పత్రిక):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి,ఇందుర్తి,బొమ్మనపల్లి గ్రామాల్లో గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ భూ సేకరణ నోటిఫికేషన్ పై కరీంనగర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువల నిర్మాణంలో భాగంగా సేకరిస్తున్న భూములకు రైతులు సహకరించాలని వారు కోరారు. డి-4 కుడి ప్రధాన కాలువలో భాగంగా సుందరగిరిలో 5ఎకరాలు,ఇందుర్తిలో 5ఎకరాలు, బొమ్మనపల్లి గ్రామంలో 22ఎకరాల భూమిని కాలువల కోసం సేకరించినట్లు గ్రామ సభలో రైతులకు వివరించారు. సేకరించిన భూముల్లో ఏమైనా పేర్లు తప్పుగాని, షెడ్లు, చెట్లు, సందేహాలు,సమస్యలు ఏదైనా ఉంటే రాతపూర్వకంగా తమకు అందజేయాలని వారు తెలిపారు. ఎవరు అధర్య పడద్దని అందరికీ




న్యాయం జరిగే విధంగా చూస్తామని అధికారులు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి తాహాశీల్దార్ ముద్దసాని రమేష్,డిటి నిఖిల రెడ్డి ,ఏఈ రాకేష్,ఆర్ఐ సంతోష్, గ్రామపంచాయతీ కార్యదర్శి పత్తెం మంజుల,పలు శాఖల అధికారులు,పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# మాలల కంటే మాదిగలే చాలా వెనకంజలో ఉన్నారు. మందకృష్ణ మాదిగ

## వర్గీకరణ ధర్మ యుద్ధ,సమావేశానికి భారీగా తరలివచ్చిన మాదిగలు.

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 8** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ధర్మారెడ్డి సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. సమావేశంలో ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం లేదని కేవలం కొందరి, స్వార్థ ప్రయోజనాల కోసం మాదిగల ఏబిసిడి రిజర్వేషన్ల వర్గీకరణను అడ్డుకుంటున్నారని అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు, తీర్పును కూడా మాదిగల రిజర్వేషన్ ఫలాలను దక్కకుండా చేస్తున్నారని, ధ్వజమెత్తారు. జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలలో ప్రభుత్వం విధించిన అన్ని కమిషన్లు కూడా ఏబిసిడి వర్గీకరణ జరగాల్సిందేనని నివేదికను సమర్పించిన కూడా, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటపై నిర్లక్ష్యం వహిస్తున్న రేవంత్ సర్కారుకు గట్టి ఎదురుదెబ్బ చవిచూస్తుందని హెచ్చరించారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ను జాతీయ కమిషన్లను గౌరవించి నేపరంగా వచ్చే ఏబిసిడి వర్గీకరణను తెలంగాణ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలియజేశారు

# ప్రభుత్వ పాఠశాలలో పిచ్చి మొక్కలను తొలగించాలి

**మందమర్రి, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):**-పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కే1ఏ ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి, విషపురుగులకు నిలయంగా మారిందని, వెంటనే పిచ్చి మొక్కలను తొలగించాలని ధర్మ సమాజం పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకులు నందిపేట రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో తరచు పాములు సంచరిస్తున్నాయని, దీంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను, చెత్తాచెదారన్ని తొలగించి,



పారిశుధ్యం మెరుగు పరిచి, విద్యార్థుల భయాందోళనలు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నాయకులు కల్లూరి క్రాంతి కుమార్ లు పాల్గొన్నారు.

# రెస్టారెంట్ యజమానికి పత్రాన్ని అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-7-తెలంగాణ పత్రిక:-** శనివారం నిర్మల పట్టణ కేంద్రంలోని గ్రిల్ నైన్ రెస్టారెంట్లో కల్తీ ఆహారాన్ని తిని చాలామంది తస్వస్థతకు గురవడమే కాకుండా ఒకరి మరణానికి కారణమైన హోటల్ యజమానికి ఆహార నియమాలను పాటించకుండా కల్తీ వస్తువులతో పాటు నియమ నిబంధనలు పాటించలేదని అందుకు బాధ్యులుగా గ్రిల్ నైన్ రెస్టారెంట్ ఉంటుందని ఫుడ్ ఇన్స్పెక్టర్ మరియు మునిసిపల్ కమిషనర్ తనిఖీలు నిర్వహించిన అనంతరం ఆ రెస్టారెంట్ ను అధికారులు సీజ్ చేశారు ఆ పత్రాన్ని ఆ హోటల్ యజమానికి అందించారు.





# మార్కెట్ కమిటీ చైర్మన్ ని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**తెలంగాణ పత్రిక నవంబర్ (07) వట్టిపల్లి సంగారెడ్డి:**-వట్టిపల్లి మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కొప్పుల లక్ష్మీ శేషారెడ్డి నీ కలిసి శుభాకాంక్షలు తెలిపిన న యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జొన్నాడ నాగరాజ్ యాదవ్ మరియు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి యువజన కాంగ్రెస్ వట్పల్లి గ్రామ అధ్యక్షులు జహంగీర్ మరియు సార ప్రవీణ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత నామినేట్ పదవులు నియమించడం ఎంతో సంతోషకరమని జొన్నాడ నాగరాజ్ యాదవ్ చెప్పుకొచ్చారు ఇలాంటి అవకాశాలు యువకులకు కూడా కల్పిస్తే ఇంకా అభివృద్ధి చేసే దిశగా యువకులు ముందుకు వస్తారని నాగరాజు యాదవ్ చెప్పుకొచ్చారు



# బీబీనగర్ పోలీస్ స్టేషన్ లో పోలీసు సేవల పరిశీలన సి పి సుధీర్ బాబు, ఐపీఎస్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ఆకస్మికంగా గురువారం బీబీనగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భనలో బీబీనగర్ ఇన్ స్పెక్టర్ ఎం ప్రభాకర్ రెడ్డి, బీబీనగర్ పీఎస్ ఎస్ ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు. అదే



సమయంలో పోలీస్ స్టేషన్ విజిట్ లో బాగంగా అక్కడికి వచ్చిన బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ విద్యార్థులను కలిసి వారికి విలువైన సూచనలు చేసారు.

# ప్రభుత్వ సమీకృత పథకాల అమలు సమర్ధవంతంగా నిర్వహించాలి

## పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ



**నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 07 తెలంగాణ పత్రిక):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ సమీకృత పథకాల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి జిల్లా అభివృద్ధి సమన్వయ, పరిరక్షణ కమిటీ త్రైమాసిక సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ, జాతీయ రహదారి 163లో భాగంగా ప్యాకేజీ 1లో 83 శాతంతో -31.4 కిలోమీటర్లు, ప్యాకేజీ 2లో (పెద్దపల్లి) 9.8 కిలోమీటర్లు మొత్తం 164 ఎకరాల సేకరణ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఎన్. హెచ్-363లో 42 కిలోమీటర్లు మంచిర్యాల జిల్లాలో పూర్తి అయి మెయింటెనెన్స్ లో ఉన్నారని, ఎన్. హెచ్.- 63 లో భాగంగా 4వ దశలో 35 కిలోమీటర్ల కొరకు లక్సెట్టి పేట నుంచి మంచిర్యాల వరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఇది గ్రీన్ ఫీల్డ్ హైవే అని తెలిపారు. బొక్కలగుట్ట నుండి మంచిర్యాల వరకు ఉన్న రోడ్డుని మార్చి లోపల పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 3 బస్తీ దవాఖానాలు, 100 పల్లె దవాఖానాలు, 1 మాతా శిశు ఆసుపత్రి, 1 ప్రభుత్వ ఆసుపత్రి , 1 డయాగ్నొస్టిక్ సెంటర్, 149 ఆరోగ్య ఉప కేంద్రాలు , 651 మంది ఆశ కార్యకర్తల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్నామని, జిల్లా ఆసుపత్రిలో ఏప్రిల్ నుండి 2 లక్షల 7 వేల 268 ల్యాబ్ టెస్టులు, 12 వేల 32 ఎక్స్రేలు, 13 వేల 689 అల్ట్రా సోనో గ్రామ్స్, 764 టిఫ స్కాన్లు చేయడం జరిగిందని, నేషనల్ హెల్త్ మిషన్ క్రింద సబ్ సెంటర్లు అలోకేషన్ కొరకు 11 కోట్లు అవసరం ఉందని తెలిపారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రీషియన్ శిబిరాలలో ఆశ కార్యకర్తల ద్వారా టి-హబ్ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల అవసరాలకు అనుగుణంగా సదరం శిబిరాలు నిర్వహించాలని, ప్రతి దివ్యాంగత్వానికి నెలకు 4 శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, మానసిక వైకల్యం, శారీరక అనారోగ్యం, అంధ, అంగవైకల్యం గల వారికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం కింద జిల్లాలో 747 పాఠశాలలో ఉన్నాయని, ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలలలో బియ్యం ప్రతి విద్యార్థికి ప్రతి రోజు 100 గ్రాముల ప్రాథమిక పాఠశాలకు, 150 గ్రాములు ప్రాథమికోన్నత పాఠశాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఫుడ్ టేస్ట్ రిజిస్టర్ ద్వారా ఆహారము తిని రుచి చూసి సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేయాలని, ప్రతి నెల తనిఖీ నివేదిక సిద్ధం చేయాలని, వసతి గృహాలు, పాఠశాలల్లో ఆహార నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా జిల్లాలో 504 పాఠశాల లలో, త్రాగునీరు, మూత్రశాలలు, మేజర్ మైనర్ రిపేర్, గ్రామీణ ఉపాధి హామీ కింద కాంపౌండ్ వాల్స్ నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం 1 నుండి 10వ తరగతి విద్యార్థులకు 3, 04,300 పుస్తకాలు, వీటితో పాటు నోట్ బుక్స్, రెండు జతల యూనిఫాం ఇవ్వడం జరిగిందని తెలిపారు. సమగ్ర శిక్ష ద్వారా బెల్లంపల్లి మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంనకు 2 కోట్ల 30 లక్షల రూపాయలతో, నెన్నెల మండల కేంద్రం లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయమునకు అదనపు తరగతి గదులు, ల్యాబ్ నిర్మాణం కోసం మంజూరు అయి నిర్మాణ దశలో ఉన్నాయని,వచ్చే సంవత్సరం ఈ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ వాళ్ళు క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. 500 జనాభా ఉండి 50 శాతానికి ఎక్కువగా గిరిజన జనాభా ఉన్న గృహాలలో 200 గృహాలకు విద్యుదీకరణ ఇవ్వవలసి ఉందని, కొత్తగా 3 సబ్ స్టేషన్లు అవసరం ఉందని తెలుపగా గ్రౌండ్ లెవెల్ లో తరచుగా




విద్యుత్ అంతరాయాలు జరుగుతున్నాయని, మండల వారీగా, జనాభా వారీగా విద్యుత్తు లేని కుటుంబాల వివరాలను నమోదు చేయాలని తెలిపారు. 6 అంగన్వాడీలు కేంద్రాలను అప్గ్రేడేషన్ కి ప్రతిపాదనలు పంపగా 2 పూర్తయ్యాయని, బెల్లంపల్లిలో పెయింటింగ్ వర్క్ నడుస్తుందని తెలిపారు. 150 మూత్రశాలలకు ప్రతిపాదనలు పంపగా అందులో 20 పూర్తి అయ్యాయని, 40 త్రాగునీరు కనెక్షన్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. బేటి బచావో - బేటి పడావో ద్వారా వచ్చిన నగదును అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ఉపయోగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 16 ఏజెన్సీల వారీగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు 32 వేల 9 ఉన్నాయని, జిల్లాలో 18 మండలాలకు గాను 423 చౌక ధరల దుకాణాలు ఉన్నాయని, జాతీయ ఆహార భద్రత కార్డులు, అంత్యోదయ ఆహార భద్రత యూనిట్ల కింద 47 వేల 279 ఉన్నాయని, ఆహార భద్రత కార్లు 89 వేల 876 ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ఆహార భద్రత కార్డులు ఆహార భద్రత కార్డులు 1 లక్ష 13 వేల 682 ఉన్నాయని, అన్నపూర్ణ కార్డులు 159 ఉన్నాయని తెలిపారు. రైతు సంక్షేమ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు గత సీజన్లో 286 ఉండగా, ఈ సీజన్లో 326కి పెంచడం జరిగిందని, నిబంధనల ప్రకారం ధాన్యాన్ని సిద్ధం చేసి, కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా వివిధ పద్ధతుల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎ రకం ధాన్యానికి కనీస మద్దతు ధర 2 వేల 30 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 20 వేల 466 జాబ్ కార్డులను జారీ చేయడం జరిగిందని, 2024-25 సంవత్సరంలో ఇప్పటి వరకు 93 వేల 932 కూలీలకు పని కల్పించడం జరిగిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో ఇప్పటి వరకు కల్పించిన పని దినాలు 136 శాతంగా ఉందని, చెల్లించిన సగటు కూలీ వేతనం 212 రూపాయల కాగా 100 రోజులు పూర్తి చేసిన కుటుంబాల సంఖ్య 1 వేయి 209 నమోదయిందని, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా కిరాణా, పికిల్ షాప్, అగ్రో రిలేటెడ్ షాప్స్, ఈవెంట్ మేనేజ్మెంట్, మీ-సేవ, క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ ద్వారా 1 లక్ష 14 వేల 636 మంది మహిళలు ప్రతి నెల సమావేశాలు నిర్వహిస్తూ వరకట్నం, అంటరానితనం, బాల్య వివాహాలు అరికట్టేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా రెండు విడతలలో 2 వేల 216 రెండు పడక గదుల ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 1 వేయి 206 పూర్తి చేయడం జరిగిందని, 96 ఇల్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలి

## డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

**గజ్వేల్,నవంబర్ 07,(తెలంగాణ పత్రిక):** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. కుల గణన స్వాగతిద్దాం సామాజిక న్యాయం సాధిద్దాం అని డిబిఎఫ్ అధ్వర్యంలో గురువారం గజ్వేల్ అంబేద్కర్ భవన్ లో కులగణన పై చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పి.శంకర్ మాట్లాడుతూకాంగ్రెస్ ఎన్నికల మ్యానిపెస్టోలో పొందుపరిచిన విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన కుల గణన సామాజిక న్యాయానికి నాంది అవుతుందన్నారు. కులగణనను చెస్తానని హమి ఇచ్చి ఎన్నికల హమిలకే పరిమితం కాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కర్ణాటకలో కులగణనను నిర్వహించి హమిని నిలబెట్టుకున్నారన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం సమగ్ర కుల గణనకు శ్రీ కారం చుట్టడం విప్లవాత్మక మైన చర్యలకు అడుగులు వేసి తద్వారా సామాజిక న్యాయ సాధనకు బాటలు వెస్తున్నారన్నారు. కుల గణన సామాజిక,ఆర్థిక, రాజకీయ,విద్య ఉద్యోగ సమగ్ర కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అయి తమ వివరాలను నమోదు చెసుకొవాలని పిలుపునిచ్చారు. సమగ్ర సర్వే పై ప్రజలకు అవగహన కల్పించాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో చేవెళ్ళ డిక్లరేషన్ పేరుతో ఎన్నికల హమిలో ఎస్సీ ఎస్టీ లకు ఇచ్చిన హమిలను నెరవేర్చె విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించాలని కోరారు. ముఖ్యంగా అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ప్రతికుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయ పథకం నేటికి ప్రారంభించలేదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి పథకాలకు శ్రీకారం చుట్టలేదు. ఎస్సీల రిజర్వేషన్ 18 శాతం పెంచుతామనె హమిని నేర వెర్చాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ ఎస్టీ లపై కులదూషణ అత్యాచారాలు ఆరికట్టడంలో అలసత్వం కొనసాగుతున్నదన్నారు. బాధితులకు నష్టపరిహారం, పునరావాసం చెల్లింపు లో గత ప్రభుత్వం అనుసరించిన జాప్యాన్ని ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నరు. విదేశాలలో ఉన్నత విద్యకు ఆర్థిక మద్దతు అందించే అంబేద్కర్ విద్యానిధి పథకం అమలు నత్తనడక నడుస్తున్నదన్నారు. ఈ పథకానికి పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా 40 లక్షలు ప్రతి విద్యార్థి కి చెల్లించాలని,పెండింగ్ లో వున్న సహాయాన్ని అందించాలని కొరారు. అదె విధంగా విద్యార్థులకు చెల్లించాల్సిన పెండింగ్ స్కాలర్ షిప్ లు,పీజు రియంబర్స్ మెంట్స్ చెల్లించకపొవడంతో విద్యార్థులు పై చదువులకు వెళ్ళడానికి ప్రవెట్ కళశాలల యజమాన్యాలు సర్టిఫికేట్ లు ఇవ్వకపొవడంతో నానా




అవస్థల పాలవుతున్నారన్నారు. దళితుల అభివృద్ధి సంక్షేమానికి మారుపేరైన కాంగ్రెస్ దళితుల అభివృద్ధి కి కట్టుబడి వుండాలని కొరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,తిర్మలపూర్ మాజీ సర్పంచ్ బిసి నాయకులు రాములు,సినియర్ దళిత నాయకులు బండారు లాలయ్య,జర్నలిస్ట్ పుట్ట రాజు,గణేష్,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు,బిఎస్ పి నాయకులు కనక ప్రసాద్,డిబిఎఫ్ నాయకులు కిరణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



**దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 07 (తెలంగాణపత్రిక):** అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్ అన్నారు. దుబ్బాక సమీకృత కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమిషనర్, తహశీల్దారు, ఎంపిడివోలతో సమావేశం నిర్వహించారు. దుబ్బాకలో జరుతున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ) వరిధాన్యం కొనుగోలుపై చర్చించారు

## కాంగ్రెస్ పార్టీ సుమారుగా 55 సంవత్సరాలు పరిపాలించింది కదా

# అపుడు ఎందుకు గుర్తుకు రాలేదు కులగణన రాహుల్ గాంధీ

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 07 తెలంగాణ పత్రిక** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం అప్పటి నుంచి కూడా కాంగ్రెస్ పార్టీ బీసీ వ్యతిరేక పార్టీయే ఎందుకంటే ఇప్పటివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ఒక్కరిని కూడా %ఎ%౯ సీఎం చేయలేదు 2023 తెలంగాణ లో కూడా కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ఇప్పుడు కూడా బీసీని సీఎం చేయలేదు బీసీలను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న నాటకం 2023 ఎలక్షన్ సమయంలో %ఎజూ% లు, %ఎశ్రీఖ% లు బీసీ లకు టికెట్ ఇచ్చినరో సమాధానం చెప్పాలి ఇచ్చిన కొని సిట్ల లో ఓడిపోయే చోట అవకాశం ఇచ్చి బీసీ లకు రాజకీయ సమాధి చేశారు కనీసం ఎలక్షన్స్ అయిన తర్వాత అయినా కూడా మంత్రివర్గంలో కూడా ఎంతమందికి బీసీలకు ప్రాతినిధ్యం ఇచ్చారు. అదేవిదంగా పార్లమెంట్ కు రెండు బీసీ లకు టికెట్ ఇస్తామని చెప్పిన రాహుల్ గాంధీ గ్యారంటీ ఏమైంది హైకోర్టు చెప్పేవరకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయలేదు అదేవిధంగా కార్పొరేషన్ పదవులల్లో కూడా బీసీలకు అన్యాయం చేశారు ప్రతి బడ్జెట్లో 20000 కోట్లు పెడతామని చెప్పి బడ్జెట్లో కేటాయింపులు చేయక, బీసీ కుల వృత్తుదారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదు జీవో నెంబర్ 29 తీసుకోని వచ్చి ఓపెన్ క్యాటగిరిలో 32% ఉండే విధంగా చేసింది మీరు కాదా దీనివల్ల బీసీ,ఎస్సీ,ఎస్టీలకు అన్యాయం జరుగుతా లేదా కాంగ్రెస్ పార్టీ చేసినా మరొక పెద్ద మోసం క్రిస్టియన్ మతంలోకి మారిన వారిని %దీజ-జ% చేర్చి మరియు %దీజ -జు% లో ముస్లింలలోని కొన్ని కులాలను చేర్చి బీసీ కులాలకు అన్యాయం చేసింది మీ పార్టీ కదా ఇప్పటికైనా బీసీ సమాజామ ఆలోచించండి కాంగ్రెస్ పార్టీ కేవలం తన స్వార్ధ రాజకీయాల కొరకు మాత్రమే పనిచేస్తుంది భారతీయ జనతా పార్టీకి మూడుసార్లు అవకాశం కల్పిస్తే ముస్లిం, దళిత, గిరిజన లు రాష్ట్రపతి చేసినాం అదేవిధంగా బీసీ ప్రధానమంత్రిని చేసినం సామాజిక న్యాయం కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం భారతీయ జనతా పార్టీ నినాదమే సబ్కాకా సాత్ సబ్కాకా విశ్వాస్ తో పనిచేస్తుంది.



# కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టిపిసీసీ అధ్యక్షునికి వినతి

**చేర్యాల, నవంబర్ 07, (తెలంగాణ పత్రిక):** గత పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న జలమండలి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను గురువారం ఐఎన్టియుసి అనుబంధ జలమండలి కాంగార్ యూనియన్ 1804 అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి ఆధ్వర్యంలో నేతలు కార్మికులు కలిశారు. హైదరాబాదులోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో రాజిరెడ్డి ఆధ్వర్యంలో కలిసిన నేతలు ఉద్యోగుల ప్రభుత్వ హెల్త్ కార్డ్స్ జారీ, ఖాళీగా ఉన్న 3000 పోస్టుల భర్తీ, అప్గ్రేడ్ ప్రమోషన్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ లాంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ స్పందించి త్వరితగతిన సమస్యలు పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రిని కలిసి కృషి చేస్తానని అన్నారు. 2013 సంవత్సరంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం 650 మంది కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసిందని ఆయన గుర్తు చేశారు. పరిష్కారం కొరకు కృషి చేస్తానని ఐఎన్టియుసి బలోపేతం చేస్తూ వచ్చే జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో జలమండలి కాంగార్ యూనియన్ను గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని ఆయన కోరారు. సమస్యల పరిష్కారం కొరకు హామీ ఇచ్చిన టీపీసీసీ అధ్యక్షునికి



మొగుళ్ల రాజారెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ భూమయ్య, కార్యదర్శి సురేష్ బాబు, ట్రెజరర్ సురేష్, నేతలు సీతయ్య, బిల్డర్ శ్రీనివాస్, జంగారెడ్డి, గణేష్, రఘు, నరేంద్ర కుమార్, అర్జున్, శ్రీనివాస్, బాలరాజు, భాషయ్య, వెంకటసుబ్బయ్య, జగన్మోహన్, ప్రసాద్, సుగుణాకర్ రెడ్డి, సంజీవ, మహమ్మద్ గౌస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారానికి"ఎఒ"కు పిలుపు లేదు..

## ప్రోటోకాల్ పాటించని ఎఎంసి అధికారులు..

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 7:ప్రభుత్వం తొర్రూరు మార్కెట్ యార్డ్ కు చైర్మన్,ఉప చైర్మన్ డైరెక్టర్ లను ఎంపిక చేయడంతో గురువారం వారు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారుల సమక్షంలో సంబంధిత ఎఎంసిలో ప్రమాణ స్వీకారం చేశారు. నెల్లికుదురు మండలం సైతం సంబంధిత వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధికే చెందుతుంది. కాగా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను ప్రమాణస్వీకారానికి ఆహ్వానించాల్సిన అవసరం ఉంది. నెల్లికుదురు మండలవ్యవసాయ అధికారి షేక్ యాస్మిన్ కు తొర్రూరు ఏ ఎం సి నుంచి ఆహ్వానం అందలేదని తెలిసింది. దీంతో ఆమె ప్రమాణ స్వీకారానికి వెళ్లలేదని సమాచారం. వ్యవసాయ మార్కెట్ యార్డు అధికారులు మండల వ్యవసాయ శాఖ అధికారిని ఆహ్వానించకపోవడం పట్ల మండలంలో అసహనం వ్యక్తం అవుతోంది.



# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన

## డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య



**పాలకుర్తి,నవంబర్ -7(తెలంగాణ పత్రిక ):** -పాలకుర్తి గ్రామానికి చెందిన మాదాసు శంకర్ తల్లి మాదాసు మల్లమ్మ స్వర్గస్తులైనందున వారి ప్రవీత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళి అర్పించి వారి



కుటుంబ సభ్యులను సుర సమ్మయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కేశోరాం కాంట్రాక్ట్ యూనియన్ మాజీ జనరల్ సెక్రటరీ కాల్వ అంజయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ తలారి శంకర్, దాడి పోచమల్లు, బడుగు మహేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చందు యాదవ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశంలోనే మొట్టమొదటి ఎత్తైన స్వర్ణగోపురం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిదే కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 7 ( తెలంగాణ పత్రిక )**శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని దేశంలోనే అత్యంత పరమ పావన క్షేత్రంగా తీర్చిదిద్దుతాం,%ఎ%మొత్తం 10 వేల చదరపు అడుగుల పనులకు గాను నేటి వరకు 1600 చదరపు అడుగుల బంగారు తాపడం సంబంధిత పనులు పూర్తి చేసినట్లు వెల్లడించిన మంత్రి, 15 నవంబర్, 2024 నుండి విమాన గోపురానికి బంగారు తాపడం అమర్చే పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేసిన మంత్రి సురేఖ,1 మార్చి, 2025 నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఉన్నందున ఈ లోపే పనులు పూర్తి చేయాలని ఈవోను ఆదేశించిన మంత్రి, బంగారు తాపడం పూర్తయిన తర్వాత విమాన గోపురానికి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహా కుంభాభిషేకం అనంతరం బ్రహ్మోత్సవాలను నిర్వస్తామని స్పష్టం చేసిన మంత్రి సురేఖ,రేపు సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట పర్యటన నేపథ్యంలో యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ (వైటిడిఎ), దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్షించిన మంత్రి సురేఖ,దేశంలోనే మొట్టమొదటి ఎత్తైన స్వర్ణగోపురం యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామిదే కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణలోని దేవాలయాలను పరమ పావన క్షేత్రాలుగా, ప్రశాంత నిలయాలుగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. రేపు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి, యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ చేపట్టిన పనుల పై సమీక్ష చేపట్టనున్న నేపథ్యంలో సచివాలయంలోని దేవాదాయ మంత్రిత్వశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ((ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ (ప్రాజెక్ట్స్) కెఎస్ శ్రీనివాస రాజు, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత్ కొండిబా, వైటిడిఎ వైస్ ఛైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషన్ రావు, దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ లు కృష్ణవేణి, జ్యోతి, ఆర్జేసి రామకృష్ణారావు, యాదగిరి గుట్ట ఈవో భాస్కర్ రావు, వైటిడిఎ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. యాదగిరి గుట్ట దేవాలయ సమగ్రాభివృద్ధికి యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ (వైటిడిఎ), దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల వివరాలను వైటిడిఎ వైస్ ఛైర్మన్ కిషన్ రావు, దేవాదాయ శాఖ ఈవో మంత్రి సురేఖ కి కూలంకషంగా వివరించారు. వైటిడిఎ ఆధ్వర్యంలో దేవాలయం, పరిసర ప్రాంతాల అభివృద్ధికి మొత్తం 1241.36 ఎకరాల భూమి సేకరించినట్టుగా వైటిడిఎ వైస్ ఛైర్మన్ కిషన్ రావు మంత్రి సురేఖకి తెలిపారు. యాదగిరి గుట్ట దేవాలయ భవిష్యత్ అవసరాల నిమిత్తం సేకరించాలనుకున్న 101.10 ఎకరాల భూమికి సంబంధించిన ఫైలు ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనుమతుల నిమిత్తం వారి కార్యాలయంలో వున్న విషయాన్ని వైస్ ఛైర్మన్ తెలుపగా, మరోసారి సమీక్షించిన తర్వాత భూమిని సేకరించేది లేనిది తెలియజేస్తామని మంత్రి సురేఖ వైస్ ఛైర్మన్ కు స్పష్టం చేశారు. అదే విధంగా గాలి గోపురం విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి పరిహారంలో భాగంగా అందించనున్న ప్రయోజనాల వివరాల పై మంత్రి సురేఖ ఆరా తీశారు. వీరిలో 162 మందికి అందించనున్న షెట్టర్ల వివరాలను మంత్రి సురేఖ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులు పూర్తి చేసి వాటిని లబ్ధిదారులకు అందించాలని నిర్దేశించారు. వైటిడిఎ కు కేటాయించిన మొత్తం బడ్జెట్, అందుబాటులో వున్న నిధులు, ఇప్పటికే నిర్ధారించి, పెండింగ్ లో వున్న పనులకు కావాల్సిన నిధులు తదితర వివరాలను వైటిడిఎ విసి కిషన్ రావు మంత్రి సురేఖకు వివరించారు. ఈ సందర్భంగా రేపు సీఎం సమీక్ష నేపథ్యంలో కచ్చితమైన వివరాలతో రావాలని మంత్రి సురేఖ వైటిడిఎ అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ దాతల విరాళాలతో చేపట్టిన వివరాలను యాదగిరి గుట్ట దేవాలయ ఈవో మంత్రి సురేఖ కి కూలంకషంగా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా దాతల నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో మార్గదర్శకాలను పాటించాలని మంత్రి సురేఖ ఈవోకు సూచించారు. దేవాలయ ఆదాయ, వ్యయాలు, ఆదాయ వనరులు తదితర అంశాల పై మంత్రి సురేఖ ఈవోను ఆరా తీశారు. విమాన గోపురం బంగారం తాపడం పనుల వివరాలను మంత్రి ఆరా తీయగా మొత్తం 10 వేల చదరపు అడుగుల బంగారం తాపడం సంబంధిత పనులకు గాను నేటి వరకు



1600 చదరపు అడుగుల పని పూర్తి చేసినట్లు ఈవో తెలిపారు. 15 నవంబర్, 2024 నుండి విమాన గోపురానికి బంగారు తాపడం అమర్చే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. బంగారు తాపడం నిమిత్తం 60 కిలోల బంగారం, గోల్డ్ ప్లేటింగ్ తయారీ, ఫిక్సింగ్ ఛార్జీలకు కలిపి మొత్తం రూ. 8 కోట్లను వెచ్చిస్తున్నట్లు వివరించారు. 1 మార్చి, 2025 నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఉన్నందున ఈ లోపే పనులు పూర్తి చేయాలని మంత్రి సురేఖ ఈవోను ఆదేశించారు. పనులు పూర్తయిన తర్వాత విమాన గోపురానికి సీఎం రేవంత్ రెడ్డి మహా కుంభాభిషేకం జరిపిన తర్వాత బ్రహ్మోత్సవాలను నిర్వస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. రేపు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో యాదగిరి గుట్ట దేవాలయాభివృద్ధి పై జరుగుతున్న సమీక్షా సమావేశంలో అన్ని వివరాలు సమర్పించాలని ఈవోను మంత్రి ఆదేశించారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి ప్రమాణ స్వీకారం

## రైతు ను రాజు చెయ్యడమే మా ధ్యేయం
## ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం 500 బోనస్ ఇచ్చి తీరుతాం
## ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
## పాలకుర్తి శాసన సభ్యులు హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి



తెలంగాణ పత్రిక : పాలకుర్తి/తొర్రూరుబీనూతనంగా ఎన్నికైన తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బట్టు నాయక్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని,ఝాన్సీ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, డోర్నకల్ నియోజకవర్గ



ఎమ్మెల్యే (ప్రభుత్వ విప్) రామ్ చంద్రనాయక్ , వరంగల్ ఎంపీ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి హనుమండ్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నాకు బాధ్యతలు అప్పగించినందుకు హనుమండ్ల ఝాన్సీ యశస్విని రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారందరికీ అభినందనలు తెలిపారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ చైర్మన్,వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసిన వారికి మరియు పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.నాకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిగా, జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా ఇచ్చి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు తెలంగాణ ప్రజలకు ఋణపడి వుంటానని అన్నారు.తెలంగాణ రాష్ట్రం శ్రీరామరాజ్యం కావాలని ప్రజలంతా



కాంగ్రెస్ పార్టీనీ గెలిపించి 11 నెలలు అవుతుంది అని అన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం 4.7 లక్షల 19 వెయ్యిలా కోట్ల అప్పుల రాష్ట్రంగా చేసిన ప్రభుత్వ టిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల క్షేమం కొరకే రోజు తపన పడుతున్న ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు.మొన్న బడ్జెట్లో దేశ చరిత్రలో ఎక్కడలేని విధంగా 72,000 కోట్ల రూపాయలను రైతన్నల కొరకు కేటాయించి సుమారుగా కొన్ని వేల కోట్ల రూపాయలు రైతుల కోసం కేటాయించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.7800 కోట్ల రూపాయలు రైతుబంధుగా ఎన్ని ఎన్నికల ముందు ఏదైతే మాట ఇచ్చామో అదేవిధంగా 18 కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది అన్నారు. కానీ గత టీఆర్ఎస్ ప్రభుత్వం మిగతా 13 కోట్ల రూపాయలు మింగారని బావ బామ్మర్దులు ఇద్దరు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం పై గుడ్డ కాల్చి మీదేస్తున్నారు అని అన్నారు. ఎవరు ఎన్ని చేసినా కూడా ఎలాంటి అడ్డంకులనైనా ఎదుర్కొని రైతుల





కోసం తల తాకట్టు పెట్టైనా 9.13 కోట్ల డిసెంబర్ 9 తారీకు లోపు రైతులకు రుణమాఫీ చేస్తాం అని అన్నారు. ఎల్లప్పుడూ రైతుల క్షేమం మే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కార్డియాక్ స్టెంట్ ప్రక్రియలో టచ్ మరో అద్భుత విజయం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):–** జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టచ్ ఆసుపత్రి మరో అద్భుతమైన విజయాన్ని సాధించి, తన వైద్య సేవలలో మరో మైలురాయిని చేరుకుంది. ఇటీవల ఆసుపత్రిలోని నిపుణులైన కార్డియాలజిస్టులు ఇతర ఆసుపత్రులలో తిరస్కరించబడిన సంక్లిష్ట కార్డియాక్ స్టెంట్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం మాట్లాడుతూ, టచ్ ఆసుపత్రిలోని డాక్టర్ రాజేష్ బుర్కుండే నేతృత్వంలోని కార్డియాలజిస్టుల బృందం, కేసు సంక్లిష్టత ఉన్నప్పటికీ, తమ నైపుణ్యంతో రోగి జీవితాన్ని రక్షించారు. ఈ విజయం, హై రిస్క్ కేసులను నిర్వహించడంలో ఆసుపత్రి నిబద్ధతను నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుందని తెలిపారు. రోగి ఇప్పుడు కోలుకుంటున్నారని, త్వరలోనే ఆయన పూర్తిగా కోలు కుట్టారని తెలిపారు. టచ్ ఆసుపత్రి ఈ విజయం జిల్లా ప్రజలకు అందుబాటులో, సరసమైన, ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణను అందించాలనే



ఆసుపత్రి లక్ష్యాన్ని బలపరుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రోగి తన ప్రాణాన్ని కాపాడినందుకు టచ్ ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 108 లో ఈఎంటి ల ఉద్యోగ అవకాశాలులి

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 07 తెలంగాణ పత్రిక**ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ 108 లో ఉద్యోగాల నియామకాల కోసం ఇంటర్వ్యూ ని శనివారం నాడు నిర్వయించనున్నట్లు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ గాధం మధుకుమార్ జిల్లా కోర్డినేటర్ తిరుపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లోని 108 అంబులెన్స్ కార్యాలయం లో ఇంటర్వ్యూ కొనసాగుతదని చెప్పారు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాల తో పాటు జీరాక్స్ పత్రాలను తీసుకురావాలని సూచించారు వయస్సు 22 నుండి 30 సంవత్సరాలు ఉండాలని అర్హత: బిఎస్సి లైఫ్ సైన్స్,



బి ఫార్మసిస్ట్,డి ఫార్మసిస్ట్, జిఎన్ఎమ్ ,డి ఎం ఎల్ టిఉండాలని పేర్కొన్నారు 91007991538074652252

# మార్కెట్ కమిటీ చైర్మన్ ని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**తెలంగాణ పత్రిక నవంబర్ (07) వట్టిపల్లి సంగారెడ్డి:–**వట్టిపల్లి మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కొప్పుల లక్ష్మీ శేషారెడ్డి నీ కలిసి శుభాకాంక్షలు తెలిపిన న యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జొన్నాడ నాగరాజ్ యాదవ్ మరియు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి యువజన కాంగ్రెస్ వట్పల్లి గ్రామ అధ్యక్షులు జహంగీర్ మరియు సార ప్రవీణ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత నామినేట్ పదవులు నియమించడం ఎంతో సంతోషకరమని జొన్నాడ నాగరాజ్ యాదవ్ చెప్పుకొచ్చారు ఇలాంటి



అవకాశాలు యువకులకు కూడా కల్పిస్తే ఇంకా అభివృద్ధి చేసే దిశగా యువకులు ముందుకు వస్తారని నాగరాజు యాదవ్ చెప్పుకొచ్చారు

# బీజేపీ క్రియాశీల సభ్యత్వం స్వీకరణ

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 07, (తెలంగాణ పత్రిక):** బీజేపీ క్రియాశీలక సభ్యత్వాన్ని గురువారం రాష్ట్ర నాయకులు స్టేట్ ఐటీ సెల్ కన్వీనర్ వెంకటరమణ చేతుల మీదుగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న బారు అరవింద్ బీజేపీ గజ్వేల్ మండల పార్టీ ఉ పాధ్యక్షులు బారు అరవింద్.



# ఉమ్మడి జిల్లాలో నిరుపయోగంగా స్థలాలు!

పెద్దపల్లి : పరిశ్రమల స్థాపనతో కొత్త జిల్లాల్లో అభివృద్ధిని పరుగు పెట్టించాలని గత ప్రభుత్వం చేపట్టిన ప్రణాళిక కార్యరూపం దాల్చలేదు. ఆశించిన మేర ఔత్సాహికులు ఆసక్తి చూపకపోవడం, స్థానికుల నుంచి వ్యతిరేకతతో ఉమ్మడి జిల్లాలో కొత్త పరిశ్రమలేవీ అందుబాటులోకి రాలేదు. ఆహారశుద్ధి పరిశ్రమలతో వ్యవసాయ ఉత్పత్తులకు స్థానికంగానే గిట్టుబాటు ధర లభిస్తుందని భావించినప్పటికీ టీఎస్ ఐపాస్‌లో నిబంధనలు కఠినతరంగా ఉ ండటం, పరిశ్రమలకు స్థలాలు కేటాయిం చడంపై వ్యతిరేకత రావడం పారిశ్రామికీకరణ ప్రక్రియకు అవరోధంగా మారాయి. ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వం 1500 ఎకరాల భూమిని గుర్తించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా ఈ దిశగా ముందడుగు పడాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కరీంనగర్ జిల్లాలో ఒబులాపూర్, సిరిసిల్లలో నర్మాల, జగిత్యాలలో స్తంభంపల్లి, మెట్లచిత్తాపూర్, పెద్దపల్లి జిల్లాలో ర్యాకల్‌దేవ్‌పల్లి గ్రామాల్లో ప్రభుత్వ భూములను గుర్తించారు.అతి తక్కువగా ఎలిగేడు మండలం ర్యాకల్‌దేవ్‌పల్లిలో 110 ఎకరాలు, అత్యధికంగా చిగురుమామిడి మండలం ఒబులాపూర్‌లో 500 ఎకరాల స్థలాన్ని అధికారులు గుర్తించారు. గంభీరావుపేట మండలం నర్మాలలో చిరుతిళ్ల పరిశ్రమ కోసం భవనం పూర్తయినా ఉత్పత్తి ప్రారంభం కాలేదు.స్థానికంగా వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పరిశ్రమలను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు.పలువురు ఔత్సాహికులు ఆసక్తి కనబరిచినప్పటికీ మార్కెటింగ్ సమస్యతో వెనుకడుగు వేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఆహారశుద్ధి రంగంలో



ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన పలు సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా యూనిట్లు ఏర్పాటు చేసుకోవడం.. అక్కడి కంటే అత్యుత్తమ మార్కెట్ ఏర్పాటు చేసుకునే సామర్థ్యం స్థానికంగా లేకపోవడంతో పరిశ్రమలు ఏర్పాటుకు నోచుకోలేదు. ఉమ్మడి జిల్లాలో 500కు పైగా బియ్యం మిల్లులున్నాయి. వీటిలో వాణిజ్య తరహా ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం అందించాలి. బియ్యం తయారు చేసే మిల్లుల్లోనే ఇడ్లీ రవ్వ, బియ్యం రవ్వతో పాటు బియ్యం ఆధారిత ఇతర ఉత్పత్తుల తయా రీకి ఊతం అందించాలి. జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచి మార్కెటింగ్ వసతి కల్పించాలి. మామిడి పల్ప్ తయారీని ప్రోత్సహించి విక్రయ సౌకర్యాన్ని అందుబాటులోకి తేవాలి. సింగరేణి సంస్థతో పాటు జిల్లాలోని బియ్యం మిల్లులు, ఇతర పరిశ్రమలకు అవసరమైన ఉత్పాదక సామగ్రిని తయారు చేసే అనుబంధ పరిశ్రమలకు ఊతమివ్వాలి.

## "నేడు వైరా మండలంలో పర్యటించనున్న శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్"



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 7): శుక్రవారం నాడు ఉదయం 08:00 గంటలకు వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామం నందు కులగణన సర్వే అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారు లిగొ,,శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ లి ఈ కార్యక్రమానికి మండల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరు మనవి

# 24 గంటల్లో కిడ్నప్ కేసును చేధించి మహిళను సురక్షితంగా ఇంటికి చేర్చిన వేములవాడ పట్టణ పోలీసులు

**- స్పెషల్ టీం ఏర్పాటు చేసి మహారాష్ట్ర లో ఇద్దరు కిడ్నాపర్స్ అరెస్ట్ చేసిన వేములవాడ పోలీసులు.**

**- వివరాలు వెల్లడించిన వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.**

**వేములవాడ , తెలంగాణ పత్రిక నవంబర్ 07**:మీడియా సమావేశంలో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...వేములవాడ పట్టణ పరిధిలోని కోడిముంజ ఆర్%ఆ% ఆర్ కాలానికి చెందిన పల్లపు శ్రీను వెంకటేష్ మహారాష్ట్రకు చెందిన లాలు నాగోరావ్ దయారంగలోడ్ మరియు మరి కొంతమంది వ్యక్తులు కూలి పనులు చేయడానికి లేబర్ల కోసం ఒప్పందం చేసుకొని లాలు నాగోరావ్ దయారంగ లోడ్ వద్ద పల్లపు శ్రీను డబ్బులు తీసుకొని లేబర్లను పంపకుండా వారి మధ్యలో లేబర్లకు సంబంధించి డబ్బులు విషయంలో గొడవలు రావడంతోపల్లపు శ్రీను వద్ద ఎలాగైనా డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశ్యంతో లాలూ నాగోరావ్ దయారంగ లోడ్,అతని భార్య పంచతుల,మరో నలుగురు వ్యక్తులు కోడిముంజకు నిన్నటి రోజున చేరుకొగా ఇంటి వద్ద పల్లపు శ్రీను లేకపోవడంతో అతని తల్లి అయిన భీమాబాయి ని కిడ్నాప్ చేసి మహారాష్ట్రలోని నాందేడ్ కు తీసుకెళ్లారు. భీమా బాయి మనమడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రెండు బృందాలు నాందేడ్ కు వెళ్లడం జరిగింది.అక్కడ పోలీసులు సహకారంతో ఈ రోజు ఇద్దరు నిందుతులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ తరలించడాం జరిగిందని ,మరో నలుగురు పరారీలో ఉన్నట్లు సిఐ పేర్కొన్నారు.24 గంటల్లో కిడ్నప్ కేసును




ఛేదించి మహిళను సురక్షితంగా ఇంటికి చేర్చిన వేములవాడ పట్టణ పోలీస్ వారిని అభినందించిన జిల్లా ఎస్పీ తెలిపారు.

# త్వరలో చేర్యాలలో కోర్టు పనులు ప్రారంభం

**- సిబ్బందిని కేటాయిస్తూ జీవో విడుదల**

చేర్యాల, నవంబర్ 07, (తెలంగాణ పత్రిక):ఎట్టకేలకు చేర్యాలలో కోర్టు ప్రారంభం కావడానికి మార్గం సుగమం కాగా ఇందుకు సంబంధించి సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం గురువారం జీవోను జారీ చేసింది. ఈ సందర్భంగా చేర్యాల సీనియర్ న్యాయవాది, బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు భూమి గాని మనోహర్ తెలంగాణ రాష్ట్ర లా సెక్రటరీ చేతులమీదుగా కోర్టుకు సంబంధించి సిబ్బంది కేటాయింపు జీవో కాపీని విడుదల చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ చేర్యాల చిరకాల కోరిక అయిన కోర్టు, సిబ్బంది కేటాయింపు జరగడం హర్షనీయమని అన్నారు. చేర్యాలలో జూనియర్ సివిల్ జడ్జ్ కం జ్యూడిషియల్ మ్యాజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు కు సంబంధించి 27 మంది సిబ్బందిని కేటాయిస్తూ జీవో జారీ చేశారు. ఇందులో జూనియర్ సివిల్ జడ్జ్, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్ ఒక్కొక్కరిని, ఏడుగురు జూనియర్ అసిస్టెంట్ లను, ఇద్దరు టైపిస్టులను, ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్ లను, ఒక ఎగ్జామినర్ను, ఒక కాపీస్ట్ ను, ముగ్గురు ప్రాసెస్ సర్వర్లను, ఒక రికార్డు అసిస్టెంట్ ను, ఐదుగురు అటెండర్ లను నియమిస్తూ జీవో జారీ చేయడం జరిగింది. అయితే కోర్టు ఎప్పటినుంచి ప్రారంభం అవుతుందనే విషయంలో ఇంకా స్పష్టత



రాలేదు. అయితే కోర్టు మంజూరి విషయంలో అటు ప్రస్తుత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఇటు జరగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వర్గీయులు ఎవరికి వారు తామే కోర్టు రావడానికి ప్రయత్నం చేసి సఫలమయ్యామని చెప్పుకోగా ఎవరి ప్రయత్నమైనా చివరకు చేర్యాల పట్టణ వాసుల కోరిక నెరవేరినట్లు అయింది. దీంతో చేర్యాల మండలంతో పాటు వివిధ మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పెద్దకర్మ కార్యక్రమంలో హాజరై శ్రద్ధాంజలి ఘటించిన అభ్యుదయ ఫౌండేషన్ యువజన సభ్యులు

**- పెద్దకర్మ (తెర్పి) కార్యానికి 6000/- రూపాయల నిత్యావసర సరుకులు అందించి మానవత్వాన్ని చాటుకున్న ఫౌండేషన్ సభ్యులు**

ఆసిఫాబాద్ నవంబర్ 07:తెలంగాణ పత్రిక ఆసిఫాబాద్ నియోజకవర్గం లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన జాధవ్ శంకర్ నాయక్ గత 13 రోజుల క్రితం పరమావదించారు.గురువారం ఆయన పెద్దకర్మ కార్యానికి హాజరైన అభ్యుదయ ఫౌండేషన్ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్ర పటానికి పూలమాలతో నివాళులర్పించారు, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అభ్యుదయ సేవా సమితి ఫౌండేషన్ సామాజిక సేవలో భాగంగా రాథోడ్ యువరాజ్, జాధవ్ సుశీల్ అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్, దవనే విశ్వకాంత్, జాధవ్ మారుతీ, పవార్ ఉద్దల్, జాటోత్ దవిత్ కుమార్ ద్వారా ఈ పెద్దకర్మ (ఆత్మ శాంతిపూజా) కార్యానికి తమవంతు సామాజిక సేవలో చేయూతగా 6000/- రూపాయలు విలువగల అన్నదాన సరకులను వారి కుటుంబ సభ్యులకు బుధవారం అందించి మానవత్వాన్ని



చాటుకున్నారు. సమాజం ఒక మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని గుర్తు చేశారు. స్వర్గీయులు శంకర్ నాయక్ మనలో భౌతికంగా లేకపోయినా వారి మానవీయ భావాలు ఎల్లప్పుడూ ప్రజల్లో సజీవంగా ఉంటాయన్నారు. అభ్యుదయ ఫౌండేషన్ తరపున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మనోధైర్యానిచ్చారు. భవిష్యత్తులో కూడా అభ్యుదయ ఫౌండేషన్ తమ కుటుంబానికి అండగా ఉంటుందని గౌరవ సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ తెలిపారు.

# సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు అజ్మత్ అలీ

సిద్దిపేట,నవంబర్07 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు అజ్మత్ అలీ గురువారం పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌన్సిలర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా అజ్మత్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా ప్రజల బాగు కొరకు సర్వే చేస్తున్నదన్నారు. సామాజిక, ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ,కులగణన సర్వేలో ప్రతి కుటుంబాన్ని సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బుచ్చిరెడ్డి,రీయాజుద్దిన్, ఎల్లంయాదవ్, కాంగ్రెస్ నాయకులు కలీముద్దిన్, మంద పాండు, వనజ, సంతోషి, బబ్బు, సాయి ప్రతాప్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలి

దళిత బంధు రెండో విడత నిధులుహుజరాబాద్ నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)హుజరాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకం హుజురాబాద్ నియోజకవర్గం లో దళితులకు రెండో విడత ఇవ్వకుండా మధ్యలోనే అసంపూర్తిగా ఉంచడంపై ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి%ఆ% ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి చిలువేరు.శ్రీకాంత్ మాట్లాడుతూ నియోజకవర్గంలో దళిత బంధు రెండో విడత నిధుల జాప్యం పై బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలపై తీవ్రంగా మండిపడ్డారుఎన్నికల సమయంలో బి ఆర్ ఎస్ పార్టీ తన స్వార్థం రాజకీయాల కోసం దళిత బంధు రెండో విడత నిధులను ఆపింది పాడి కౌశిక్ రెడ్డి అని విమర్శించారు.మళ్ళీ తనే హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్న దళిత కుటుంబాలకు అండగా ఉంటానని, దళితుల కోసం తలనైన నరుకుంటా అని మాట్లాడడం సిగ్గుచేటు నిజంగా నీకు దళితులపై చిత్తశుద్ధి ఉంటే మీరు రాజీనామా చేసి యాబాయి వేల దళిత ఓట్లు ఉన్నటువంటి ఈ నియోజకవర్గంలో మీ పార్టీ నుండి దళితున్ని ఎమ్మెల్యే చేసే దమ్ముందా అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ మీ పార్టీ అధికారంలో ఉంది కదా మరి మీరు క్లోజ్ చేసినా అకౌంట్లోను ఓపెన్ చేసి నేరుగా మీరే చెక్కు రూపంలో ప్రతి ఒక్కరికీ ఇవ్వచ్చు కదా కానీ మీరు ఆ పని



ఎందుకు చేయడం లేదు అంటే మీరు కూడా దళితుల పట్ల వివక్షత నే చూపిస్తున్నారు.దళిత బంధు రెండో విడత నిధులు వారంలోగా మంజూరు చేయని యెడల "ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హుజరాబాద్ నియోజకవర్గం లో రిలే నిరాహార దీక్షల తో పాటు ఆమరణ నిరహార దీక్ష చేయడానికైనా సిద్ధమేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాకేష్,సదానందం మండల నాయకులు రవితేజ,సందీప్, ప్రేమ్ సాగర్,అభిలాష్,శివాజీ,ప్రశాంత్,రక్షిత్,కుమార్,రాకేష్,లక్ష్మణ్ పాల్గొన్నారు. వెంటనే విడుదల చేయాలి

# రామకోటి రామరాజు చిత్రించిన ముఖ్యమంత్రి చిత్రం అద్భుతం

**- రామకోటి రామరాజుకు ఘనంగా సన్మానం**

**- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 07, (తెలంగాణ పత్రిక):తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యస్థాపకులు భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు రేవంత్ చిత్రాన్ని అవాలతో అత్యంత అద్భుతంగా చిత్రించి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కు ఆ చిత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ మన తెలంగాణ ముఖ్య మంత్రి చిత్రం చిత్రించి ఆయన కళ ఎంత గొప్పదో తెలియ జేశారన్నారు. ఇలాంటి కళాకారులు మన గ్రామంలో ఉండడం మన అదృష్టం అన్నారు. సామాజికంగా, ధార్మికంగా ముందుండి ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహించిన రామకోటి రామరాజును ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. మరెన్నో కళలలు శ్రీకారం



చుట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నక్క రాములు, సాధక్ పాషా, స్వామి, కొడకండ్ల బాలు, అహ్మదిపుర్ బాలు, దప్పు గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల నివారణపై అవగాహన...

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 07, (తెలంగాణ పత్రిక): స్థానిక బాలుర ఎడ్యుకేషన్ హబ్ లోగల బాలుర జూనియర్ కళాశాలలో అగ్ని ప్రమాదాలు, వివిధ రకాల విపత్తుల నివారణ కోసం అవగాహన సదస్సు ను గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అగ్నిమాపక సేవా సిబ్బంది వివిధ రకాల విపత్తుల నుండి, అగ్ని ప్రమాదాల నుండి ఏ విధంగా బయటపడాలో పలు రకాల మార్గాలను డెమో ద్వారా చెప్తూ చూపించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రాణాలకు సైతం తెగించి అగ్ని ప్రమాదాలు విపత్తుల నుండి ప్రజల్ని కాపాడుతున్నటువంటి అగ్నిమాపక సేవా సిబ్బందికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞులై ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, గజ్వేల్ ఫైర్ స్టేషన్ సిబ్బంది, కళాశాల సీనియర్ లెక్చరర్లు



వెంకటరమణ, రాజిరెడ్డి, ప్రకాష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నవంబర్ 30 లోగా సీఎంఆర్ రైస్ డెలివరీకి పక్కా పర్యవేక్షణ

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-07 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లాలో ఖరీఫ్ 2023-24, రబీ 2023-24 సీజన్ కు సంబంధించి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీని నవంబర్ 30లోగా పూర్తి చేసేలా పక్కా పర్యవేక్షణ ఉండాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ పై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ 2023-24, రబీ సీజన్ 2023-24 సంబంధించి బాకీ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 30 లోగా పూర్తి చేయాలని అన్నారు.సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీ.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ హెచ్చరించారు.జిల్లాలోని పౌరసరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ



తహసిల్దారులు, ప్రతిరోజు సీఎంఆర్ రైస్ డెలివరీ పక్కగా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రేషన్ షాపులను రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహిస్తూ రేషన్ స్టాక్ వివరాలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పని చేయని నిఘానేత్రాలు..

ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 7: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలోని అంబేద్కరనగర్ వద్ద రెండు కెమెరాలు ఏర్పాటు చేశారు.ఇప్పుడవి పనిచేయడం లేదని గ్రామ ప్రత్యేకాధికారి పట్టించుకోవాలని కాలని వాసులు కోరారు.ఇటీవల దొంగతనాలు,అసాంఘీక కార్యక్రమలకు



పాల్పడే వ్యక్తులు తప్పించుకుంటున్నారని నిఘా నేత్రాలు అప్పటి యూత్ క్లబ్ సభ్యుల సహాకారంతో ఏర్పాటు జరిగిందని అన్నారు.అంబేద్కర్ కాలనిలో ఉన్న వారికి సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు అడ్డుకట్ట వేయవచ్చునని అన్నారు.ఇప్పటికైనా మరమ్మత్తులు చేసి కెమెరాలు మరల అమర్చాలని నేరాలను నియంత్రించ వచ్చని అన్నారు.

# సంత ఐక్యవేదిక సమావేశం



**- కార్యాచరణలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి**

పెబ్బేరు, నవంబర్ 07 ( తెలంగాణ పత్రిక)మున్సిపల్ పట్టణ కేంద్రంలో గురువారం రోజు,పెబ్బేరు సంత కార్యాచరణ కమిటీ, ఐక్యవేదిక సమావేశం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం చర్చలో ,పలువురు, చిన్న, పెద్ద,ప్రతి వ్యాపారస్తులు, అదేవిధంగా రాజకీయ ప్రముఖులు, పెద్దమనుషులు, సంత షేర్ హెూల్డర్లు, తదితరులు పాల్గొని,సంత కార్యాచరణ సంత ఆవశ్యకత తెలియజేస్తూ, ప్రజల్లోకి వెళ్లి సంతకాల సేకరణ, అదేవిధంగా హైదరాబాద్ ప్రజా దర్బార్ కెళ్ళి సంత యొక్క ఆవశ్యకతను తెలియజేస్తాం, వంట వార్పు, పట్టణ, మండల పరిధిలో ర్యాలీ, చేపట్టాలి పెబ్బేరు బందుకు పిలుపు పిలుపునిస్తూ తదితర కార్యక్రమాలు చేపడతాము, సంతను కాపాడుకోవడం కోసం,పట్టణ, మండల పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరూ సంతకాల సేకరణలో, పార్టీలకు అతీతంగా పాల్గొని సంతను కాపాడుకోవాలని, సంత పరిరక్షణ కమిటీ, ప్రెస్ మీట్ కు, తెలియజేయడం జరిగింది.

# హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...

**- పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 07(తెలంగాణ పత్రిక):హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రవాణా, బిసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 3,4,5,18 వార్డులో రూ.2 కోట్ల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం తోపాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని 20 మున్సిపల్ వార్డుల్లో రూ.50 లక్షల చొప్పున ప్రతి వార్డులలో పనులు చేపట్టడం జరిగిందన్నారు. హుస్నాబాద్ మున్సిపాలిటీలో నూతన రేషన్ షాపుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమగ్ర కులగణన కుటుంబ సర్వేలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయన్నారు. మీ అందరి సమక్షంలోనే లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. బుడగ జంగాల కాలనీకి అవసరమైన రోడ్లు మంజూరు చేస్తామని, ఇందుకు సంబంధించిన వివరాలు సేకరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఇందిరమ్మ పేరుతో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కూడలిలో ఇందిరా గాంధీ విగ్రహం ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తాం. హుస్నాబాద్ లో రీడింగ్ రూమ్స్ పేరుతో అన్ని కులాలకు రూ.45 లక్షల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. హుస్నాబాద్ పట్టణంలో గాంధీ , అంబేద్కర్, నాగరం , కరీంనగర్ చౌరస్తాల సుందరీకరణకు రూ.50 లక్షల చొప్పున కేటాయించామని ఎల్లమ్మ చెరువు బండ్ అభివృద్ధికి రూ.18 కోట్లు మంజూరు చేయగా టెండర్ కూడా పూర్తయిందని త్వరలో పనులు చేపడతారని తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలోని పూర్తైన భవనాలు ఏసిపి, ఆర్టీవో, మార్కెట్ , లైబ్రరీ , మున్సిపాలిటీ, కరీంనగర్ 4 లైన్ల రహదారి మొదటి దశకు రూ. 75 కోట్లకు కేటాయించడం జరిగిందని హుస్నాబాద్ సామాజిక ఆసుపత్రిని150 పడకలతో అభివృద్ధి పరుస్తామని, సర్వాయి పాపన్న గౌడ్ టూరిజం అభివృద్ధి మహాసముద్రం గండి అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆర్టీవో



కార్యాలయానికి స్థలం సేకరించడం జరిగింది. ముఖ్యమంత్రి లేదా ఉప ముఖ్యమంత్రితో అన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుపుకునేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్ లో వర్షాలకు వరద నీరు ఇళ్లలోకి రాకుండా డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు చేయడానికి ఒక ప్రణాళిక బద్దంగా ముందుకు పోతున్నామన్నారు. హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు చిరస్థాయిగా గుర్తుండేలా కార్యక్రమాలు చేపడుతున్నాం. వరి ధాన్యం కొనుగోలు ,పత్తి మార్కెట్ కేంద్రాలు ప్రారంభించుకున్నామని తెలిపారు. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడానికి ఇండస్ట్రియల్ ఎండీతో కలిసి చౌటపల్లి వద్ద స్థల పరిశీలన చేశామని దాని వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఏదైనా సలహాలు సూచనలు చేయవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ ఒక రోల్ మోడల్ గా దేశానికి దిక్సూచి లాగ కుల గణన సర్వే జరుగుతుందని ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈ సర్వే ఎక్స్ రే మాదిరి సమాజంలో ఉన్న రుగ్మతలు తేడాలు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. హుస్నాబాద్ పట్టణంలో ఎన్యుమరేటర్స్ తో కలిసి ఇంటికి స్థిక్కరింగ్ వేశారు. సమగ్ర కుల గణన ఇంటింటి కుటుంబ సర్వేకి ప్రజలంతా సహకరించాలని కోరారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే 10 లక్షల ఆరోగ్య శ్రీ , 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ ఇస్తున్నామని ఎవరికైనా రాకపోతే



అధికారులను సంప్రదించాలన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అందిస్తున్నామని పునరుద్ఘాటించారు. వ్యవసాయానికి సంబంధించి రూ. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ పూర్తైందని రూ.2 లక్షల పైన ఉన్న వారికి కుటుంబ నిర్ధారణ పూర్తైంది పైన డబ్బులు చెల్లిస్తే మిగిలినవి మాఫీ అవుతాయి త్వరలోనే దానికి సంబంధించిన విది విధానాలు వస్తాయన్నారు. పట్టణ జనాభాకు అనుగుణంగా రేషన్ షాపులను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, హుస్నాబాద్ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ సత్ సంకల్పంతో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లాలో పగడ్బందీగా చేపట్టామని తెలిపారు. సర్వే కోసం ఇంటింటికి వచ్చే ఎన్యూమరేటర్ అధికారులకు పూర్తి వివరాలు అందించాలని సూచించారు. జిల్లాలో 2 లక్షల 36 వేల ఇండ్లు ఉన్నాయని గ్రామలు, పట్టణాలలో సర్వే కోసం ప్రత్యేకంగా అధికారులను నియమించామని నవంబర్ చివరి వరకు సర్వే పూర్తి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న , వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట గ్రంథాలయ కమిటీ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్వోసి అందించిన మెదక్ ఎంపి రఘునందన్ రావు



దుబ్బాక ప్రతినిధి, నవంబర్07 (తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గం తోగుట మండలం గుడికందుల గ్రామానికి చెందిన ఉరుమడ్ల ఎల్లారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరెడ్డి విభీషణ్ రెడ్డి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లగా ఎంపి వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం నిమ్స్ హాస్పిటల్ యాజమాన్యానికి రెండు లక్షల ఎల్ఓసి ని ఎల్లారెడ్డి కుమారుడు నవీన్ కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా విభీషణ్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా ఆపద అనగానే ముందుండి అన్ని విధాలుగా సహకరించేది మెదక్ ఎంపీ రఘునందన్ రావే అని విభీషణ్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 8 లోపు ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికించడం పూర్తి కావాలి

**- ఏమైనా మిగిలిపోయిన ఇళ్ళు పొరపాట్లు ఉంటే ఎన్యుమరేటట్లకు సూచనలు చేయాలి**

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా నవంబర్ 8 సాయంత్రం లోపు ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికించడం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.జిల్లాలో జరుగుచున్న సమగ్ర కుటుంబ సర్వేపై గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,తహశీల్దార్లు, ఎంపీడీఓ లు,ఎంపీఒలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.శుక్రవారం సాయంత్రంలోపు ఇంటింటి కుటుంబాల గుర్తింపు పూర్తి చేసి ప్రతి ఇంటి పై స్టికర్ లు అతికించాలని ఆదేశించారు.సుపర్వైజర్లు ఇన్యుమరెటర్ బ్లాక్ లను పరిశీలించి ఏమైనా మిగిలిపోయిన ఇళ్ళు లేదా పొరపాట్లు ఉంటే ఎన్యుమరేటట్లకు సూచనలు చేయాలని ఆదేశించారు. నవంబర్ 9 నుండి కుటుంబ సర్వే ప్రారంభం చేయాలని కొన్ని సవరణల




అనంతరము సర్వే ఫారములు వచ్చాయని వాటిని ఒకటికి రెండు సార్లు చదివి అవగాహన చేసుకొని సర్వే చేపట్టాలని సూచించారు. ఎలాంటి తప్పులు చేయొద్దనీ సర్వే గురించి శుక్రవారం సాయంత్రం గ్రామాల్లో టాం టామ్ చేయించాలని ఆదేశించారు.అదేవిధంగా 9వ తేది సాయంత్రం నుండి సర్వే రిపోర్టులు ఆన్లైన్ చేయాల్సి ఉన్నందున



అవసరమైన కంప్యూటర్లు,డేటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధం చేసుకోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్ లు,ఎంపీ ఒ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ యూనియన్ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా-జాదవ్ అంకుష్ నాయక్ నియామకం

**- బి.ఆర్. అంబేద్కర్ గారి స్ఫూర్తితో ఎస్టీ యూనియన్ బలపేతం కోసం కృషి చేస్తా-అంకుష్ నాయక్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్–7–తెలంగాణ పత్రిక:– షెడ్యూల్డ్ తెగల, షెడ్యూల్డ్ కులాల, వెనుకబడిన అణగారిన వర్గాల కోసం డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ గారిపోరాటంతో, పట్టుదలతో సాదించిన రాజ్యాంగం, రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ కోసం, హక్కులను కాపాడుకొనుటకై ఈ షెడ్యూల్డ్ తెగల సంఘం పూర్తి బాధ్యతతో పని చేస్తుందని, ఈ సంఘం మొక్క ఏర్పాటు డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ గారి స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని నిర్ణయించుకుని షెడ్యూల్డ్ తెగల సంఘం వ్యవస్తాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది నునావత్ దేవదాస్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగ జాదవ్ అంకుష్ నాయక్ మాట్లాడుతూ సమాజంలో చేస్తున్నటువంటి సామాజిక సేవను దృష్టిలో తీస్కొని జాదవ్ అంకుష్ నాయక్ ని షెడ్యూల్డ్ తెగల సంఘం తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గా బుధవారం నియమించడం జరిగిందని సంఘం వ్యవస్థాపకులు నునావత్ దేవదాస్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా జాదవ్ అంకుష్ నాయక్ మాట్లాడుతూ ఒక జాతి బ్రతకాలంటే ఆ జాతి యొక్క వేషధారన అదేవిధంగా సంస్కృతిని కాపాడుకోవడం ఆ జాతి యొక్క బాధ్యత అని ఒక జాతిలో ఎన్ని సంఘాలు, ఎంత మంది నాయకులు బయటికి వస్తారో అప్పుడే జాతిని పరిపాలించే నాయకత్వం ఆ జాతి చేతిలో వుంటుందని లేకుంటే ఇతరులు మనల్ని పాలిస్తారని చెప్తూ నా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతని అప్పగించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు నునావత్ దేవదాస్ నాయక్ కి, నా నియమనికి సహకరించిన రాష్ట్ర కమిటీకి ప్రతేక కృతజ్ఞతలు అని తెలిపారు.

# పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**- సిరిసిల్ల జిల్లాలో లక్షా 90 వేల 626 ఇండ్లు గుర్తింపు**

**- సర్వే నిర్వహణకు 1488 ఎన్యుమరేటర్,160 మంది సూపర్వైజర్ నియామకం**

**- 1468 ఎనుమరేషన్ బ్లాక్ లు ఏర్పాటు**

**- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్ల కు, సూపర్వైజర్లకు, సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ -07:రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సంబంధిత అధికారులకు సూచించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్లకు, సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పాల్గొన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణను మాస్టర్ ట్రైనర్లకు, సూపర్వైజర్ లు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులకు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రజల సామాజిక, ఆర్థిక , విద్య, ఉపాధి రాజకీయ , కుల సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సమగ్ర సర్వేలో భాగంగా 100% హౌస్ లిస్టింగ్ కార్యక్రమం పూర్తి చేసుకున్నామని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 1 లక్షా 90 వేల 626 ఇండ్లు , 1468 ఎన్యుమరేషన్ బ్లాక్ లలో ఉన్నాయని గుర్తించామని, ప్రతి 150 ఇండ్ల సర్వేకు ఒక ఎన్యుమరేటర్ చొప్పున కొంతమంది రిజర్వ్ సిబ్బందితో కలిపి మొత్తం 1488 ఎన్యుమరేటర్లు , 160 మంది సూపర్వైజర్లను నియమించామని అన్నారు. ప్రతి మండలంలోని సూపర్వైజర్లు , ఎన్యుమరేటర్లకు సర్వే నిర్వహణ వివరాల సేకరణ ఆన్ లైన్ లో డాటా ఎంట్రీ తదితర అంశాలపై తహసిల్దారులు మండల ప్రత్యేక అధికారులు శిక్షణ అందించాలని, ఈ కార్యక్రమం నేడు, రేపు పూర్తి చేసుకోవాలని, గ్రౌండ్ లెవెల్ లో సిబ్బందికి ఎటువంటి అనుమానాలు రాకుండా పకడ్బందీగా శిక్షణ అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. నవంబర్ 9 నుంచి ప్రతి ఎన్యుమరేటర్ తనకు కేటాయించిన ఈబి బ్లాగ్ లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ నిర్దేశించిన ఫార్మాట్ ప్రకారం వివరాలు పక్కాగా సేకరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. 15 రోజుల వ్యవధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే షెడ్యూల్ పై టామ్ టామ్ నిర్వహించాలని, ఈరోజు ఎక్కడ సర్వే చేస్తారనే విషయం ప్రజలకు తెలియజేయాలని, సర్వే సమయంలో ప్రజలు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ , పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ప్రతి రోజు నిర్వహించే సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఎన్యుమరేటర్ మండల స్థాయిలో తాసిల్దార్ కార్యాలయంలో అప్పగించాలని, ఆ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే ఎందుకు అవసరమైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను



గుర్తించాలని, అవసరమైన మేర కంప్యూటర్ సిస్టంలను సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు జరిగే సర్వే వివరాలను ఎంపీడీవో ఆధ్వర్యంలో సేకరించి ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని అన్నారు. ఆన్ లైన్ లో సర్వే డేటా ఎంట్రీ పర్యవేక్షణకు నాయబ్ తహసిల్దార్ ఆధ్వర్యంలో 2 సిబ్బందితో బృందం ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సి.పి.ఓ. శ్రీనివాస చారి మండల ప్రత్యేక అధికారులు డి.ఎల్.ఎం.టి లు, సూపర్వైజర్లు ఎంపీడీవోలు తాసిల్దార్లు సంబంధించిన తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం విద్యుత్ శాఖలో బదిలీపై వెళ్లిన విద్యుత్ అధికారులకు ఘన సన్మానం

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :పిట్లం మండలంలో విద్యుత్ శాఖలో బదిలీపై వెళ్లిన విద్యుత్ అధికారులను గురువారం సాయంత్రం విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. పిట్లం సెక్షన్ ఏ డి పనిచేసిన బాలాజీ, ఏఈ బుజ్జి బాబు, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గణేష్, హన్మడ్లు , గంగారాం, లైన్మెన్లు మోహన్ శ్రీధర్ బస్వాంత్ , పూల గుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న అధికారులు కిందిస్థాయి ఉద్యోగులకు పూర్తి సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమని, బదిలీపై వెళ్లిన చోట మంచి సేవలు అందించి పేరు ప్రఖ్యాతులు పొందాలని ఆకాంక్షించారు. అలాగే పిట్లం సెక్షన్ పరిధిలోకి బదిలీపై వచ్చి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏఈ రమేష్, లైన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రెడ్డి గంగాధర్ లక్మన్ , అధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు స్వామి లింగం సత్యం రెడ్డి భరత్ నరేష్ శివకుమార్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.